# సాగిపోవుదము సహనముతో ....

**డా॥ శ్రీమతి. సుశీల కొప్పుల,** న్యూజెర్సీ, అమెరికా.

సాగిపోవుదము సహనముతో మనము
గమ్యము గుర్తించి గురియందు నమస్సుంచి
గమనము సాగించెదమ్–సహనముతో పరుగిడుదమ్ ॥సాగిపోవుదము॥

1. గురివైపు పరుగులలో ఉరులెన్నో ఉన్నను
సిరులెన్నో మనకివ్వగ సిలువను సహించిన
శ్రీయేసే మన ధ్యాసగా–సహనముతో సాగిపోవుదమా ॥సాగిపోవుదము॥

2. బరువులతో పడుగిడువారు–బహుమతులు పొందగలేరు
వీపుపైని మోపులు దించి–విరమించక పరుగిడుదమా ॥సాగిపోవుదము॥

3. స్మృతినుండి గతమును తొలగించి–ముందున్నవాటిపై మతి నుంచి
దృష్టిని దేవునిపై నిలిపి–సంద్రాన మునుగక నడచెదమా॥సాగిపోవుద॥

4. సత్క్రియను ప్రారంభించినవాడు–సర్వము తానే సంపూర్తి చేయును
మంచి పోరాటముతో మకుటమును పొంద
మనఃశుద్ధితో ముందంజ వేయుదమా ॥సాగిపోవుదము॥

5. మేఘముల వలె ఆవరించి–మనకై ఉత్తమ సాక్ష్యమై నిలచిన
విశ్వాసవీరుల వీరపధాన–విపధము వీడి విభుని చేరుదమా॥సాగిపోవు॥

# ఎదురయ్యే సింహాలు

## దైవశక్తితో ఎదురేగే సింహాల్ని చీల్చాలి

విశ్వాస జీవితంలో భరించరాని భారాలు, మానసిక గాయాలు, వ్యతిరేకతలు, అవమానాలు, తృణీకరణలు తప్పవు. ఎందుకని?

వీటిద్వారా నీకుటుంబము ఆశీర్వదింపబడుతుంది. నీ వ్యాపారము దీవించబడి వృద్ధిలోకి వస్తుంది. కొంత కాలము దుఃఖసాగరములో నిన్ను నిలబెతాడు. అన్నీ సమస్యలు సమసిపోయాక యింత గొప్ప బాధలోనుండి నా దేవుడు ఎంత సుళవుగా తప్పించి ఊరట నిస్తారని ఊహించనే లేదు, అని దేవునికి కృతజ్ఞతతో సాక్షమిచ్చి ఘనపర్చడం యిష్టంగా మారుతుంది.

అట్టి గ్రహింపు కొరకే శ్రమల గుండా తీసికొనివెళ్తారు. ప్రార్థనా పరులైన తల్లులు, వారి పేర్లు స్పష్టంగా బైబిలులో పొందుపర్చారు. ఒక తల్లి ఏడ్చి ప్రార్థించగా ఆశీర్వాదంగా సంసోనును పొందింది. హన్నా ప్రార్థించింది, సమూయేలు ఉపకారిగా నిలిచాడు. ఎలిజబెత్ ప్రార్థించింది, బాప్తీస్మమిచ్చు యోహానును క్రీస్తుకు మార్గంగా తెరిచాడు. యొకెబదు ప్రార్థించింది, మోషే వంటి గొప్ప ఆదర్శవంతుడైన నాయకుడు లేచాడు. తల్లికార్చిన ప్రతి కన్నీటి బొట్టు బుడ్డిలో దాచబడే ఉంటాయి. ఎవరూ గుర్తించని త్యాగాన్ని విజ్ఞాపననూ దేవుడు చూస్తారు. ఆ దేవుడిచ్చిన శక్తితో మనము సింహాలను చీల్చెదము.

అసాధారణ శక్తి పరిశుద్ధాత్మ శక్తితో ధైర్యముతో సమస్యల నెదుర్కొనెదము. 1 సమూయేలు 17:34,35.

1. ఇంటిని ఎదుర్కొను సింహమును చీల్చెదము. దావీదు గొప్పకాపరికాదు. 15 లేదా 20 గొర్రెల మందను కాచు కాపరి. పెద్దన్నయ్యల బాధ్యతలు పెద్దవి. అయితే యింటి బాధ్యతలతో దావీదు నమ్మకంగా తండ్రి మాటకు విధేయత చూపేవాడు.





దావీదు సౌలుతో అన్నమాటలు విలువైనవి "మీ సేవకుడనైన నేను నా తండ్రి గొర్రెలను కాస్తూ ఉండేవాడిని. సింహమైనా, ఎలుగుబంటియైనా మందలో నుండి గొర్రెపిల్లను ఎత్తుకుపోతుంటే నేను దాని వెంట పడి కొట్టి నోటనుండి గొర్రెను విడిపించేవాడిని. ఈ నీ సేవకుడు సింహాన్ని ఎలుగుబంటిని చంపాడు." సున్నతి లేని లేని ఫిలిస్తీయుడు జీవముగల దేవుని సైన్యాన్ని దిక్కరిస్తున్నాడు.

యెహోవా నన్ను సింహము బారినుండి ఎలుగుబంటి బారినుండి రక్షించాడు. ఈ ఫిలిష్తీయుల చేతినుండి తప్పక రక్షిస్తాడు. దావీదు నమ్మిక గొప్పది.

**1. ఇంటిమీదికి వచ్చు సింహాలను చీల్చుదాము :** ఇంటిని పాడుచేసే త్రాగుడు సింహాల్ని ఎదుర్కొందాం. భార్యను హింసించే సింహములను ఎదురిద్దాం.

అధిక ఖర్చులతో అప్పులపాలు చేసే సింహాల నెదిరిద్దాం. క్రమశిక్షణ లోపంగల తల్లిదండ్రులను బాధించే సంతాన సింహాలను ఎదిరిద్దాం. సూటిపోటి మాటలతో హింసించే బంధువులు, రాబందులవంటి సింహాలను ఎదిరిద్దాం. అనారోగ్యము కల్గించు సింహాలను చీల్చుదాం. మన యింటికి క్రీస్తు రక్తపు కంచెవేసి దుష్టుడైన సింహాన్ని ఎదిరించ గల్గితే, వాడు పారిపోవును. దావీదు అనుభవంలో సింహమును గడ్డము పట్టుకొని చీల్చి చంపానన్నాడు.

ఉదా :- ఒక అటవికుల ప్రాంతంలో సింహాల బాధ భరించరానిదైనది. సింహం వచ్చిందని వినగానే ఒక గుంపు బయలుదేరి ఆయుధాలను ఉపయోగించి చంపుట పరిపాటి.

ఒకసారి మధ్యాహ్న కాలంలో సింహం రాదనే ధైర్యంతో ఒక పిల్లవాడు వంటిరిగా యింటి బయటకు వచ్చేసరికి, పొంచివున్న సింహం మీద పడి చీల్చిచంపింది. క్షణంలో జరిగిన పరిస్థితికి గుంపంతా బయలుదేరారు. అంతలోనే కుమారుని కోల్పోయిన తండ్రి వీరావేశంతో ఒక్కడే పెద్ద యినుప ఆయుధంతో రోషంతో పరుగెత్తి సింహాముసు ఎదుర్కొని తలపై ఒక్కబాదు బాదగానే సింహం చచ్చిపడింది. సింహం కడుపు చీల్చాగా పసివాడి ఎముకలు మిగిలాయి. "మీ అబ్బాయని నమ్మకమేమి?" అన్న ప్రశ్నకు, యీ చొక్కా నా బాబుదే అని భోరున ఏడ్చాడు.

బాధగా నున్న తండ్రిలో రగిలిన కోపావేశాలు సింహాన్ని చీల్చుడానికి తెగింపునిచ్చింది. మన జీవితాల్లో ఎదుర్కొంటున్న జటిల సమస్యలనే సింహాలను ధైర్యంతో ఢీకొని దాన్ని చీల్చివేయ సాహసించాలి.

**2. దాచబడిన సింహాల్ని చీల్చివేయాలి:** 2 సమూయేలు 23:20.

కబ్సెయేకీ ఊరివాడు యెహోవాయాదా కొడుకు అయిన బెనయా పరాక్రమశాలి. సాహసక్రియలు చేసేవాడు. అతడు మోయాబువాళ్ళలో యిద్దరు శూరులను హమార్చాడు.

ఒకరోజు చలిమంచు కురుస్తున్న వేళ గుంటలోనికి దిగి దాగియున్న సింహాన్ని చంపాడు. ఈజిప్టువానిని ఈటెతో చంపాడు. దాగబడిన అనేక సింహాలు మన మధ్యనున్నాయి, వాటిని చీల్చాలి. జీవిత గమనంలో వ్యవహారాల్లో దాగిన వ్యక్తులలో ఎదుర్కొను సమస్యలనే సింహాలను చీల్చాలి.

మనం చీల్చకపోతే అవి మన కుటుంబాల్ని, బిడ్డలను చీల్చివేస్తాయి. రెండు చేతులతో నీ సింహం నోటిని చేతపట్టి చీల్చాలి.

**3. సోమరితనమనే సింహాన్ని కాల్చివేద్దాం :** సామెతలు 22:13.

సోమరిపోతు యిలా సాకుచెప్తాడు బయట సింహముంది లేదా వీధిలోకి వెళ్తే నన్ను చంపేస్తారు. పని తప్పించుకొనేందుకు ఏ విధంగానైనా ఏదో ఒకసాకుకనిపెడతాడు.

"సోమరిపోతు దారిలో సింహము ఉంది అంటాడు. వీధిలో సింహం తిరుగుతూవుంది అంటాడు. సోమరి లక్షణాలు అందుఫలితాలెన్నో వున్నాయి. సామెతలు 24:30-34.

ఎలాంటి ప్రాధాన్యత లేని చీమకు కూడా సోమరి కంటె ఎక్కువ బుద్ధిఉంది. సోమరిపోతుతో పనిచేయించుట చాల భారమైనది. సామెతలు 10:26.

పండ్లకు పులుపు కండ్లకు పొగ చాల చిరాకు కల్గిస్తాయి. సోమరికూడా అట్లే ఉంటాడు. సామెతలు 13:4 కష్టించి పనిచేసే వారిలో తృప్తీ పుష్టీ నిలిచిఉంటుంది. కానీ సోమరిపోతుకు ఆశ ఎక్కువేగాని ఏమీ లభించదు. సామెతలు 15:19. సోమరివాడు కంచంలో చేయిపెడతాడు గానీ చేయి నోటిదాకా ఎత్తడానికి బద్ధకం. సామెతలు 20:4 విత్తనాలు వేసేకాలంలో సోమరి పొలం దున్నడు గాని అతనికేమీ లభించదు. సోమరి యొద్దకు దరిద్రత పరుగెత్తి వస్తుంది. యీ లక్షణాలుగల సోమరితనమనే సింహాన్ని తక్షణం చీల్చిపారేసి చురుకుగా ప్రభుసేవచేయాలి.

**4. అవిధేయత అనే సింహాన్ని చీల్చివేయాలి :** 1 రాజులు 13వ అధ్యాయములో వివరణ ఉంది. 1 రాజులు 13:4.

యరోబాము ధూపము వేసాడు. అనేమాట సందర్భంలో ఒక వ్యక్తి దేవునిమాట చొప్పున "బలిపీఠమా, యోషియా అనే వ్యక్తి జన్మిస్తాడు. మనుష్యులను, రాజులను చంపుతారు ఆ మాటలకు కోపించి చేయు ఎత్తగా, వెంటనే ఎండిపోయింది. బలిపీఠం బ్రద్దలయింది. బూడిద ఒలికింది. 1 రాజులు 13:6 వారి అభ్యర్ధన మేరకు దేవుని ప్రార్థింపగా చేయి బాగయింది.





"నా యింటికిరా, భోంచేయి బహుమాన మిస్తానన్నాడు. దేవుడు మూడు మాటలు చెప్పాడు.

1. భోజనము చేయవద్దు.
2. నీళ్ళు త్రాగవద్దు.
3. వెళ్ళిన దారి తిరిగి రావద్దు.

ఈ వివరాలన్ని తెలుసుకున్న ప్రవక్త గాడిదనెక్కి వెంబడించి "నీవేనా? దేవుడు నాకు కూడా తెల్పిన సత్యమేమనగా భోజనం చేసి నీరు త్రాగమన్నాడని అబద్ధము చెప్పి దేవుని, మనిషిని మభ్యపెట్టి దేవునికి అవిధేయుడగునట్లు ప్రోత్సహించాడు. ఇదే మానవ బలహీనత. పౌలు సహితం ఆ మాటే చెప్పేవాడు." నేను చేయరాని పనులు చేయవలసివస్తుంది." ఇది సైతాను యుక్తి. ఆదాము హవ్వల కాలంనుండి ఇది నిజమా? అని తెలివిగా భక్తిపరులను వాతవేయబడిన మనస్సాక్షికి యీడ్చి పతనముకు గురిచేస్తుంది. విశ్వాసీ, జాగ్రత్త!

జాగరూకతతో, పట్టుదలతో దేవుని మాట శిరసావహించడంలో ఎన్నో అవరోధాలు కల్గినా చివరకు మరణమైన, హింసయైనా క్రీస్తు ప్రేమనుండి ఎడబాపలేదని నమ్మి సాగిపోవాలి.

దేవుని మనిషి మాయమాటల్ని నమ్మి భోంచేయగా, బయలుదేరిన సమయములో దైవవాక్కు "నా మాటలు ధిక్కరించిన అవిధేయతకు ప్రతిగా నీ పూర్వీకుల సమాధిలో చేరవు." త్రోవలో ఒక సింహము ఎదురై అతణ్ణి చంపింది. అతని శవం త్రోవలోనే పడింది. దాని దగ్గర సింహం గాడిదలున్నాయి. సింహం చీల్చిచంపిన వ్యక్తి సమాధిలో నన్ను చేర్చు అని విలపించాడు.

బేతేలులో బలిపీఠానికి వ్యతిరేకంగా షోమ్రోను పట్టణాలలో వ్యతిరేకంగా ? ప్రకటించింది తప్పక జరుగుతుంది.

**5. నటించే సింహాలను చీల్చేద్దాం.**

1పేతురు 5:8 స్థిరబుద్ధి కలిగి మెళకువగా ఉండండి. మీ విరోధి అయిన అపనింద పిశాచము గర్జిస్తున్న సింహంలాగా ఎవరినినైనా మ్రింగివేయడానికి వెదకుచూ తిరుగులాడుచున్నాడు. నమ్మకంతో స్థిరులై వాడ్ని ఎదురించండి.

ఈ లోకంలో కొద్దికాలము బాధ అనుభవించాక దేవుడు సమర్ధులను చేసి స్థిరపరుస్తాడు. ఆధ్యాత్మికంగా నిద్రపోయేవారిని, ఏమరుపాటున ఉండేవారిని సైతాను వలలో చిక్కించుకుంటాడు. అపవాది పిశాచము దేవునివలె అన్నిచోటుల్లో ఒకేసారి ఉండలేడు గనుక తిరుగులాడుచుంటాడు. సింహంలాగా వచ్చినప్పటికీ

నమ్మకంగా స్థిరంగా ఉండే విశ్వాసులపట్ల పిరికివాడే. యాకోబు 4:7 అపవాదిని కాళ్ళ క్రింద నలిపివేయాలి.

కీర్తనలు 91:13 సింహము మీదుగా, విష సర్పంమీదుగా నీవు నడిచిపోతావు క్రూర సింహాన్ని, రెక్కలున్న సర్పాన్ని కాళ్ళక్రింద త్రొక్కుతావు ఎఫెసి 6:10-18 సైతానును ఎదురించు సర్వాంగ కవచం విశ్వాసికి కావాలి. సైతానును ఎదుర్కొనగల్గితే, వాడు చేసే కుతంత్రానికి దుష్ప్రేరణకు లొంగ నవసరము లేదు.

1 యోహాను 4:1 ఏది దేవుని ఆత్మగునో పరీక్షించాలి.

1 కొరింధి 10:13 శోధన తప్పించుకొనే మార్గాన్ని దేవుడే బోధిస్తాడు. బాధలు యిలాటి ప్రేరణలు వస్తున్నప్పుడు నాకేవస్తున్నాయి అనుకోరాదు. విశ్వాసులందరికీ వర్తిస్తాయి.

యాత్రిక ప్రయాణంలో దారి కిరుప్రక్కల నోరు తెరిచిన సింహాలుంటాయి యాత్రికుడు భయపడతాడు. కాని అవి చనిపోయినవే; నటిస్తున్నాయి. బ్రతికినట్లు నేను లీవిగా దాటివెళ్తున్నాను చూడు అని దాటాడు మార్గదర్శి యాత్రికుడి ప్రయాణంలో. ధైర్యం తెచ్చుకొని దేవుని వెంబడించి గమ్యం చేరాడు. సైతానును శీఘ్రంగా తల చితుకగొట్టగల శక్తి దైవాత్మయే. అందుకే విశ్వాసి సహించి సింహాలను చీల్చాలి.

**6. ఒంటరిగా నున్నప్పుడు ఎదుర్కొను సింహాలను చీల్చివేయాలి :** న్యాయా. 14:6

ఒంటరి జీవితంలో అనేకసార్లు ఎదుర్కొనే సాతాను అనే సింహాల్ని చీల్చివేయాలి. కుక్క ఎదురైతేనే భయపడే తత్వం మనది. కానీ నీతిమంతులు సింహంవలె ధైర్యంగా ఉండాలి. తగినకాలమందు దేవుడు గుర్తిస్తాడని, ఘనపరుస్తాడని నమ్మాలి.

కొందరు దేవుని కొరకు చేసే గొప్పకార్యాలు రహస్యంగా చేస్తారు. దండలు, పువ్వులు, శాలువాలు కోరరు. అమ్మ నాన్న, యిరుగు పొరుగు గుర్తించాలని కోరుకోరు. ఒంటరిగా దేవుని పట్ల ప్రేమతో చేస్తారు. అదే తెలియని రీతిగా పలుకుబడిని తెస్తుంది. యోసేపు పట్ల అదే జరిగింది. ఒంటరిగా శోధనకు గురయ్యాడు. ఓర్పుతో సహించి నిజాయితీతో నిలిచి, జైలు పాలయ్యాడు. రహస్యంగా భక్తితో నీతిని కాపాడుకున్నాడు. అది విజేతగా మార్చింది.

న్యాయాధిపతులు 14:5. సంసోను కారణజన్ముడు. ఫిలిస్తీయుల గర్వాన్ని అణచడానికి దేవుడు సంసోనును ప్రత్యేక బలంతో పుట్టించాడు. ఒకరోజు తిమ్నాతు ద్రాక్షతోటల దగ్గరికి చేరినప్పుడు కొదమ సింహం గర్జిస్తూ అతనికి ఎదురుపడింది. యెహోవా ఆత్మ బలంగా అతణ్ణి ఆవరించింది. అతడు మేక పిల్లను చీల్చివేసినట్లే ఆ సింహాన్ని చీల్చి పారేసాడు. అది దైవశక్తితోనే సాధ్యమయింది.



న్యాయా. 14:6 తల్లికి తండ్రికి తెలుపలేదు. కొంతకాలం గడిచాక అదే దారిని వెళ్తూ ఉండగా తేనెపట్టు కన్పించింది. సింహం కళే బరంలో తేనెదొరికింది. చేదు అనుభవాలను తీయగా మార్చు దేవుడు మన దేవుడు చీల్చబడిన సింహంలో తేనెను దీవెనగా నిచ్చి బలమైన రీతిగా వాడుకొనే గొప్ప దేవుడు. సంసోను పట్ల న్యాయం జరిగించాడు. తన ద్వారా సాహసకార్యాలు చేయించి అన్యజనులను నశింపజేసాడు. దెలీలాలు శోధించవచ్చు కాని వారు పడిపోతారు. నీతిమంతులు సింహంవలె బహు ధైర్యవంతులై బలవంతులై ఉండి, వారిద్వారా అనేకులు దీవించబడగలరు. అందుకే హెబ్రీ 11:30-35 గిద్యోను, బారాకు, సంసోను, యెఫ్తా, దావీదు, సమూయేలు అని ఉంది. సొలొమోను పేరు కనబడలేదు. వీరు రాజ్యాలు జయించారు. న్యాయాన్ని జరిగించారు. వాగ్దానాలు పొందారు. సింహాల నోళ్ళు మూయించారు. మంటల తీవ్రత ఆర్పివేసారు. కత్తివాతపడకుండా తప్పించుకున్నారు. బలహీనతలో నుండి బలవంతులయ్యారు. యుద్ధంలో వీరులయ్యారు.

ఈ జాబితాలో నీ పేరు నా పేరు నిలవాలంటే, ఇంటిపైబడు సింహాల్ని చీల్చాలి. దాగబడిన సింహాల్ని, సోమరితనమనె సింహాల్ని, అవిధేయత అనే సింహాల్ని, నటించే సింహాల్ని, ఒంటరిగా ఎదుర్కొనే సింహాల్ని చీల్చుటకు మన కొదమ సింహాన్ని ఆశ్రయించాలి.

ప్రకటన 5:5 ఏడు ముద్రలు తీయుటకును పత్రము విప్పడానికి యూదా గోత్రసింహము, దావీదు యొక్క వేరు, అయిన వ్యక్తి జయించాడు. క్రీస్తుకుగల బిరుదులలో ఒకటి యూదా గోత్రపు కొదమసింహం.

ఆది 49:8 నీ అన్నదమ్ములు నిన్ను స్తుతిస్తారు. నీ చెయ్యి నీ శత్రువుల మెడమీద ఉంటుంది. నీ తండ్రి కొడుకులు నీ ఎదుట సాగిలపడతారు.

ఆది 49:9 యూదా సింహం పిల్లలాటివాడు. నీవు చీల్చిన దాని దగ్గరనుండి వచ్చావు. సింహములాగా, ఆడసింహంలాగా పడుకొని తల ఎత్తుతాడు పొంచి ఉంటాడు. అతణ్ణి రేపడానికి తెగించేవాడెవడు? క్రీస్తు, దావీదు వేరు. లేఖనాల్లో సుస్పష్టంగా క్రీస్తును గూర్చిన ప్రవచనాలు నెరవేరాయి. గొప్ప శక్తిమంతుడైన కొదమ సింహాన్ని ఆశ్రయించి మన విశ్వాస జీవితంలో ఎదుర్కొనే సింహాలను చీల్చు ధైర్యవంతులము కావాలి. విశ్వాసవీరులమై ఈ తరం నిజమైన క్రీస్తు సాక్షులుగా నిలిచి దేవుని ఘనపరచాలి.

# ప్రార్థన ద్వారా స్వస్థత

ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది. ప్రార్థన చేసేకొద్దీ ఆయనను తెలిసికొనే అవగాహన శక్తి ఎక్కువై ఆయనపై ఎక్కువ ఆధారపడి కృతజ్ఞతాస్తుతి ఎక్కువగా చెల్లంచుటం నేర్చుకోగలము.

ఆది 18:14 యెహోవాకు అసాధ్యమైనదేదైనా ఉన్నదా ?

రీటా మంచి మనస్సుగల గృహిణి, బాధ్యతగల భక్తిగల స్త్రీ. అనుకోని పరిస్థితులలో అనారోగ్యానికి గురయింది.

వైద్యపరీక్షల ఫలితంగా మెదడులో స్వస్థత, కండరాల నొప్పి, తలనొప్పి, వెన్నెముకలో బాధ, యీ విధంగా ముగ్గురు బిడ్డలకు మాతృమూర్తిగా గతంలో చలాకీగా సమర్థవంతంగా గడిపిన జీవితానికి తెరపడింది. అసహాయతతో మంచం పట్టింది.

ఎందరో ప్రార్థించారు. కుటుంబీకుల బాధ వర్ణనాతీతం. ఆపరేషన్ ద్వారా చికిత్స ప్రమాదపరిణామాలకు దారితీస్తుందన్నారు. చేసేదిలేక మోకరించి కన్నీటి ప్రార్థన, ఉపవాసదీక్షతో యాకోబువలె దీవించేవరకు ప్రభుపాదాలు విడువక "మమ్ములను నిశ్చయంగా కనికరించి అమ్మకు స్వస్థతనివ్వండి, ఆమెను సజీవంగా దక్కించుకొనే ధన్యతనివ్వండి." అని ప్రాధేయపడేవారు.

జాతీయ ఆరోగ్య సంస్థవారి పర్యవేక్షణలో 31,000 మందులతో ప్రయోగము చేసి, మందులు వాడకుండా, విశ్వాసంతో స్వస్థతను గూర్చి ప్రయోగాలుచేసారు. 269 మంది డాక్టరు 99% వారి ఆలోచనా ఫలితాలు గమనిస్తే, మతము, విశ్వాసముతో ప్రార్థన, స్వస్థతకు కీలకమని, 63% వ్యక్తిగత అభిప్రాయము ఏమనగా

దేవుడే వైద్యరంగానికి సహకారిగా స్వస్థత ప్రార్థనలు రూపొందించారని, అదే బైబిలు సృష్టీకరించింది.





గ్రుడ్డివారి కండ్లు ముట్టి ఉమ్మివ్రాసి కడుగుకొనుట, హిజ్కియా స్వస్థతకై అంజూరపు అడలు ప్రయోగము మొ॥

శ్రమలో ఆశావాదంతో కనిపెట్టిచేసే ప్రార్థనకు ఎంతో ప్రాధాన్యత ఉంది అని తేలింది. యాకోబు 5:13 మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థనచేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను. యిర్మియా 30:13 నీ పాపములు విస్తరింపగా శత్రువు కొట్టినట్లు నీ గొప్ప దోషమును బట్టి నేను నీకు కఠినశిక్ష చేసి నిన్ను గాయపరచియున్నాను; కాగా నీ పక్షమున వ్యాజ్యెమాడు వాడెవడును లేడు; నీ గాయములకు చికిత్స చేయదగిన మందు నీకు లేదు.

**ప్రార్థనద్వారా స్వస్థతకై ఏడుమెట్లు**

1. సంఘప్రార్థన, సమాజంలో మానక కూడిచేయు ప్రార్థన, ఇద్దరు లేక ముగ్గురు ఏకీభవించి చేసేప్రార్థన అత్యవసరము. మత్తయి 18:19,20 డాక్టరు విలియం గుండె జబ్బులగూర్చి చేసిన ప్రయోగంలో 990 మంది రోగులతో చేసిన ప్రయోగంలో వారిలో సగం మంది పేర్లు పెట్టి ప్రార్థన ద్వారా స్వస్థత కొరకు ప్రార్థించగా 11% మంచి ఫలితాలు కనుగొన్నారు.
2. వ్యక్తిగతంగా వారే ప్రార్థించాలి. వ్యక్తిగత ప్రార్థన అవసరము. ఎవరి సంక్షేమం కోసం వారే ప్రార్థించాలి.

   కీర్తనలు 6:2 యెహోవా, నేను కృశించి యున్నాను, నన్ను కరుణించుము యెహోవా, నా యెముకలు అదరుచున్నవి, నన్ను బాగుచేయుము.

   మత్తయి 26:39 కొంతదూరము వెళ్లి, సాగిలపడి – నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను.

   మన అవసరాలు దేవుని సన్నిధిలో సమర్పించడం ఎంతైనా అవసరం. మనస్సు విప్పి స్నేహితునితో సంప్రతించిన రీతిగా మాట్లాడాలి.
3. స్వస్థత సమావేశాలకు హాజరుకావాలి.

   స్వస్థతావరంగలభక్తులు, వరాలతో పరిశుద్ధాత్మ సహకారంతో ప్రార్థిస్తారు. యాకోబు పత్రికలో నూనె వ్రాసి చేతులుంచి ప్రార్థించుట వివరించాడు.

   ప్రఖ్యాత దైవజనుడు బిల్లీ గ్రెహంగారి వదినగారు క్షయతో బాధ పడే రోజుల్లో వాళ్ళ నాన్నగారు డాక్టరుగారైనా మందులు వాడడం ఆపమని కోరారు. కొందరు భక్తులు ఆమెపై చేతులుంచి విశ్వాసంతో ప్రార్థించారు.

ఆ తర్వాత ఎక్స్‌రేలో ఫలితం చుదుగా వ్యాధి లక్షణాలు కనుమరుగై క్రమేపీ బలం పొంది కోలుకున్నారు.

4. పట్టుదలగా ప్రార్థించాలి. విశ్వాసప్రార్థన ఒక కళ. అభ్యాసంతో – పెంపొందించుకోవాలి. దైవికధ్యానం కావాలి. ప్రతిదినము 10ని॥లు లేదా 5ని॥లు కేటాయించాలి. పాపక్షమాపణకై వేడుకోవాలి. స్వస్థతకు పాపక్షమకు బంధముంది. నేరభావన, ఆతృత, ఆందోళన గుండెల్లో బాధ, క్షోభనింపుకోవడం. శారీరక భావోద్రేకత, ఆత్మీయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కీర్తనలు 103:3. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు. నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.

   1యోహాను 1:9. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడు నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

5. బాధలో శ్రమలో ఉండేవారి కొరకై ప్రార్థించాలి. రోగగ్రస్తులైనప్పుడు యితర బాధితులకై ప్రార్థించడం మంచిది. ఇలా చేయడంవల్ల యితరులు మేలు పొందడమేకాక, మన బాధను మరచి యితరుల బాధలపట్ల శ్రద్ద చూపగలము. అలా చేయడంవల్ల ప్రార్థనలకు జవాబు లభిస్తుంది. విజ్ఞాపన ప్రార్థనల ఫలితాన్ని స్పష్టంగా చవిచూస్తారు. అన్నిటికన్నా మిన్నగా దేవునిపట్ల వ్యక్తిగత విశ్వాసం అంచెలంచెలుగా చిగురించి లోతుగా నిలిచి ఫలించి విస్తరిస్తుంది.

6. ఆశించినట్లు ఫలితమివ్వలేక పోయిన ప్రార్థనలపట్ల దేవుడిచ్చే జవాబు అంగీకరించడానికి పూర్తిగా సిద్ధపడాలి.

ప్రార్థనలకు దేవుడు జవాబిస్తారనేది సత్యం. కాని మనం కోరినట్లుగా కాదు. టోనీ అనేరచయిత అనుభవంలో చివరి దశలో నున్న ఒక కేన్సర్ వ్యాధిగ్రస్తుని వద్ద ప్రార్థించారు. ఆ తర్వాత కొద్దిరోజులకు ఆ రోగి వరణించినట్లు అతని భార్య తెలిపారు.

టోనీగారు “అమ్మా, నా ప్రార్థనకు సరియైన మంచి జవాబు రాలేదు” అన్నారు.

టోనీగారు అట్లనవద్దు. మీ ప్రార్థన మా వారినెంతో ఉత్సాహపరిచింది. మీరు ప్రార్థించక పూర్వము వారు దేవుని పట్ల చాల ఆగ్రహంతో ఉండేవారు. భయపీడితునిగ నిరాశతో ఉండేవారు.



మీరు ప్రార్థించిన తరువాత శాంతితో నింపబడ్డారు. నేను నా భర్త మీరు ప్రార్థించి వెళ్ళిన తర్వాత మూడు రోజులు ఎంతో ఆనందంగా గడిపాము. వారు ప్రభువునందు నిద్రించే సమయంలో ఆప్యాయంగ నా చేతిని తన చేతిలోకి తీసికొని సున్నితంగా.

“ఆనీ, నేను ప్రభువులో జీవించడానికి వెళ్తున్నాను. నేను నీ కోసం కనిపెడ్తూ ఉంటాను. అని ప్రశాంతంగా ప్రభువుని చేరారు.

విశ్వాస ప్రార్థనల పట్ల ఆసక్తిగా ఉంటూ ఉన్నతంగా ఆలోచిస్తూ నీ ఆలోచనా సరళిని అత్యంత విశాలంగా లోతుగా సుదూరాలను చేరేంతగా విలువైన ఆశావాది దృక్పదాలతో నింపుకోవాలి.

## విచిత్రంగా అందిన స్వస్థత

రాండల్ఫ్ న్యూజెర్సీ రాన్

అది 1992 సంవత్సరం క్రిస్మస్ వేళ ప్రపంచములో క్రిస్మస్ వేడుకల సందడిలో క్రిస్మస్ చెట్టుదాపున దాచిన బహుమతులను ఆప్యాయంగా ఉల్లాసంగా రంగురంగు సుతిమెత్తని కాగితాలు రెపరెపల మధ్య రాన్ భార్య రిబ్కా అందమైన పెట్టె తెరిచి చూచింది. గొప్ప అందంతో కళాత్మకంగా లిఖితమైన సైన్‌బోర్డులో అక్షరాలు బిగ్గరగా చదివింది.

**PRAYER CHANGE THINGS**

**ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది.**

రాన్‌గారు దైవసేవకుడు. ఆ బోర్డులో నున్న మాటల నమ్మకంలో జీవించే వ్యక్తి. ప్రార్థన పరిస్థితులను మార్చునను మాట నమ్మేవారు.

ఆ క్రొత్త సంవత్సరంలో రిబ్కా కు జ్వరం వచ్చింది. జ్వరం తగ్గే సూచనలు లేవు. పైగా గొంతులో గరగరలు, మత్తుగా ఉంటూ తలనొప్పితో విపరీతంగా బాధపడింది. క్రమేపి కండరాలు జాయింట్ల బాధ తీవ్రమై మెదడు శూన్యమయి నట్లుంది. మతిమరుపుతో బాధపడేది. తను చేస్తున్న ఉద్యోగానికి స్వస్తిచెప్పింది. డాక్టర్లు పరీక్షలు ఆరంభమయ్యాయి. చివరకు Febro myalgia అని తేల్చారు. (ఫెబ్రో మ యాల్జియా)

విపరీతంగా అలసట, కండరాలు బిగిసిపోవడం, యీవ్యాధికి సరైన మందేలేదు. ఆ బాధల్ని భరించడమే అన్నారు.



12
Message Setting

రాన్ దైవభక్తిగల ప్రార్థనాపరుడు గొప్ప విశ్వాసి. ప్రార్థనయే మందు అని గ్రహించి ఆసక్తితో విశ్వాసంతో ప్రార్థించసాగాడు. ఇందువలననే క్రిస్మస్ బహుమతి ప్రార్థన గూర్చి దేవుడిచ్చిన ? తలంచారు. దానిని బహుమతిగా గ్రహించి బోర్డుపై అక్షరాలు  కన్పించే రీతిలో యింటిముందు కఱ్ఱతో స్థిరంగా నిలబెట్టారు.

కారు యింటిలోనికి ప్రవేశించే సమయం, బయటకు వెళ్ళే సమయంలో వాక్యాన్ని చూస్తూ నిరీక్షణతో భక్తితో ప్రార్థించేవారు. వ్యాధి తీవ్రతనుబట్టి ఆ ప్రార్థనలన్నీ నిరుపయోగంగా, వట్టివిగా అనిపించేవి. వ్యాధి తిరుగు ముఖంపట్టే జాడలే లేవు.

రాన్ ఉద్యోగం విరమించి భార్యకు సహాయంగా, ఇల్లు శుభ్రం చేయడం, సరుకులు చేరవేయడం, బట్టలు ఉతకడం యివన్నీ చేయడంలో నీరసించి పోయేవాడు. శారీరక నీరసం విశ్వాసంలో నీరసానికి దారితీసింది.

ఆధ్యాత్మికంగా ఏ విశ్వాసయినా ఆత్మీయస్థితిలో తగ్గుట ఎక్కుట తప్పదు. దేవుడయితే తన భక్తులను తన సన్నిధినుండి శాశ్వతంగా దూరంగా ఉంచుకోలేదు. ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు. సదాకాలం మీతో ఉంటానన్న వాగ్ధాన మిచ్చిన దేవుడు మనకున్నాడు.

ఎంతగానో ప్రార్థించినా రాన్ జవాబురాని కారణాన అవిశ్వాసం ఆవరించగా మోసపోయాను, అనే స్థితికి దిగాడు.

మార్పులేని నిర్జీవజీవనంతో 13 సుదీర్ఘ సంవత్సరాలు సాగాయి. జీవనోపాధికై ఎకౌంటెంట్‌గా చిన్న ఉద్యోగంలో చేరాడు.

ప్రతిరోజు పనులన్నీ చక్కబెట్టుకొని భార్యను పడకపై చేర్చి బయటకు వెళ్ళి తిరిగి వచ్చే సరికి నిరుత్సాహంగా నిర్జీవంగా అసహాయంగా దీనంగా నిల్చిన భార్యను చూస్తూ డీలా పడేవాడు.

ఒకరోజు అకస్మాత్తుగా రిబ్కా  భర్తతో మాట్లాడసాగింది” రాన్, నేను బాగవుతాను. మన విశ్వాసాన్ని నిరీక్షణను సజీవంగా ఉంచుదాము.

అవి కత్తిపోట్లుగా రాన్ గుండెల్ని తాకాయి. నిరీక్షణలో బాధ ఉంది. ఒక ప్రక్క రెబ్కా పూర్తిగా మంచం పట్టింది. మెల్లని స్వరంతో సంజ్ఞలు చేయసాగింది. స్పూను బరువుకూడా మోయలేకపోయేది. గొట్టాలద్వారా ద్రవపదార్థా లందించేవారు. ఒక రోజు యింటికి వస్తూ రాన్ ఆలోచించసాగాడు. “ఈ రోజెలా ఉన్నావు? అన్న ప్రశ్న మా మధ్య లేదు. నేనే ఒక నర్స్‌గా ఉన్నాను అని ఆలోచిస్తూ అకస్మాత్తుగా వారితోటలో నిలిచిన బోర్డుపై అక్షరాలు చదివాడు.



13
Message Setting

# PRAYER CHANGES THINGS

## ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది

అసహనంతో గుండె ఊగింది. హఠాత్తుగా లేచివెళ్ళి ఆ పాతిన కర్ర, బోర్డు పొదల్లోకి విసిరికొట్టాడు. మార్పు లేనప్పుడు  బోర్డెందుకులే అనుకున్నాడు.

ప్రతిరోజు నీరసంగా పడిన భార్య ముఖాన్ని చేతుల్లో తీసికొని తాకి ఆప్యాయంగా కబుర్లుచెప్పాలనిపించలేదు. పరిచర్య చేసే ఓపిక నశించింది. బ్రతుకుతుందా లేదా అనే ఆలోచనలతో ఎవరైనా సహాయంచేసే నర్స్‌ను పనికి కుదిర్చి, కాస్త ఊపిరి పీల్చుకోడానికి చర్చి కార్యక్రమాల్లో పాల్గొనడానికి ప్రయత్నించాడు.

గుండెలోతుల్లో నిరీక్షణ సడలిపోలేదు. బాహ్యంగా చిరాకులో ఉన్నప్పటికి దేవుని వాగ్ధానాలపట్ల అవిశ్వాసం రాలేదు. కారు చీకట్లో చిన్న దీపకాంతి వెలుగులాగా ఆశ మిణుకు మిణుకు మంటూ వెలుగుతుంది.

ఒకరోజు సంఘస్తులంతా యోబు కథను రోల్‌ప్లే నాటికగా వేయదలంచి రాన్‌ను యోబు పాత్రనటన చేయమని కోరారు. యోబు కోల్పోయిన దేమిటి? ఇల్లు, పనివారు, ఒంటెలు, గొర్రెలు, పంట, సంతానం. అన్నీ పోయాయి. పిడికిళ్ళు బిగించి నిలిచాడు.

ఓ ప్రభువా! నీవు మాకేమి చేస్తున్నావు? గట్టిగా గీపెట్టి అరవసాగాడు. మేమీస్థితికి దిగజారుటకు మేమేమి చేసాము? నీవు మమ్ములనెందుకు శిక్షిస్తున్నావు?

రాన్ నాటకంలో పాత్ర కావచ్చుకాని నిజంగా తన భార్య పరిస్థితిని బట్టి ఆవేశం ఆగ్రహం సహజంగా ఉట్టిపడింది. గుండెల్లో సన్నని మంట. ఆ మంటే యింకా ఆ దేవుని నమ్మిన మంట.

1999లో దైవ సేవకుడైన స్నేహితుని సలహా మేరకు. దేవునిసేవలో పాల్గొనే అవకాశం వచ్చింది.

రెబ్కా  స్థితి నానాటికి క్షీణించసాగింది. ఎంతవరకు? తర్వాత ఏమి జరుగుతుంది.?

ఒక రోజు భార్యను దగ్గరగా తీసికొని దుఃఖిస్తున్న సమయంలో ఆమె అన్న ఒకేమాట రోజూ నీకు హల్లో అని చెప్పనా? లేదా గుడ్‌బై అని చెప్పనా?

సిగ్గుతో తలవంచాడు రాన్. తన ఆలోచనలన్నీ నిరాశావాదంతో మబ్బులు కమ్మిన ఆకాశంలా మరణాన్ని ఎదుర్కొలేని బలహీనత అసహాయతతో శూన్యంలోకి చూడసాగాడు.

"చూడు రాన్, నన్ను నీ వెంతో ప్రేమిస్తున్నావు, సరే, నన్ను ప్రేమించినందుకే యింతగా శ్రమపడుతున్నావు మానసికంగా శారీరకంగా నీవు అలసిపోతున్నావు. జవాబు యివ్వడానికేమీలేదు. మెల్లగా తలవాల్చి దేవుని ప్రార్థించసాగాడు.

ప్రభువా, నా కంగారులో నేనేమో అడిగేస్తున్నాను కానీ మంచిగానీ చెడుగానీ అనుభవించేందుకు నేను అర్హుడనా?

2005 సం॥ ఫిబ్రవరి నెలలో ఒకరోజు రెబ్కా మరింత నీరసంతో ఊపిరాడని స్థితి, పిలిస్తే పలకలేని స్థితికి దిగజారింది. రాన్ డాక్టరు గార్కి ఫోన్‌చేసి చెప్పాడు. రాత్రిగడిచాక తేవసిందన్నారు. (E.R) ఎమర్జన్సీ రూములోనే ఆ రాత్రి గడిపారు. అకస్మాత్తుగా రాన్ మనసులో తోటలో నిల్పిన చక్క బోర్డులో ప్రార్థన పరిస్థితులను మార్చును అనే మాట గుర్తుకు వచ్చింది. డాక్టర్ల అనుమతితో ఆ తర్వాత యింటికి చేరారు.

**PRAYER CHANGES THINGS**

**ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది**

సంగతులు, సంఘటనలు జ్ఞాపకం వచ్చాయి.

వెంటనే భారంతో ప్రార్థించసాగాడు "ప్రభువా, నా భార్యకు స్వస్థతనిమ్మని చివరిసారిగా నిన్ను ప్రాధేయపడుతున్నాను. తప్పక ఏదోరీతిగా మంచి జరగాలి. లేకపోతే ఇక సమస్తము నీ చిత్తమే. దయతో మా చిత్తాన్ని అంగీకరించడానికి సహాయం చేయండి. మీరేమి చేయమన్నా చేయడానికి సంసిద్ధంగా ఉన్నాను. నాకు మహా తెలిసిందేమిటంటే నాకు నేనుగా పరిస్థితులను మార్చలేను. నీ రక్తం, నీ నామం శక్తిగలవి. రిబ్కాను, నన్ను నేను నీ చిత్తానికి సమర్పించుకొంటూ ప్రార్థిస్తున్నాను ఆమెన్.

భారంతో కళ్ళు మూసాడు. అకస్మాత్తుగా మెల్లని స్వరం విన్పించింది. "తిరిగి ఆస్పత్రికి తరలించు. నన్ను నమ్ముకో. ఆమె తిరిగి తినగలదు. ఆమెకు స్వస్థత చేకూరుతుంది. వెంటనే తీసికొని వెళ్ళు" ఆ స్వరాన్ని శ్రద్ధగా రాన్ విన్నాడు.

నన్ను నమ్ముకో ఆహా! ఎక్కడి నుండి వస్తుందీ స్వరం. ఇదంతా నా ఊహయేనా ? నిజమా? ఇది ముమ్మాటికి వాస్తవం అది స్వరమే. నా జీవితంలో స్థిరంగా నమ్మినసత్యం యిదే. భ్రమ ఏ మాత్రం కాదు కానేరదు" అని తనలో తాను తలంచాడు. ఆ దేవుని స్వరాన్ని రాన్ స్పష్టంగా విన్నాడు.



వెంటనే భార్య రెబ్కా ను చూడసాగాడు. కళ్ళు లోనికి పోతున్నాయి. వెంటనే 911 పోలీసులకు ఫోనుచేయగానే అంబులెన్స్ క్షణాల్లోచేరింది. అపస్మారక స్థితి (కోమా)లో నున్న ఆమెను చేతులమీదుగా ఆస్పత్రికి తరలించారు.

సరిగా ఫిబ్రవరి 11వ తేదీ 2005 సం॥ కోమాస్థితిలో ఉన్న మూడవ రోజు రాత్రి పడక దుప్పట్లు రెప రెపల శబ్దం వినబడింది. పైకి చూడగానే రెబ్కాలో చలనం కన్పించింది. రెబ్కా కళ్ళలో చైతన్యం, తల కదిలించింది. అత్యంత ఆశ్చర్యచకితుడైన రాన్ దగ్గరకు చేరాడు. ఆమె నోరు తెరిచింది. ఎన్నో సంవత్సరాలుగా వినని దృఢమైన గట్టి స్వరంతో "రాన్ నాకు ఆకలిగా ఉంది" అంది. ఏడ్వాలో నవ్వాలో తెలియని స్థితిలో రెండు చేతులతో ఆమెను బంధించాడు. వారిద్దరిలో కన్నీటి ధారలు వరదలుగా ప్రవహించాయి. కొన్నివారాలలో ఆమె సామాన్య ఆహార నియమాలలో, మాంసం, కూరగాయలు అన్నీ తినసాగింది.

క్రొత్తగా మందులేమీ లేవు. ఏ తేడా లేదు. ఎలా మామూలు మనిషిగా మారిందో వివరించడం ఎవరితరం కాలేదు.

ఒకరోజు యిద్దరూ కలిసి వ్యాహాళికి నడిచి వెళ్తున్నారు. మరొకసారి క్రిందపడిన బోర్డుపై చూపుపడింది.

మెల్లగా ఆ బోర్డుతుడిచి మరలా కర్రసహాయంతో అందంగా అమర్చారు.

**PRAYER CHANGES THINGS**

**ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది**

వారిద్దరి జీవితాలు క్షణ క్షణం దేవున్ని స్తుతిస్తూ, ఆరాధిస్తూ, సాక్ష్యమిస్తూ సాగిపోతున్నారు.

■ ఓ ప్రార్థనా, సుప్రార్థనా, నీశక్తినే నేను మరతునా ?

## ఆసక్తిగల క్రైస్తవుడవేనా?

గలతి 4:18 ఎల్లప్పుడు మంచి విషయములలో ఆసక్తి కలిగియుండుట యుక్తమే. ఒక లక్ష్యము కల్గిన గొప్ప విజ్ఞాన శాస్త్రజ్ఞులు అర్కిమెడిస్, సర్ ఐజక్ న్యూటన్, నెరీలెయా షెర్గ్‌సన్, జేమ్స్ వంటి మొదలగువారు.

వారి మానసికశక్తులను ఒకే చోట కేంద్రీకరించారు. అయితే యిదే అలవాటు దేవుని సేవకు అంకితము చేస్తే అవి మతాసక్తి అవుతుంది.

పౌలు ఆసక్తిగల విశ్వాసి గనుక ఏవి మాన్యమైనవో, భ్యాతిగలవో అవి మనస్కరించాలి అన్నాడు. క్రీస్తు చెప్పిన సందేశంలో దేవుని రాజ్యాన్ని మొదట వెదకాలన్నాడు. తీతు 2:14 సత్క్రియలయందాసక్తిగల ప్రజలను తనకోసం పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు, తన్నుతానే మన కొరకు అర్పించుకొన్న క్రీస్తు మనయందాసక్తి కల్గి యున్నాడు. దేవునిసొత్తుగా ఉండే ఆసక్తి ప్రతి వ్యక్తికి అవసరమే. ఆసక్తి అంటే వివేకము కల్గియుండుట.ప్రకటన 3:19 నీవు ఆసక్తికల్గి మారుమనస్సు పొందుము మతాసక్తి ఎందుకు శ్రేష్టమో తెలియాలి.

దేవుని పట్ల ఆసక్తిగల విశ్వాసి ఎంతటి కష్టాలు బాధలు కల్గిననూ భరిస్తూ, తగ్గింపుతో జీవిస్తూ, యదార్ధవంతునిగా పొగడ్తలకతీతంగా, అవమానాలు ఓర్పుతో సహిస్తూ దేవుని మాత్రమే ఆనందపర్చాలనీ, ఆయన చిత్తం నెరవేర్చడానికి ప్రతిచోట సాక్షిగా ఉండాలని, ఆసక్తితో ఉంటాడు. అపొ 20:24, ఫిలిప్పి 3:13-14 దేవుని ప్రేమముందు సమస్తము వ్యర్ధంగ ఎంచుకొని సహనంకల్గి గురి యొద్దకే పరుగెత్తి, ఎందరు ద్వేషించినా ప్రజల అణిచివేతలు, ఖైదులు బంధకములు సహించి చిరకాలము ప్రకటించిన సువార్తకొరకై హతసాక్షి అగుటకు సిద్ధపడు ఆసక్తి విశ్వాసికి కావాలి.



అపొ. 28:22 ఆది క్రైస్తవులు దేవుని ఆరాధించుటలో ఆక్షేపణకు గురై, కొండగుహలకు రహస్యస్థలములకు తరుమబడ్డారు. శిలువ, శ్రమలు, అవమానము నిందలు సంపాదించారు.

1. ఇగ్నేషియస్ సింహములచే చంపబడుటకు సంతోషముగా వెళ్ళి నేనిప్పుడు నాయజమానియగు క్రీస్తు శిష్యునిగా నుండుటకు ఆరంభించు చున్నానెను.
2. పోలికార్పు హతసాక్షిపేర టర్కీ స్మూర్నలో పెద్ద చర్చిభవనం నిర్మించ బడినది. ఆయన ఆది క్రైస్తవుడు. క్రీస్తును విడవవలసినదిగా పోలికార్పును బెదిరింపగా మంచి విలువైన సాక్ష్యాన్ని మిగిల్చి చనిపోయాడు. స్మూర్న సంఘం ప్రకటనలో శ్రమలకోర్చింది. ఎనుబదియారు సంవత్సరములు నేను క్రీస్తును సేవించితిని. ఆయన నన్ను ఒక్కసారైనను కష్టపెట్టలేదు. అట్టి రాజును నేనెట్లు అపహసింపగలను? అని కాల్చబడుటకు శరీరమప్పగించిన ఆ భక్తునిదే ఆసక్తి. అమెరికా నుండి నేను నా భర్త సుందరరావుగారు గేట్‌వన్ టీములో మే 22-25 టర్కీ దర్శించి ఆ పేరుగాంచిన చర్చి భవనం దర్శించాము. ఎన్నో భూకంపాలు జరిగాయి, ఆ ప్రాంతం కాల్చబడింది. పోలికార్పు చర్చిమాత్రం క్షేమంగా ఉండడం ఆశ్చర్యచకితుల్ని చేసే అద్భుతం.
3. మార్టిన్ లూథరు తనపై కుమ్మరించిన శాపములకు, విధించిన వెలివేతలకు భయపడక నీతిమంతుడు విశ్వాసముద్వారా జీవిస్తారనే సత్యాన్ని నొక్కి వక్కాణించాడు. ఇదే క్రీస్తు పట్ల ఆసక్తి.
4. జాన్‌హస్ గురించి లూథర్ సాక్ష్మేమనగా "ఈ భవనం ప్రతి రాతిక్రిందను ఒక అపవాది కూర్చుండియున్నను. ప్రభువు నామమున నేను ముందుకు సాగిపోయెదను. ఇదియే ఆసక్తి.
5. ఆంగ్లేయ సంస్కర్త విక్లిఫ్ రోగశయ్యపై అతనిని శోధించారు. క్రీస్తుసువార్తను కాదనుటకన్న కొయ్యకు కట్టబడిన అగ్నిలో కాలుటకు ఇష్టపడెను. చనిపోవు సమయమున కొందరు భక్తులు ధైర్యము వహించుడని ప్రోత్సహించుటకు దీపాన్ని వెలిగించి "యీ దీపము దేవుని దయవల్ల ఆరిపోదు" అన్నారు. ఇదే దైవం పట్ల ఆసక్తి అనే దీపం.
6. గొప్ప మిషనెరీలెందరో ఘనతలు, సుఖానుభవాలు విడిచి, పేదలుగా చిన్న వయస్సులో విదేశాలలో సమాధికి బలై మరణించారు.

ఇటీవల మిషనెరీతోపాటు వారి యిద్దరి బిడ్డలను అస్సాంలో కాల్చిచంపిన దుండగులను క్షమించిన వారి సతీమని వారి కుటుంబమంతా ఆసక్తిగల విశ్వాసులే.

7. హెన్రీ మార్టిన్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయములో ఉన్నత ఉద్యోగార్హతలున్ననూ విదేశీయుల ఆసక్తి చూచి, పశ్చాత్తాపంతో ఏడ్చు వీరి ఎక్కిళ్ళను విని, విశ్వాసముతో విమోచకుని వీక్షించు వీరి కన్నులను చూడగల్గినచో ముక్కలు ముక్కలుగా చీల్చబడుటకు నేను సిద్ధమే అన్న విశ్వాసవీరునిది ఆసక్తియే.

8. డాక్టరు జడ్సన్, కేరీ, మోరిసన్, స్వార్స్, విలియమ్స్, బ్రైనార్డ్, ఇలియట్ వీరంతా గొప్ప విశ్వాసంతో, ప్రయాసలతో క్రీస్తును ప్రేమించి, క్రీస్తు ప్రేమను యితరుల పట్ల చూపించి త్యాగము చేసిన ఆసక్తిగల విశ్వాసులే.

యెషయా 59:18 ఆసక్తిని పైవస్త్రముగా ధరించుకొనెను. యెషయా వ్రాసిన విశ్వాసవీరులు ఆసక్తిపరులే. కీర్తనలు 69:9 దావీదు ఒక ఆసక్తిగల విశ్వాసి. అతని విలువైన వాక్యాలు "నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షిస్తుంది." యోహాను 4:34 "నన్ను పంపినవాని చిత్తమునెరవేర్చుటయు ఆయన పని తుద ముట్టించుటయు  నా కాహారమైయున్నది."

క్రైస్తవులమని చెప్పుకొనుచు ఆసక్తి లేని వారు మనకు తెలిసినవారే అన్న, కయప, పిలాతు, హేరోదు, ఫేస్తు, అగ్రిప్ప, ఫేలికురిల మధ్య క్రీస్తు శిష్యులను, పౌలును ఆసక్తి గల మతోన్మాదులని పిలిచారు.

ఆసక్తిని బలహీనత అని అపహసించు వీరిపట్ల క్రీస్తు ముఖంపై ఉమ్మివేసినను నోరు తెరువలేని ఆ దీన దయామయుని అనుకరించడమే ఆసక్తి. అపహాసకులతో చేయకలుపుట ప్రభుని నిందించుటయే.

సాతాను చేయుముఖ్యపని ఒక్కటే, ఆసక్తిగల విశ్వాసులతో జవాబు కృపలను, మనుష్యుల ముందు కనపరిచి నిజమైన కృపలను అసహ్యించుకొనునట్లు చేయుట సాతాను తంత్రము.

దేవుని కృపలను, నకిలీకృపలను వీటి తేడాను ? ఆ ఆసక్తి ఎప్పుడు నిజమైనదో ఏది దేవునికి చెందినదో అవగాహన ఆసక్తి యదార్ధమైనదైన జ్ఞానానుసారంగా ఉంటుంది. బలహీనమైనదిగా ఉండదు. వాక్యానుసారముగానుండు ఆసక్తి ప్రశాంతముగా కారణ సహితముగా విజ్ఞాన సహితమైనదిగా నుండును.
అపో. 22:3 నేను దేవుని గూర్చి ఆసక్తుడనై యున్నానని పౌలు చెప్పాడు.

నిజమైన ఆసక్తి నిజమైన ఉద్దేశం నుండియే కలుగుతుంది.  అది దేవుని చిత్తానుసారంగా దేవుని వాక్యానుసారంగా ఉండాలి. అది ఆత్మ పరిశుద్ధతలో





ఎదగాలి. క్రీస్తు స్వారూప్యంలో రూపొందింపబడాలి. దేవునికి సమీపంగా నడవాలి. లోతైన దీనత్వంలో సాత్వీక మెక్కడ ఉండునో అక్కడ నిజాసక్తి ఉండును. నిజమైన ఆసక్తికి బైబిలు పునాది. అది పరిశుద్ధాత్మచే వెలిగింపబడుతుంది. నిజాసక్తి గలవారిలో పరలోకానందం నిలిచియుంటుంది. ఆత్మల భారంకల్గి, వారి మేలు కాంక్షిస్తారు.  సంఘములను ఉజ్జీవింప చేయగల తపన కల్గిఉంటారు.

సంఘ చరిత్రలో అనేకులు వ్యతిరేకత హింసతుఫానువలె పైబడినప్పుడు చలించక శ్రమించిన వారే ఆసక్తిగల విశ్వాసులు. ఆసక్తిగల వ్యక్తి చాలమేలు చేస్తాడు. ఒక పట్టణంలో ఒకే ఒక ఆసక్తిపరుడు ఒకే ఒక సంఘములో ఒకే ఆసక్తిగల క్రైస్తవుడు, ఒక సమాజంలో, ఒక కుటుంబములో ఒక్క ఆసక్తిగల వారుంటే గొప్ప దీవెనకు కారకులౌతారు. సోమరులు, నిద్రమత్తుగలవారిని లేపాలి. ఆసక్తిగల కన్ను, గ్రహించు మనసు, ఆలోచించు తలయు, మాటలాడు నాలుక, పనిచేయు చేతులు ఆత్మలను వారి పతనము నుండి లేపగల దీక్షగల వాడను ప్రభువు ప్రేమ నాలో ప్రవహిస్తుదని చెప్పువాడే ఆసక్తిగల విశ్వాసి. చివరిగా ఆసక్తిగల క్రైస్తవుడనేనా ప్రతి వ్యక్తి ప్రశ్నించుకొనే సమయమిదే.

అట్టి ఆసక్తిగలవాడు ఆసక్తి అణిచివేయబడకుండా ఆత్మ ఆర్పివేయబడకుండా జాగ్రత్తపడాలి. ఆసక్తిని వెదకి దానిని జాగ్రత్తగా పోషించి, ఆ  అంశాన్ని నీ హృదయమును ఇతరుల హృదయమును మండించునట్లు ఆ దైవాసక్తిని పెంచాలి. ఇది పరలోకం నాటిన మొక్క క్రీస్తు నిమిత్తం అణగద్రొక్కరాదు. ఉదయాన్నే లోకవార్తలు టీవీచూచే ఆసక్తి బైబిలుపఠనంపై ఉందా? ఉద్యోగానికి సకాలానికివెళ్ళే బాధ్యతగా బ్యాంకు పుస్తకాలపై చూపు శ్రద్ధ సంఘారాధన పట్ల ఉందా? వెండి బంగారాల గురించీ. గృహాల సంపాదనలపై వినోదాలపై ఆసక్తి, పరలోకంలో బంగారు వీధులలో తిరగాలని దానికై ఆసక్తికల్గి ఉండే ఆశ లేదా? కావాలని ఆశిస్తే సిలువను ఆశ్రయించు. దేవుని మహిమ కొరకు సువార్త వ్యాప్తికొరకు ఆసక్తి కలుగువరకు సిలువను వీడకు. మారుమనస్సుకు తగిన ఫలాలు తాజాగా ఉండేలా ఆసక్తి కల్గి ఉండు.

# క్షమించడం ఎలా?

ఎఫెసి 4:32 "నేను నిన్ను క్షమించ గలనుగానీ నీవు చేసిన అపకారాన్ని మర్చిపోలేను"

ఇదే చాలామంది చేస్తున్నపని. క్షమ అనేది వ్రాసిన నిబంధనను రెండుగా చింపివేయడం. అది పూర్తిగ కనబడకుండా కాల్చివేయడం.

ఒక వ్యక్తి తన ఆఫీసు పని పూర్తయిన వెంటనే యిల్లు చేరకుండా చాలాకాలం క్లబ్బులో గడిపి తప్పత్రాగి, స్నేహితుల సహాయంతో యిల్లుచేరాడు. అది వారి పెండ్లిరోజు భార్య రెచ్చిపోయిన కోపావేశాలతో గొడవ చేయక, ఆప్యాయంగా భర్తను ఆదరించి పరిచర్యచేసింది. స్నేహితులున్నారని మాత్రమే కాస్తంత మర్యాద పాటించింది. తెల్లవారిన తర్వాత భర్త గతంలో తన ప్రవర్తనకై సిగ్గుపడి, భార్యను క్షమాపణ కోరాడు. "ఇక ఎన్నడూ నిన్ను బాధపెట్టను." అని ప్రమాణం చేసాడు.

ఒక నెల గడిచింది. భార్య ప్రతిసందర్భంలో మన పెండ్లి వార్షికోత్సవం నాడు ఆనందంగా గడపనీయక త్రాగి నిరాశపెట్టావు. నేను కాబట్టి నిన్ను క్షమించి ఊరుకున్నాను." ఇలా కోపోద్రేకాలతో కించపరుస్తూ ఉండేది.

ఒక్కసారికాదు, ఎన్నోసార్లు యిదే పద్ధతిలో విసిగిస్తుంటే, భర్త విసికిపోయి అడిగాడు. "నీవు నన్ను క్షమించావు, మర్చిపోయావని తలంచాను. కానీ యిలా హింసిస్తున్నా వెందుకు?" అన్నాడు. సరే, నేను నిన్ను క్షమించాను మర్చిపోయాను కానీ, నేను క్షమించానని మర్చిపోయానని నీవు మాత్రం మర్చి పోకూడదుసుమా" అందుకే గుర్తుచేస్తున్నాను" అందట.

క్షమించడమంటే అదికాదు. లోపల ఏ మాత్రం, పచ్చిగానున్న మానసిక గాయం పూర్తిగా మానిపోవాలి. ఆ బాధకరమైన భావాల ఛాయలు ఉండరాదు. గాయపర్చిన గాయాలు గుణపడాలి. పడమటికి తూర్పెంత దూరమో పాపములకు మనకు అంత ఎడము కలుగజేసిన దేవుడు మనలో క్షమాగుణాన్ని, "వీరేమిచేస్తున్నారో వీరికి తెలియదు. క్షమించ" మన్న ప్రథమ హతసాక్షి స్తెఫను వాక్కులు ధ్యానం చేయాలి.

క్రీస్తు మాటలు అనుసరించిన స్తెఫనును అనుకరించడం నేర్చుకోవాలి. బాధింపబడినప్పుడు కూడా పరుషవాక్కులు నోటికి రాకుండా జాగ్రత్తపడి ఆశాభావంతో మంచి మాట్లాడేవారికి శరీరములో నరాలు సడలి విరామ భావంతో రక్తప్రవాహం సాఫీగా మెదడువరకు ప్రవహించగా ఉత్సాహ వంతులుగా ఉంటారట. మెదడు సవ్యంగా పనిచేయడంవల్ల మంచి నిర్ణయాలు తీసికోగల్గుతారు. మంచి జవాబులనివ్వగలరు.

ఆరోగ్యకరమైన జీవన విధానానికి అనువుగా శాంతిలో నిలిచి, విశ్రాంతిగా మంచి నిద్రతో సుఖజీవనం సాగిస్తారు. క్షమించక కక్ష, పగ మనస్సులో ఉంచుకుంటే చిరాకు పెంచుకుంటే, అసందర్భ ప్రేలన నోటికి వస్తుంది. వదరుబోతుల్లా హానికరమైన మాటలతో యితరుల హృదయాలను గాయపరుస్తూ, సత్సంబంధాలను సులువుగా కోల్పోతారు. అనారోగ్యసూచనగా తలనొప్పి, కళ్ళు తిరగడం, రక్తపోటు అధికము కావడం, చివరికి పక్షవాత రోగాలు సమీపిస్తాయి. సాధ్యమైనంత క్షమాగుణాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాలి.

సామెతలు 16:24. ఇంపైనమాట తేనెపట్టు వంటిఇంఒ. మధురమైనది, ఎముకలకు ఆరోగ్యము. సామెతలు 6:2 నీనోటి మాటవలన నీవు చిక్కుబడి యున్నావు. జాగ్రత్తగా ఉండాలి. ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైన సమాధితోట ఉండాలి. అందులో ప్రేమించేవారు, స్నేహితులు చేసే తప్పిదాల్ని, బాధించే మాటల్ని పాతిపెట్టేసెయ్యాలి.

ఒక ప్రాంతంలో గొప్ప విశ్వాసి దేవుని సేవకుడు ఎందరో మన్ననలు పొందిన వ్యక్తి. గతంలో తొందరపాటుతో చేసిన తప్పిదాన్ని హృదయంలో లోతున దాచుకొన్నాడు. ఎవరికీ తెలియదు గాని దేవుడు క్షమించేసాడు అన్న భావం తనకు కలుగలేదు. చాలసార్లు ఆ నేరభారంతో లోలోపల కుమిలి పోయేవాడు. అతను నిర్వహించే సంఘంలో ఒక భక్తురాలికి దేవుని ప్రత్యేక వరముంది. దర్శనం ద్వారా ఎవరి గతాన్నైనా గ్రహించగల అవగాహన (వివేచన) వరముంది. ఆ పాస్టరు గారు ఆ స్త్రీతో ఒకరోజు చెప్పారు. "అమ్మా యీ సారి ప్రభువు మాట్లాడేటప్పుడు నా గురించి ఒక చిన్న సత్యాన్ని అడుగు. సెమినరీ లో ఉండగా నేను చేసిన తప్పిదం గురించి క్రీస్తు ఏమి చేప్తారో నాకుచెప్పాలి అని ప్రాధేయపడ్డాడు.

"సరేనండి" "అందాస్త్రీ. కొన్ని రోజుల తర్వాత ఆ పాస్టరుగారు ప్రశ్నించారు. "అమ్మా, క్రీస్తు నిన్ను దర్శించారా ? "నిశ్చయముగా దర్శించారండీ"

"సెమినరీలో ఉండగా నేను చేసిన తప్పిదాన్ని గూర్చి అడిగావా?" పాస్టరు ప్రశ్నించారు.

"అవునండీ. అడిగాను" స్త్రీ జవాబిచ్చింది.

"అయితే ఏమి చెప్పారో చెప్పండి. అని ఆత్రంగా వారిని ప్రశ్నించారు.

"అదేనండి, క్రీస్తిచ్చిన జవాబు ఒకటే".

"నాకు జ్ఞాపకం లేదమ్మా"

"ఔను ! దేవుని క్షమ అపారం ప్రేమ అనంతం. దేవుని ప్రేమ అద్భుతమైనది, ఎంతో ఎత్తైనది. అందలేనంతగా లోతైనది, అందుకోలేనంతగా విశాలమైనది. చుట్టుకొలవ లేనంతగొప్పది.

క్షమకు మరొక ఉదాహరణ :- ఒకప్రాంతంలో రోడ్డు దాటే ప్రయత్నంలో రోడ్డు చివరగా యిద్దరు దైవసేవకులు ప్రార్థనా సమావేశానికి వెళ్ళాలనే త్వరపడుతూ నిలిచారు. ఎదురుగా వెనుక కారువస్తుంది. ఆ కారులో ఒక యవ్వన స్త్రీ వున్నది గమనించ కుండా నిలిచిన ఆ పాస్టర్లను తన కారు కంగుద్దింది. అక్కడిక్కడే వారిద్దరూ మరణించారు.

ఆమె ఒంటరి స్త్రీ, భర్తలేదు. ఏడుసంవత్సరాల వయస్సున్న బాబున్నాడు. ముప్పైసంవత్సరాలలోపు వయస్సున్న ఆమెను కోర్టుకు హాజరుపర్చారు. కేసుకు బలంకావాలని గతంలో ఏ తప్పిదాలు చేయని పవిత్రజీవితాన్ని గడిపే ఆమెపై అభియోగాల్ని మోపారు.

10 సంవత్సరాలుగా పచ్చి త్రాగుబోతు, తిరుగు బోతు తప్పతాగి కారు నడపడంవల్లే యిద్దరిని చంపిన పాతకి. పాస్టర్లను చంపిన హంతకురాలు పెద్ద అక్షరాలతో పేపర్లనిండా ప్రకటించడమేకాదు కఠిన శిక్షవేయాలని జనమంతా కనిపెట్టసాగారు. తీర్పు తీర్చేరోజు రానేవచ్చింది. ఒక పాస్టరు గారికి జార్జి అనే కుమారుడున్నాడు. వాళ్ళ నాన్న గారి ప్రేమ, క్షమ, స్నేహ భావాలన్ని క్షుణ్ణంగా ఆకళింపు చేసికొన్న గొప్ప విశ్వాసి.

క్రీస్తు కొండమీద ప్రసంగ వాక్కులు నిజజీవితంలో వర్తింపచేయాలనే ప్రతి ఒక్కరినీ క్రీస్తు కోరుతున్నారని పూర్తిగా గ్రహించాడు. శత్రువులను ప్రేమించాలి. హింసించువారిని దీవించాలి.

కిక్కిరిసిన జన సందడితో కోర్టు నిండింది. తీర్పుకోసం అందరూ కనిపెట్టసాగారు. బిక్కుబిక్కుమంటూ ఏడేళ్ళ బాబు ఏడ్చిన ఎర్రని కండ్లతో అమ్మను గట్టిగా కౌగలించి నిల్చాడు." ప్రమాదం అనుకోని రీతిన జరిగిందేమిటి? ఎంతటి శిక్షవేస్తారో? నా బాబు ఒంటరిలోకంలో ఎలా జీవిస్తాడు? విడాకులు తీసికున్న భర్త. నాపై నా బిడ్డపై జాలిచూపే అవకాశం లేదు.

ప్రభూ, సిలువలో నుండి పల్కినపల్కులలో దొంగను క్షమించి నేడే పరదైసులో నాతో ఉంటావన్న మాట ఎంత మృదువైన చల్లని మాట. నాకే శిక్ష వేస్తారో తెలియదు.





నా బిడ్డను నన్ను నీ పవిత్ర హస్తాలకు పూర్తిగా సమర్పించు కుంటున్నాను. నీ చిత్తమే సిద్ధించునుగాక. గెత్సెమనెలో నీ వేదన నేను యీ రోజు అర్థం చేసికొన గల్గాను. ప్రభూ ! పాపినైన నన్ను కరుణించు. అంటూ మౌనంగా రోధిస్తూ ప్రార్థిస్తున్న ఆమె పెదవులలో వణకును, కన్నీరును అందరూ చూడగల్గారు గానీ, ఆమెలో భావాలు రహస్యంగా ప్రార్థన ఆలకించే క్రీస్తుకే తెలుసు. జడ్జి నిశ్శబ్దం అంటూ కొట్టాడు. అంతా నిశ్శబ్దంగా ఉన్నారు. లాయర్లు ఆమెకెవరూ లేరు సహాయం చేసేవారు లేరు. ఆమెపై మోపిన అభియోగాలన్నిటికి విని తీర్పుకై తలవంచి దుఃఖిస్తుంది.

జడ్జి గొంతెత్తి తీర్పు చెప్పడానికి లేచాడు. అకస్మాత్తుగా పెద్ద గొంతుతో చనిపోయిన పాస్టరుగారి అబ్బాయి జార్జి ముందుకు వచ్చి "ఆగండి జడ్జిగారు. ఆమె పొరపాటుగా ప్రమాదం చేసినా, అజాగ్రత్తగా అప్రమత్తతో ఉన్నందున శిక్షార్హురాలే కానీ ఆమె పసిబాబు కీశిక్షలో ఏమి భాగముందో ఆలోచించండి. ఆమెను శిక్షించడం, ఆ బాబును శిక్షించడమే.

ఆ బాబు పసిహృదయంలో తల్లి నేరస్తురాలుగా గుర్తించడంకన్న నేను ఆ స్త్రీని పూర్తిగా క్షమించానన్న సత్యం యీ బాలుడు తెలిసికోగల్గితే నాకదిచాలు. మా తండ్రిని తిరిగి నేను బ్రతికించుకోలేను. ఈ బాబు బాల్యం శూన్యం కారాదు. జార్జికి తన తండ్రిని కోల్పోవడం దుఃఖకరమే. కాని న్యాయబద్ధంగా చట్టప్రకారం శిక్షకన్నా దైవికమైన తీర్పు ఆ తల్లి బిడ్డలకు క్రీస్తు క్షమ, ప్రేమ నేను తీసికొన్న నిర్ణయంలో చూడగల్గి, క్రీస్తును ప్రేమించి సేవిస్తే, ఆయన రక్షణ భద్రతలో నిలిస్తే నాకు తృప్తి. దైవసేవచేసే నాన్నగారి ఆత్మకు తప్పక శాంతి మిగులుతుంది" అన్నాడు.

అందరూ ఆశ్చర్యంగా చూచి దేవుని ప్రేమనుకొనియాడారు. క్షమ అనే మాట క్రీస్తు సిలువలో పల్కిన మాటలోనే యిమిడి ఉంది. దావీదు జీవితం చీకటిపాలైన దినాలుగా నుండగా పాడినపాట కీర్తనలు 22 దైవకుమారుడైన క్రీస్తు పట్ల అక్షరాలా నెరవేరింది. కాళ్ళు యిక పాపపు యిళ్ళలోకి ప్రవేశించకుండా మేకులతో కొట్టారు. చేతులు మరెన్నడూ గ్రుడ్డివాళ్ళను ముట్టకుండా బాధితులను, దయగా ఆ ప్రేమామయుని తాకకుండా చేతులు ఎత్తడానికి వీలు లేకుండా మేకులు కొట్టారు.

నుదురు కరుణకు ప్రతిరూపముగా ఉండేదల్లా నల్లగా కమిలిపోయి రక్తంలో కళా విహీనమయింది. చంటి పాపగా వున్నప్పుడే చంపాలని చూచారు. ఇల్లంటూలేదు. నక్కలకు బొరియలు ఆకాశపక్షులకయితే గూళ్ళయినా ఉన్నాయి. ఈయనకు ఏమీలేదు. రాతిని తలగడగా చేసి నిద్రించాడు.

ఆ క్రీస్తు, ప్రార్థనతోనే ఆరంభించిన ఏడు మాటలు ప్రార్థనతో ముగించాడు. సిలువలో సూచక క్రియలు చేయలేక పోవచ్చు. క్షమించమని ప్రార్థన చేసి. మనలను ప్రార్థించమని నేర్పుతున్నారు.

ధనికుడి కథలో, కౌలు వసూలుచేసే వారు సందర్భములో సేవకులను అవమానించి క్షమించగల్గారు కానీ కుమారుడిని మాత్రం నిర్ధాక్షిణ్యంగా వధించారు. సంసోను ఆఖరిఘడియలలో శక్తికూడ గట్టుకొని శత్రువులను ఎక్కువ మందిని చంపేసాడు. మన ప్రభువైన క్రీస్తు శత్రువులను క్షమించారు.

క్రీస్తు కరుణలోతుల్ని ఎవరు కొలువగలరు? యేసు బోధించిందే చేసి చూపించాడు. మత్తయి 5:44 శత్రువులను ప్రేమించండి. హింసించువారికొరకు ప్రార్థించండి.

క్రీస్తు అనుచరుడైన పౌలుకూడా చేసింది అదే. 1కొరింధి 4:12 నిందింప బడియు దీవించుచున్నాము. హింసింపబడియు ఓర్చుకొనుచున్నాము. అనుదిన జీవితంలో ఉపయోగకరమైన సూక్ష్మరహస్యం ఈ మాటల్లోనే దాగి ఉంది.

సహోదరుడు తప్పిదం చేస్తే గద్దించి క్షమించాలి. పశ్చాత్తాపపడాలంటే ఒక షరతు ఉంది. ప్రతీసారి క్షమిస్తే మరీ రెచ్చిపోతారు. పశ్చాత్తాపానికి బహుమానం క్షమ. అసలు పశ్చాత్తాపం కలగాలంటే యితరులను గూర్చి తీర్పు తీర్చడం తగ్గించి మన గురించి మనమే తీర్పు తీర్చుకోవడం పశ్చాత్తాపానికి దారితీస్తుంది. పాపంగూర్చి అభిప్రాయం మారడం, బాధ పడడం, దాన్ని వదిలివేయడం పశ్చాత్తాపమే.

క్షమించడం ఎలా? మనపట్ల ద్రోహం చేసినవారు తమ తప్పిదాలను తెలిసికోలేక పోతే వాళ్ళ కోసం ప్రార్థించాలి.

1యోహాను 1:9 ఒప్పుకొనిన యెడల క్షమిస్తారు.

లూకా 7:48 పాపాత్మురాలు పరిమళాభిషేకము చేసినప్పుడు పాపాలు క్షమిస్తానన్నారు క్రీస్తు.

మత్తయి 9:2 పాపాలు క్షమించబడ్డాయి అని రోగులతో చెప్పారు క్రీస్తు.

మార్కు 2:5 పాపంగాచేయబడిన క్రీస్తు సిలువలో ప్రార్థించాడు.

మత్తయి 9:6 భూమిమీద క్షమించే అధికారమున్న క్రీస్తు సిలువలో ప్రార్థించిన రీతిగా మన జీవితాల్లో ప్రతి అనుభవానికి ప్రార్థనయే జవాబు. ప్రార్థనలోనే క్షమ ఉంది. నెమ్మది ఉంది.

ఎంతపాపినైనను యేసు చేర్చుకొనును అంటూ సువార్తను అంతటా చాటించండి ! హల్లెలూయా, హల్లెలూయా.



## చిరునగవులో దేవుని ప్రేమ ఉంది

సూర్యకాంతికి పుష్పాలు వికసిస్తాయి. మానవునికి చిరునవ్వు ఆనందానికి సూచన. పూవు పరిమళాన్ని వెదజల్లనట్లు నవ్వే వ్యక్తి పరిసరాల్లో ఆనంద పరిమళం వెల్లువిరుస్తుంది.

సాధారణంగా అమెరికా సంఘాలన్నిటిలో ఆరాధనా కార్యక్రమంలో ఒక భాగంగా పిల్లలకు ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారు.

ప్రత్యేక పాటలు సందేశం ఉంటాయి. ముఖ్యప్రసంగం చేసేముందుగా ఒకే వరుసలో తిన్నగా వేదిక చేరి అంతా కలిసి పాటపాడాలి. ఆ సంఘ పాస్టరుగారు వేదికపైనుండి ఒక్కొక్క బాలుడు లేదా బాలిక వచ్చేవరుసల్ని గమనిస్తూ ఆప్యాయంగా ఆహ్లాదకరంగా చిరునవ్వుతో ఆహ్వానించడం పరిపాటి. అందుకు బదులుగా ఆ పసిబాలల చిరునవ్వు చూస్తూ ఆనందించడం ఒక్కొక్క పాస్టరు గారికెంతో యిష్టంగా ఉండేది.

ఒక ఆదివారం యిదే క్రమము సాగిపోయింది. నాలుగు సంవత్సరాలున్న బాలిక క్రమవరుసలోనుండి పరుగెత్తి తిన్నగా వేదిక చేరక తల్లి ఒడిలో చేరి విపరీతంగా ఏడ్చింది. పాస్టరు గారు ప్రసంగం తర్వాత ఆ పాప తల్లితో సంప్రదించారు. ఆ పాప జవాబు "నేను దేవుని చూచి నవ్వాను. ఆ దేవుడు నన్ను చూచి నవ్వలేదెందుకు? అని మరలా ఏడ్చింది. ఆశ్చర్యంతో ఉక్కిపడ్డాడు పాస్టరు. ఒక్క సారి పొరపాటుగా ఆ రోజు ఆ పాప వరుసలో త్వరగా నడుస్తూ కనుమరుగైనందున ముఖములో చూచి ప్రతిసారి ఒక్కొక్కరినీ గుర్తిస్తూ ఆహ్వానిస్తూ నవ్వే నవ్వు ఆ పాపకు చేరలేదని గ్రహించాడు. అందుకే ఆమె సంతోషం విషాదంగా మారింది.

చాలాసార్లు మనము దేవుని బిడ్డలమని, యాజక సమూహమని, క్రీస్తుతో సహ పరిచారకులమని, దేవుని ప్రతి బింబాలమని మర్చిపోతాము.

"అందరూ నాలో క్రీస్తును చూడ ఆత్మతో  నన్ను నింపుమయా" అని తెల్గిగ్గ పాడతాము. మన నవ్వులో క్రీస్తు పవిత్ర ప్రేమ తొణికిసలాడుతుందా? నిజాయితీతో నవ్విన నవ్వులో ఎదుటి వ్యక్తిని అంగీకరిస్తున్న భావం, అభినందిస్తున్న నమ్మకము, నీవు నాకు తెలుసు అని సుస్పష్టంగా తెలుస్తుంది.

ఈ భావాలన్నీ నిన్ను నేను ప్రేమిస్తున్నానన్న నిజం స్పష్టంగా తెలియ జేయడమే. నీవు మూతిముడుచుకొని శూన్యంలోకి  చూస్తూ ఏదో పోగొట్టుకున్నట్లు జీవిస్తున్నావా? లెమ్ము తేజరిల్లు. వెలుగు నీలో వస్తుంది.

ఫిలిప్పి 4:4 మరలా చెప్పుదును ఆనందించండి అన్నట్లు చిరునవ్వుతో ప్రతిరోజు ఎదుర్కునే వ్యక్తికి పసిపాపవలె ప్రేమగల దేవుని ప్రేమ అనే చిరునవ్వు పంచడానికి ప్రయత్నిద్దామా?

దోర్కా పనులు ఆమెమరణాంతం కొనియాడారు.

ఎన్నో ప్రేమతో క్రియలు చేయు అవకాశాలున్నాయి. ఎన్నో ప్రేమలో చేయు అవకాశాలున్నాయి.

1. ఇంట్లో తయారు చేసిన రుచిగల వేడివంటకాలు జబ్బులో పడి అసహాయంగా ఒంటరిగానున్న ప్రక్కింటివారికైనా, మరెవరైనా అవసతలో ఉన్న వారికి అందించవచ్చు.
2. పెరట్లో విరబూసిన పువ్వులు కొన్ని కోసిగుత్తిగా ప్రేమకానుకగా యివ్వవచ్చు.
3. ఏదైనా పార్టీకి ఆహ్వానించినప్పుడు గానీ, అవసరంలో సహాయపడిన వారికి కృతజ్ఞత కార్డు ప్రేమతో అందించవచ్చు.
4. ఇంట్లోగాని, పనిచేసేచోట పెరట్లో, పండిన కూరగాయలు తాజావి చిన్న చిన్న పేకట్లుగా చేసి పంచవచ్చు.
5. పోలీసు స్టేషన్లలో, ఆస్పత్రిలో, పండుగ రోజుల్లో, అవిరామంగా పనిచేసే వారిని గమనించి పిండివంటలు పంచవచ్చు.
6. అప్పుడప్పుడు మన బంధువులను గాని స్నేహితులను, ఫోనులో పలుకరించుట ద్వారా గానీ ఉత్తరాలద్వారా గానీ రెండవమైలు క్రైస్తవులుగా అవసరతలో ఉన్నవారికి యింటికివెళ్ళి, పరామర్శించి వారి యింటిపనిలో సహకరించవచ్చు.

ఇ-మెయిల్ ద్వారా మీరు వారిని గుర్తుంచుకుని ప్రార్థిస్తున్నామనిగానీ ఎలా వున్నారో  యోగక్షేమాలు కనుగొనుట ద్వారా గాని ఆనందపర్చవచ్చు.





ఇ-మెయిల్ ద్వారా వింతలు విశేషాలు దైవవాక్య ధ్యానాలు, అపురూప ఫోటోలు కుటుంబంలో పాల్గోనే పార్టీలు పండుగల ఫోటోలు పంపి, వారిని కూడ పంపమని ప్రోత్సహించవచ్చు. ఇలా ఆనందాన్ని పంచి సత్సంబంధాలు నిలుపుకోవచ్చు.

ఏకాంత ప్రార్థన దైవ వాక్యపఠనం, సహవాసంబ్కా కూడికలు ప్రార్థనల ద్వారా సమయమును పోనియ్యక సద్వినియోగం చేసికుంటూ, మంచి కార్యాలు చేయాలనే తలంపుతో ప్రణాళిక వేస్తూ, సిద్ధపాటుతో క్రమపద్ధతిలో జీవిస్తే మంచి క్రైస్తవ విశ్వాసిగా మరొక తరానికి సువార్తనందించే అవకాశముంది. దేవా, నాకొక దివ్యవరమిమ్ము దుఃఖితులకు చిరునవ్వుగా నన్ను నిలుపు. కారుచీకటిలో కాంతిరేఖగా నిలుపు. నిరాశలో నిలిచినవారికి నిరీక్షణగా నిలిచే ధన్యత నీయి ప్రభూ. నీవు దయను విత్తితే పొందగల్గేది ప్రేమ. (ప్రేమనే నూరంతల పంటని) గ్రహించాలి.

ఒక భక్తిగల పోస్టల్ ఆఫీసరు ఉండేవాడు. పోస్టల్ స్టాంపులు కొనేవారిని లెక్కపెట్టేవాడు. సరిగ 25వ స్టాంపు కొన్నవారి ఫోటో తీసి గోడపై ఉంచేవాడు. అంతేకాదు, స్వయంగా ఇంట్లో చేసిన కేకు ప్లేటుతో సహ బహుమతిగా యిచ్చేవాడు సంసోనుగారు. ఆయన ఒక ద్వీప నివాసి. గనుక వేసవిలో ఎందరో యాత్రికులు ఆ ద్వీపానికి వస్తూవుండేవారు. పోస్టాఫీసు గోడలనిండా ఆ ప్రాంతపు వింతలు విశేషాలు చిత్రాలతో వ్రాసిపెట్టేవాడు. అందరికీ అది ఉపయోగకరంగా ఉండేది. సంసోనుగారు దైవ ప్రేమగల సృజనాత్మక శక్తిగల వ్యక్తి. మనుష్యులను ఏ ఏ క్రొత్త పద్ధతులతో ఆనంద పర్చాలో ఆయనకే తెలుసు. తన పోస్టాఫీసు కొరకు వచ్చిన వారిని ఆనందంగా పలుకరిస్తూ, వివరాలన్నీ ఓర్పుగా చెప్తూ ఎక్కడ దొరకని ఆప్యాయత ప్రేమనందించి, మరపురాని వ్యక్తిగా ఆ డిపార్టుమెంటులో కీర్తిగడించి అధికారుల మన్ననలను పొందాడు.

గలతి 6:7,8 అలయిక మేలుచేయాలి. అలుపు రానీయక సంతోషంతో సహాయ సహకారాలందించాలి. చిరునవ్వు, దయతో ప్రేమతో యిచ్చే కానుకలు యీ రెండింటినీ విడీ విడవని బంధముంది.

1యోహాను 4:7-8 "సంతోషముతో యిచ్చేడి వారిని ఎంతో దేవుడు ప్రేమించున్" ఎంత అర్థవంతమయిన మాట. పుచ్చుకొనుట కంటె యిచ్చుట ధన్యత. ప్రతిఫలం కోరకుండా క్రీస్తు ప్రేమతో చేయు కరుణాయుత కార్యాలకు దేవుడెప్పుడూ ప్రతిఫలం యిస్తాడు గిన్నెడు చల్లనీళ్ళిచ్చినందుకే ప్రతిఫల ముంటుందన్నారు.

ప్రతి చిన్నపని క్రీస్తుప్రేమతో చేస్తే అది చాల గంభీర స్వరంతో స్పష్టంగా మౌనంగా సందేశాన్నిస్తుంది.

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను.

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు.

నీయెడల శ్రద్ధ కల్గిఉన్నాడు.

దేవుడుకూడ శ్రద్ధగా నిన్ను చూస్తారు. అనే నవ్వుతో చెప్పినభావం నిశ్చయంగా యిమిడి ఉంటుంది. నీవు చేసిన మంచి పనులెన్నడూ జ్ఞాపకంలో మరుగైపోనేరవు. మర్యాదను విత్తితే స్నేహమనే పంటను కోస్తాము. మన్నన, ఆహ్లాదకరమైన నవ్వు యింటికి వెలుగు.

బెట్టీకి లేక లేక చాలాకాలానికి ఒక బాబు పుట్టాడు. భర్త బిల్లీ ఆఫీసరుగార్ని, పనిచేసే బృందాన్ని, సంఘ పాస్టరు, స్నేహితులు, బంధువులతో కృతజ్ఞత సమావేశం ఏర్పాటు చేసాడు. మంచి డిన్నరు సిద్ధపరిచారు. వీరికింత పెద్ద మొత్తంలో అతిధులు రాక ప్రప్రధమము కావటంతో భార్యభర్తలిద్దరూ తెగ హడావిడిగా కంగారుగా ఉంటున్నారు. వీరి ముఖాలలో అసహ్యాన్ని చూస్తూ వారి బాబు బన్నీ కూడా చిరాకుతో ఏడ్పుమొదలుపెట్టాడు.

ఏమీ తోచని స్థితి. దేవుడెంతో మంచి అవకాశాన్నిచ్చారు. అందరితో ఆనందంగా గడపాలని తలపెట్టిన శుభకార్యం ఎలా మలుపు తిరుగుతుందో, అతిధులను ఆహ్లోదపర్చగలమా అని మరింత ఆందోళనతో తికమక పడేసమయములో బెట్టీకి దేవుని వాక్యం జ్ఞాపకమొచ్చింది.

మీ హృదయము కలవరపడనియ్యకుడి సమస్త జ్ఞానమునకు మించిన సమాధానం మీకు కావలి ఉండాలి. ఆనందగానాలు చేస్తూ ఆయన సన్నిధికి రండి.

రండి ఉత్సాహించి పాడుదం. ఆయన సన్నిధికి వద్దాం. మీ సహనం సకల జనులకు తెలియజేయుడి. గాడాంధకారములో నేనడిచిన వేళలో నీ కృప నన్ను విడువదు, నీ నిబంధన తొలగదు. నీ సత్య సమాధానమే నన్ను నడవజేయును. వెరవను, జడియను నాయేసు నాతోనుండగా . ఒక్కసారిగా నరనరాల్లో ఉత్సాహసంతోషాలు పెల్లుబికాయి. ప్రక్కనున్న బాబును ఎత్తుకుంది. అప్పుడే బిల్లీ క్రొత్త చొక్కా వేయాలని పాత చొక్కా తీసి పెట్టాడు. పొట్టభాగమంతా బాబు తింటున్న ఐస్‌క్రీమ్ పడిఉంది. ఉన్నట్టుండి ఉదర భాగంలో పడిన ఐస్‌క్రీము నాకేస్తూ ముద్దులతో నింపేసరికి ఒక్కసారిగా గుక్కపట్టి పక పకానవ్వసాగాడు. బిల్లీ ఆదృశ్యాన్ని చూచి ఫక్కున నవ్వాడు. ఇంతలో అతిధులురాసాగారు. వీరి నవ్వులు చూస్తూ వంతపలికారు హాలంతా ఆహ్లోదకరమైన ఆహ్వానపు నవ్వులతో



కిలకిలారావం ఆరంభమయ్యాయి. ఆ రోజంత నవ్వులతో ఎంతో ఘనంగా పుట్టినరోజు వేడుక ముగిసింది. వారి ఆందోళనకరమైన సాయంత్రం ఎంతో మార్పులో ఆహ్లాదంగా మారడానికి హేతువేది?

సమాధానము వెదకి వెంటాడాలి. అంటే ఆనందాన్ని వెదకి వెంటాడాలి అన్నమాట. నిజం చేస్తూ మనస్సులో చేసిన ప్రార్ధన, జ్ఞాపకంలో పాడిన పాటలు శక్తివంతమైన ప్రభావం ఆ వేడుకను వినోదంగా మలిచింది. ఒక పసిపిల్ల నవ్వు ఆ రోజును ఆనందంగా మార్చిందా? కిలకిలరావం ఆరంభమయ్యాయి.

## ఆత్మఫలాలలో సంతోషము, చిరునవ్వు దాగివుంది.

**1. ప్రేమ :-** ఫిలిప్పీ 1:9.
మీ ప్రేమ తెలివితో అంతకంతకు అభివృద్ధి పొందాలి.

**2. సంతోషము:-** 1 యోహాను 1:4
మన సంతోషము పరిపూర్ణమగుటకే మేమీ సంగతులను వ్రాయుచున్నాము.

**3. సమాధానము:-** అపొ. 10:36
ఆయన (క్రీస్తు) ద్వారా దేవుడు సమాధాన కరమైన సువార్తను ప్రకటించారు.

**4. దీర్ఘశాంతము:-** 1 తిమోతి 1:16
యేసు పూర్ణ దీర్ఘశాంతము కనుపరచెను.

**5. దయాళుత్వము :-** 2 తిమోతి 2:8-14
వాదము తగదు.

**6. మంచితనము :-** 1 పేతురు 4:6
దేవునిని బట్టి జీవించుట.

**7. విశ్వాసము :-** రోమా 10:17
వినుటవలన విశ్వాసము కల్గును.

**8. సాత్వీకము :-** కొలస్సీ 1:11
పూర్ణమైన ఓర్పును దీర్ఘశాంతమును ...... జ్ఞానమును అభివృద్ధి పొందుము.

**9. ఆశానిగ్రహము :-** అపొ 24:24,25
క్రీస్తు యేసునందలి విశ్వాసము గూర్చి ఆశానిగ్రహము గూర్చి భోదించగా వినెను.

# విప్పబడుట - వాడబడుట
# LOOSED & USED

## విప్పబడిన కట్లు - విరివిగా వాడబడే జీవితం

క్రీస్తు యెరుషలేము విజయోత్సవ పయనంలో గాడిద విప్పబడింది. వాడబడింది.

కాదేమీ అనర్హం దేవుని సేవకై. గాడిద ప్రత్యేక పనిలో ఉపకారిగా ఉపయోగపడింది. దేవుని ప్రత్యేక పరిస్థితులలో ఎన్నో సందర్భాల్లో జంతువుల నుపయోగించిన విధం బైబిలులో గమనార్హం.

ఏలియాను పోషించడానికి కాకులు సిద్ధపడ్డాయి. యోనాను మింగడానికి చేప యిష్టపడింది. బిలాముకు బుద్ధిచెప్పడానికి గాడిద తయారయ్యింది. పేతురు పన్నుకట్టడంలో చేప సహకరించింది. కోడి పేతురును మేల్కొల్పుకై కూయడానికి త్వరపడింది.

క్రీస్తు యిద్దరి శిష్యులకు పనిచెప్పారు. కట్టబడిన గాడిదను తోలుకురండని చెప్పారు. ఆ బాధ్యత వారి కప్పగించారు. ఇహలోక అంతిమ యాత్రలో అది ప్రాముఖ్యమైన పాత్రవహించడానికి గాడిదనుపయోగించారు. బిలాము గాడిద నోటితో మాట్లాడిన కబుర్లను మించి క్రీస్తు ఎక్కిన గాడిద మనకెన్నో మౌనపాఠలు నేర్పించగలదు.

1. ఈ గాడిద హీనజాతికి చెందింది. సాధువుగా ఉండే జంతువు, హింసించేదికాదు. అనామకజీవి. దీని ఉనికి చాలామందికి తెలియదు. శిష్యులకు కూడా తెలియదు. ప్రజలకు కూడా తెలీదు. కేవలము ప్రభువుకే తెలుసు. ఆ గాడిద ఉనికి సరిగ్గా ఎక్కడుందో తెలుసు. అది ఎవరూ ఎక్కనిది, ఉపయోగించనిది. అది చాల చిన్న ప్రాయముగలది. రెండుదారులు కలిసిన చోట నిలిచి ఉందని క్రీస్తుకేతెలుసు. మారు 11:4 వారు వెళ్లగా వీధిలో ఇంటి బయట తలవాకిట కట్టబడియున్న గాడిద పిల్ల యొకటి వారికి కనబడెను; దానిని విప్పుచుండగా, అక్కడ నిలిచియున్న వారిలో కొందరు మీరేమి చేయుచున్నారు? గాడిద పిల్లను ఎందుకు విప్పుచున్నారని వారినడిగిరి.





ఆ గాడిద నాల్గుదిక్కులలో ఎటో వెళ్ళగలదు. కాని, గాడిదకు ప్రత్యేకమైన నిర్ణీత మార్గాన్ని నియమించారు. క్రీస్తు తన శిష్యులకు కట్లు విప్పాలని, తన దగ్గరకు తీసికొని రావాలని ఆదేశించారు. క్రీస్తు దానిపైకెక్కి ప్రయాణం చేయగా ప్రజలు స్తుతించారు. లూకా 19:13 గాడిద యజమానికి చెప్పబడిన సత్యము ఒక్కటే. ప్రభువుకు ఆ గాడిద కావాలి.  అది గతంలో వాడబడలేదు. క్రీస్తుకు ప్రప్రథముగా వాడబడినదే యీ గాడిద. ఇఅనుభవం కేవలము లేఖనాల్లో ప్రవచనం నెరవేరుటకే. జకర్యా 9:9. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు గాడిదను వాహనంగా ఉపయోగించి సవారీ చేస్తారు ముందుగా జకర్యా తెల్పాడు.

క్రీస్తు జీవిత సంఘటనలనేకము ప్రవచానాధారాలే. జవాబుగా మనము,

క్రీస్తు ఒక మంచిమాట చెప్పారు. "నాకు నీవు కావాలి" "నాకు గాడిద కావాలి" ప్రభూ? నేనా? నా కన్న మెరుగైన వారెందరో ఉన్నారు. నేను కేవలము అనామకుడ్ని. దుమ్ము దూళి వంటి నేను నీకు కావాలా? దేనికి పనికివస్తానయ్యా" అని ప్రశ్నించవచ్చు.

గతంలో మోషే అమాయక గొర్రెల్ని కాస్తూ హోరేబు ఎడారిలో వాటిని ఏకాగ్రతగా గమనిస్తూ ఏకాంతంగా నిలిచాడు.

నిర్గమ 3:11 "నీవు నాకు కావాలి" అన్నాడు దేవుడు.

"నీవెవరివి దేవా" అన్నాడు. అతని బలహీనత దేవుడు వాడుకొనుటకు అడ్డురాలేదు." నేను నీతో ఉంటాను." అని అభయమిచ్చాడు.

యిర్మియా 6:6. యిర్మియా కూడా "నీవు నాకు కావాలి." అన్న దేవుని ప్రశ్నకు జవాబుగా పసివాడిని, మాటరాని వాడినని సాకుచెప్పాడు. యిర్మియాను తన శక్తితో వాక్కుతో నింపి బలంగా వాడుకున్నారు. నూతన నిబంధనలో పౌలు పాపులలో ప్రథమ పాపిని అన్నాడు. అయితేనేమి ఘనమైన రీతిగా సౌలును పౌలుగా మార్చి వాడుకున్నారు. (క్రీస్తు రాయబారిగా)

తిమోతి 1:12, క్రీస్తుకు కృతజ్ఞత కల్గి ఉన్నాడు.

మనకొక ప్రశ్న, నీకు నాకు గతమేమీ? అసాధారణమైనదేమీ కాదు కద! నేను అనామకుడనేగా? నన్ను అందరూ గుర్తించే రీతిలో ఉన్నానా? లేదు కదా! అయితే నేమి? క్రీస్తుకు నిన్ను గూర్చి, నిన్ను గూర్చి అంతా తెలుసు. ఏరీతిగా నిర్మించబడ్డామో క్రీస్తుకే తెలుసు. మన అసహాయతలన్నీ క్రీస్తు ఉపయోగించుకోడానికి ఆటంకం కానేరవు. మన అనామక గతం క్రీస్తు గమనించరు. మనకు ఆశాభావాలు, తర్ఫీదులు ఏమీ లేక పోయినా ఎన్నికలేనివారిని ఎన్నుకోవడానికి వాడుకోడా? క్రీస్తు మహిమ పర్చబడడానికి బలహీనఘటములైన వారే క్రీస్తుకు కావాలి. మనము చేయగల్గిన పని ఒకే ఒక్కటైవుంది. క్రీస్తుకు అందుబాటులో ఉండి మన జీవితాన్ని సంపూర్ణంగా ఆయనకు సమర్పించుకుంటే ఆ తర్వాత అద్భుత జీవితాన్ని పొందగలము.

స్వరూపమిచ్చే కుమ్మరియైన క్రీస్తుకు సారెపైనున్న బంకమట్టిగా సర్వచిత్తంబు నీదేనయ్యా అన్నప్పుడు, చల్లని చూపులతో తన కిష్టమైన సాక్షిపాత్రగా రూపొందించే ఓర్పు, నేర్పు క్రీస్తుకే ఉంది.

క్రీస్తు వాడుకున్న గాడిదను చూచి అసూయపడాలనిపిస్తుంది. గాడిదను సహితం వాడుకున్న దేవుడు, నిన్ను నన్ను తప్పక వాడుకోగలరు. గత అనుభవమేమీలేని గాడిద ఉపయోగపడింది. నాకేమీ తలాంతులు లేవు గత అనుభవం లేదు. నాకేమీ చేతకాదని మనం సాకులు చెప్పవచ్చు.

2సమూ 9:8 యోనాతాను దావీదు ప్రియస్నేహితులుగా ఉండేవారు. దావీదు యోనాతాను కుమారుడిపై ప్రత్యేక ప్రేమ చూపించగా మెఫీబోషెతు తగ్గింపుతో చచ్చిన కుక్క సమానమైన నా పట్ల యింత ప్రేమకు కారణము ఎరుగనైతిని, నా రాజా; ఎంచతరమా నీ ప్రేమా..... విధేయత కల్గి ఉంటానని సాగిలపడ్డాడు.

కట్టబడిన కుంటివాడై, అసహాయ స్థితిలో నిరాధారుడ్ని, అనామకుడిని పిలిచి కట్లు విప్పి రాజ భోజనపీఠంపై ఆసీనుడ్ని చేసాడారాజు దావీదు. ఎంత ప్రేమ!

1కొరింధి 1:26-28 గొప్పవారిని కాక అయోగ్యులనే ఎన్నుకుంటానని క్రీస్తు తేల్చారు. ఫిలిప్పి 3:12 గతంలో ఏ గాడిదపొందని ఘనత క్రీస్తు ఎన్నుకొని వాడిన గాడిదకు దక్కింది. చరిత్రలోనే క్రీస్తును మోసిన అనుభవం, రాజులరాజుగ మహిమపర్చబడి ఘనపర్చబడడానికి హోసన్నా కేకల కనుగుణంగా ఉత్సాహాన్ని కనపర్చింది. దేవుని దృష్టిలో ఒక పథకముంది. ఎక్కడున్నామో, ఏంచేస్తున్నామో, ఏమి చేయాలని దేవుడు సంకల్పిస్తున్నారో జగత్తు పునాది వేయబడకముందే గర్భంలో పిండంగా యేర్పడక మునుపే నిర్ణయించారు. వ్యక్తిగతంగా దేవుని మహిమ పర్చే విధానాలన్నీ తెలుసు. మనలను శక్తితో సమర్థులుగా నిలిపి, ప్రతి అడుగులు స్థిరపరచి, నడిపిస్తూ తోడుగా ఉంటారు.

అపో. 9:6 పౌలు మాట్లాడిన విధము అభినందనీయం.

కీర్తనలు 37:23 దేవుడు మన అడుగులన్నీ నిర్ణయించి నిర్దేశించినవే.

మనము కట్టబడిన చోటునుండి వదులుచేయబడుతున్నామా? దేవుని సేవకై సుఖాలతో కట్టబడి, ఆయన సేవకై శ్రమించడానికి సంసిద్ధమా? కట్టబడినగాడిద యజమాని పాలనలో సౌకర్యంగానే ఉంది. అయితే తెలియని ప్రాంతాలకు తెలియని మనుష్యుల యొద్దకు కొనిపోబడింది. అది చరిత్రాత్మకమైన కదలిక అని దానికి తెలియదు. ఎన్నో సంవత్సరాలు గతంలో ప్రవచనాధారంగా ఆ గాడిద విప్పబడి క్రీస్తుకు చేరాలని గాడిదకు ఏ మాత్రం తెలియదు.

కీర్తన 40:8 నీ చిత్తం చేయడం నాకు ఆహ్లాదకరం అన్నాడు. గాడిద జనుల్ని చూస్తూ క్రీస్తును క్రిందపడవెయ్యలేదు. గతంలో అనుభవం లేక పోయినా తన కప్పగించిన పని తలవంచి విధేయతలో నమ్మకంగా చేసింది. మన పట్ల దేవుని చిత్తం అదే మనం క్రీస్తు కొరకు చేస్తున్నామని అందరూ చూస్తున్నారా లేదా అని గమనించేలా చేయడం, పొగడ్తకై కాంక్షించడం, పొగడ్త అభినందన దూరమైతే నిరాశపడడం చాలమంది చూపిస్తున్న చిన్న మనస్సు. పెద్దమనస్సుతో గిన్నెడు చన్నీళ్ళనిచ్చినా ప్రతిఫలం క్రీస్తు దాస్తానన్నారని నమ్మాలి. మనమున్న చోటే దేవుడు నిన్ను వాడుకోవాలనుకోడు. ఒక్కొక్కసారి, మనం గట్టిగా పట్టుకున్న నమ్మకాలనే కట్లనుండి, సోమరితనమనే కట్లనుండి, ఆచార వ్యవహారాలనే కట్లనుండి, నామకార్థ క్రైస్తవ ఆచారాల కట్లనుండి, స్వార్థమనే కట్లనుండి, సందేహాలనుండి, నోటిదురుసు నుండి, బంధకాలు కల్గించే బంధువులనుండి దూరం కావాలి. కట్లన్నీ సడలించుకోవాలి. మనలను దేవుడుపయోగించలేకపోవడానికి అడ్డుగా ఉన్న కట్లన్నీ వదులుచేయబడాలి.

చదువరీ, దేవునితో వ్యక్తిగతంగా రక్షణానుభవంలో ఉన్నావా ? లోకమనే సైతాను కట్లను తెంచుకొని నిత్యనరకం నుండి విమోచింపబడ్డావా ?

యోహాను 11:4 లాజరును బ్రతికించాక, కట్లను వదులు చేసి లాజరును పోనిమ్మని ఆజ్ఞాపించారు.

2 తిమోతి 7:12 నేను నమ్మిన వానిని నేను ఎరుగుదును అనగలవా ?

2 కొరింధి 5:11 క్రొత్త వ్యక్తిగ మనలను మార్చగలడు

దేవుని చిత్ర రూపానికి సరిదిద్ద బడాలని ఆకాంక్షిస్తున్నావా?

మంచికాపరి నేతృత్వంలో గొర్రెగా ఆయన భద్రత కావాలా? నేడే ఆయన పిలుపునందుకో.

"నీవు నాకు కావాలి."

ప్రభూ, నా బంధాలనేకట్లు విప్పుకొని నిన్ను మోయడానికి ఏ చోటుకైనా నా రక్షకు వెంబడింతు నెల్లడన్

ఘోరమైన లోయలైన భయపడను, ఆయన నాతో వచ్చును. ఆయన నా కాధారం, ఆయన ప్రేమ కృపలనుండి నేను తొలగిపోను. ఎన్నడున్ ఎతైన కొండలపై, చీకటైన లోయలలో పరమ గృహాము చేరువరకు ఆయన నాతో వచ్చును. అని ధైర్యంగా చెప్పగలవా? క్రీస్తును మోసిన గాడిదకు ఎట్టి శాలువా నేలపై పరిచారు; ఎంత ఘనత. ఆ ఘనత నీకు కావాలంటే క్రీస్తును మోయాలి. నీవు ఆయనకు కావాలని తెలిసికో నేస్తమా!

## తాజా ఆత్మ ఫలాలు,వరాలు
## ప్రేమ, దయ, సేవ

కీర్తనలు 1:2,3 యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు, దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును.

కొందరు, కొందరి వ్యక్తులపై ప్రేమ చూపడానికి దయతో సేవ చేయడానికి ఎన్నుకుంటారు. కొందరు అత్యవసర పరిస్థితులలో సహాయ సహకారాలు ఆర్థికంగా గాని, మానసికంగా గాని అందించేందుకు దేవుని ప్రత్యేక ప్రణాళికలో స్పష్టంగా దేవుని చిత్తాన్ని ఎరిగిన వారుగా ఉంటారు.

జూలీ బాధ్యతగల క్రైస్తవ ఉపాధ్యాయిని. మూడవతరగతి పాఠాలు చెప్పడం, ఆమెకు చాల ఓర్పు నేర్పు ఒక వరం.

టోనీ అనే క్రొత్త కుర్రవాడు ఆ తరగతిలో ప్రవేశించి, చదువు నేర్చుకోవడం అపేసి అతని గుండ్రని కళ్ళు తిప్పుతూ డెస్కుపై చేతులుంచి అన్యమనస్కుడై టీచరు వైపు చూస్తూ, గడిపేవాడు.

ఉంగరాల జుట్టులో వేళ్ళుపెట్టి టీచరు రంగు రంగుల దుస్తులను చూస్తూ ఆకాశంలో ప్రకాశించే తారగా అభిమానంగా గమనించడం దినచర్యగా మారింది. చదువు శూన్యం, మార్కులన్నీ చాలతక్కువే. జూలీ, టోనీ చదువులో చాల వెనుకబడిన పరిస్థితికై బాధపడి ఉపవాసంతో ప్రార్థించి అతనిలో మార్పు తేవాలని ఆశించింది. జూలీకి ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధకల్గి, వారి అవసరాల కోసం ప్రార్థించడం దేవుని ప్రేరణవల్ల కల్గిన బాధ్యత. ఒక రోజు టోనీని పిలిచింది. "టోనీ, నీవు శ్రద్ధగా చదివితే మంచి మార్కులు తెచ్చుకోగలవు. మర్చిపోతున్నావా? నీ చూపులలో తెలివి కన్పిస్తుంది. బాగా చదివితే నీవు కూడా గొప్పగా మార్కులు తెచ్చుకునే వారిలో ఒకడవుగా నిలబడగలవు. నీవు గ్రహించు" అని హెచ్చరించింది. టోనీ ఆలోచనలో పడ్డాడు. "టీచరు గారండీ నేను గ్రహించుకోలేదు ప్రయత్నిస్తానండి" అన్నాడు.





టీచరు గార్కి అతనిపై నున్న సదభిప్రాయాన్ని కాపాడుకోవాలని తలంచాడు. టోనీ చదువులో సుస్పష్టమైన మార్పు, అభివృద్ధి కన్పించింది. అందమైన చేవ్రాతలో స్పెల్లింగు తప్పులు దొర్లకుండా మంచి మార్కులతో అతి స్వల్ప వ్యవధిలో ప్రథమ ఐదు ర్యాంకులలో ఒకడిగా నిల్చాడు.

జూలీ దైవభక్తిగలది గనుక టోనీలో అసమర్థత కాక అతనిలో దాగిన ప్రతిభను చూచింది. ఆ సృజనాత్మక శక్తిని వెలికి తీసే ప్రయత్నం చేస్తూ ప్రార్థనతో జయించింది.

దేవుడు మనపట్ల చేసే విధానం యిదే. ఎన్నిక లేని మనలను సమర్థులుగా రాణించే సాక్షులుగా నిల్పుటకు సిద్ధంగా నున్నారు. దేవుడు మన ద్వారా అసహాయులకు చేయూత నిచ్చే మంచి సమరయులుగా నిలవాలని ఆశిస్తున్నారు. ఎందరో నిరీక్షణతో ప్రోత్సహించేవారు, లేక ప్రేమ చూపేవారు కరువై, అభినందనకు నోచుకోక ఆనందాల్ని పంచుకొనేవారు లేక మనోబాధలను గుణపరిచేవారుకరువై, స్నేహితులు మరుగై, మన చేయూతకై వేచియున్నారు.

గుండె గాయాలతో నలిగిపోవు వారికి ఊరట కావాలి. సేద తీర్చాలి. మానసిక గాయాలకు స్వస్థత కావాలి.

ఎన్నో సార్లు ఆవేశాలతో పంతాలతో, పగతో ఎందరినో తూటాలవంటి మాటలతో గాయపర్చే ఉంటాము. కత్తిపోటువంటి సూటి పోటి మాటలతో మానసికంగా హత్య చేయబడుట లేదా చేయుట పరిపాటి. క్షణికోద్రేకాల వల్ల మంచి వారే జైలుపాలవకతప్పదు. ఎవరి ఆలోచనల జైల్లో ఊచలు లెక్కట్టినట్లు బందీలవుతాం. ఒంటరి బాధతో నలిగిన వారిని దృఢపరచి క్రీస్తు ప్రేమను పంచడానికి సిద్ధంకావాలి. రీటా చాల ఒంటరిగా నివసించే దైవ భక్తిగల స్త్రీ. ప్రభువుని ప్రేమిస్తూ ప్రతి అవసరతలో ప్రార్థించు ఆమె, ఆపదలో దేవుని ప్రేమకు ప్రభావితులైన అనామకులెందరో ప్రభువుపట్ల ఆసక్తితో తోటివారి అవసరతలో ఆదుకోవడానికి ముందంజ వేసారు.

### ఇదే ప్రేమ - దయా - సేవాఫలాలు

గలతి 5:22 అయితే ఆత్మఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.

1కొరింథి 12:9 మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచు వరములను లభిస్తాయి.

## 2 వ భాగము

భర్త బిడ్డలు లేని రీటా ఉద్యోగం విరమించక దైవకార్యాల యందాసక్తితో ఉపకారిగా జీవిస్తుంది. ఒక్క సారి ఆమెకొక ఆలోచన కల్గింది. "నేను చాల ఒంటరిగా నున్నాను, ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితిలో మంచంపై జీవించే స్థితి వస్తే నన్నెవరు సంరక్షిస్తారు" ప్రభువా నీవు నాకు అండగా ఉండాలి. నిన్ను విడువను ఎడబాయనని వాగ్దానమిచ్చావు. ముదిమివచ్చువరకు నిన్ను కాపాడి, నా అరచేతులలో చెక్కుకుంటానని వాగ్ధాన మిచ్చావు నీవే నాకు దిక్కు" అని ప్రార్థించింది.

అనుకోని రీతిగా కారు ప్రమాదంలో ఆ వారంలోనే ఆస్పత్రి పాలయింది. మంచంపై పరుండిన స్థితిలో పై చూపు తప్పదు గనుక పైకి చూస్తూ మరొకసారి ప్రార్థించింది.

దైవసేవలో కలిసి పనిచేసే అతి సన్నిహితంగా మరియ అనే స్నేహితురాలికీవార్త తెలిసింది. మరియ తనకు దగ్గరున్న మరిద్దరి స్నేహితులను వెంట బెట్టుకొని ఆస్పత్రి చేరింది. వారంతా కలిసి ప్రార్థించారు. రీటా చేసిన ప్రార్థన ఫలితంగా తనకు మంచి తోడునిచ్చిన ప్రభుని స్తుతించింది.

రీటా ఆదేసానుసారంగా తనతో పనిచేసే మరికొందరి స్నేహితులకు మరియ రీటా పరిస్థితి తెలుపగానే కొందరు ప్రేమతో ముందుకు వచ్చి సహాయపడసాగారు. మరియ రీటా యిల్లు చేరగానే సరిగ నడవలేదు గనుక స్నానం చేయించడం, ముఖ్యావసరాలు అందుకుని చేయసాగింది. ఫీబీ తన కారులో రీటాకు కావలసిన పండ్లు, పాలు, రొట్టెలు, సరుకులు తెచ్చేది.

పవిత్ర నడుమువంచి పనిచేసి, వంటగది సర్దుట, ఇల్లంతా శుభ్రపరచి బట్టలు ఉతికి పెట్టేది. మిస్నీ ఉత్తరాలు తెచ్చిపెట్టుట, డాక్టర్ల విజిట్‌కొరకు వెంటబెట్టుకొని తీసికొని మందులు కొనిపెట్టి జాగ్రత్తగా యిల్లు చేర్చేది.

రీటాకు ప్రభువు ప్రేమతో దయతో సేవ చేయగల స్నేహితులంతా ఆత్మీయ ఫలాలు ఆత్మీయ వరాలు నింపబడిన దేవుని ప్రతినిధులుగా గ్రహించి వాక్యాధారంగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము. ఆకలిగొన్న వారికి ఆహారమిచ్చి, ప్రతిఫలమాసించని సేవగణనీయమైనదిగా గ్రహించి దేవునిని స్తుతించింది.

## 3 వ భాగము

**సామెతలు 28:14 నిత్యము భయముకల్గి ప్రవర్తించు వాడు ధన్యుడు. హృదయమును కఠిన పరుచుకొనువాడు కీడులో పడును.**

కీర్తనలు 37:5 మరొక తల్లి దీన గాథ. కుటుంబ జీవితం ప్రతి వ్యక్తికి ఒక అపురూప సన్నిధి. భర్త యిల్లు విడిచిపోయిన స్థితిలో తండ్రి ఆలనా పాలన లేక తన కుమారుడు మత్తు మందుకు బానిసై స్కూలులో బహిష్కరింపబడి గూడు విడచిన పక్షివలె, తెగిన గాలిపటము వలె దేశదిమ్మరైన కుమారుని కొరకు కన్నీటితో దేవుని పాదాలు ఆశ్రయించింది విజయమ్మ.

ఏదూర ప్రాంతంలోనైన బ్రతికి ఉన్నాడన్న గుర్తుకోసం ఒక్క ఉత్తరమైనా దొరుకుతుందనే పిచ్చి భ్రమతో పోస్టు కొరకు కనిపెట్టేది.

ఫోను రింగయితే ఉలిక్కిపడేది. ఎవరు తలుపు తట్టినా తన బిడ్డడే అని ఆశించేది. హృదయకాఠిన్యతతో కీడులోపడిన కుమారునికై ఏడ్చేది. గతంలో సంపూర్ణ కుటుంబంగా భర్త బాబుతో కుటుంబ ప్రార్థన చేసికొనేవారు. సండేస్కూలు, సంఘ కార్యక్రమాల్లో క్రమంగా హాజరయ్యే వాళ్ళు.

అనుకోని రీతిగా భర్త ఉద్యోగంలో ఎవరో మోసం చేసి ఆ నేరాన్ని తనభర్తపై మోపగా, అవమానం భరించలేక యిల్లు, ఊరు వదలి దూరమయ్యాడు. చేసేది లేక విజయమ్మ పొట్టగడవడం కోసం కొందరి యిళ్ళల్లో పనిచేస్తూ ప్రార్థనలో జీవించసాగింది.

దైవ ధ్యానం ఆమె కిష్టంగా ఉండేది. వివిధ మాసపత్రికల్లో వాక్య వివరణ చాల శ్రద్ధతో ధ్యానించేది. ఒక భక్తిగల సంస్థవారు మీ అవసరతలకై ప్రార్థన చేయుటకు సిద్ధంగా ఉన్నాము. మీ విన్నపాలు తెలియజేయండి, అంటూ ఫోను అడ్రసు వివరంగా వ్రాసారు.

గైడ్‌పోస్టు ప్రార్థనా వీరులలో ఒకామె ఎంతో భారంతో ప్రార్థించి, ఫోనులో "అమ్మా విజయమ్మా, మీ కుమారుడు త్వరలో మీ చెంతకువస్తాడు, నిరీక్షణతో ఉండండి. కన్నీటి ప్రార్థనలకు జవాబిచ్చే దేవుడు మన ప్రభువు" అన్నారు.

విజయమ్మ ఏకీభవించి ప్రార్థించిన ప్రార్థనాంతరము ఏదో తెలియని నెమ్మది శాంతి హృదయాన్ని నింపింది. అది 2004 డిసెంబరు 31 తేదీ నా బాబు దేవుని చేతిలో ఉన్నాడు అని నమ్మింది. అది డిసెంబరు 31 వ తేదీ 2005 లో మరలా ప్రార్థించింది. డిసెంబరు 31 వ తేదీ ఫోను మ్రోగింది.

క్రొత్తసంవత్సర ప్రార్థనలకై స్నేహితురాలి పిలుపుగా భావించింది. కాని అది తన కుమారుని స్వరం. “అమ్మా, నేనే మాట్లాడుతున్నాను. ఎలా ఉన్నావమ్మా? నేను మూడు సుదీర్ఘ సంవత్సరాలు నిన్ను దుఃఖ సాగరంలో ముంచి బాధించాను. దయతో మన్నించు. అమ్మా, నీ ప్రేమను నీ ఒంటరి బాధను గ్రహించలేదు. పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నాను. క్రొత్త సంవత్సరంలో క్రొత్త జీవితంతో నీ పాదాలపై పడి క్షమాపణ అడగాలని వస్తున్నానమ్మా” నాన్న లేక, నేను దూరమైన యింట్లో ఒంటరిగా ఎలా బ్రతికావమ్మా? నీ ప్రార్థనల వల్ల దేవుడే నన్ను రక్షించారు. గత సంవత్సరం సరిగా డిసెండరు 31తేదీ బెంచీపై పార్కులో కూర్చుని క్రొత్త సంవత్సరంలో అమ్మ ఏంచేస్తుందో అని ఆలోచించసాగాను. ఎదురుగా ఒక కాగితం దుమ్ములో ఎగురుతూ వచ్చింది.

“ఈ లోకంలో శ్రమలు, కష్టాలు అనుభవించక పోతే, ఆ బాధల బరువులన్నీ ఆశీర్వాదాలుగా ఎలా మారగలవు? దేవుని కృపలో ప్రతిదినము ఆశీర్వదించబడిన దినంగా గ్రహించి ఆనందంగా ఎలా ఉండగలవు? ఆలోచించు.” ఈ మాటలు నాకు సూటీగా హృదయంలో నాటుకున్నాయి. చిన్నతనంలో క్రిస్మస్ పండుగ, క్రొత్తసంవత్సర వేడుకలు, నీవు చేసిన కుటుంబప్రార్థనలు, అందరం కలిసి పాడిన పాటలు అన్ని గుర్తుకు వచ్చాయి “నీవు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును? లెక్కించలేని ఉపకారాలు చేసినందుకు నా రక్షణ పాత్ర నీ కర్పించనా? ఎన్ని తలచినా ఏది అడిగినా జరిగేది నీ చిత్తమే? ప్రేమా యేసుని ప్రేమా ఎవ్వరు కొలువలేనిది. ఇలా పాటలన్నీ ఏడుస్తూ గట్టిగా పాడసాగాను. నన్ను తాకిన ఆ చిన్న కాగితాన్ని గుండెల్లో దాచుకున్నాను. నా చింపిరి బట్టలు, నా దీన స్థితి చూచి, ఆరాధనకు డిసెంబరు 31 వెళ్తున్న పాస్టరు జేమ్స్ గారు నన్ను పలుకరించగా, అనాధనని చెప్పాను. నా గత చరిత్ర చెప్పగానే ఎంతో జాలిపడ్డారు. వెంటనే చర్చికి తీసికొని వెళ్ళారు. ఆ చర్చిలో ఆరాధనలో పాల్గొన్నాను. వారంతా క్రీస్తు ప్రేమగలవారే నన్ను ప్రేమతో ఆదరించి, ఆ చర్చి ఆవరణంలో పునరావాస స్థలంలో నాలాంటివారిని తిరిగి పునరుజ్జీవాన్ని కల్గించే హాస్టలులో చేర్చారు. సంఘమంతా ఖర్చులు భరించి నన్ను ప్రేమించి ప్రేమతో దయతో సేవ చేసారు. ఆత్మీయ వరాలు ఫలాలు వీరిలో ఉన్నాయి.

“అమ్మా, నేను నిన్ను చేరాక, ఇద్దరము కలిసి దేవుని సేవలో పాల్గొందాము.” విజయమ్మ కన్నీటితో దేవుని స్తుతించింది.  కొన్ని గంటల తర్వాత కుమారుని





రాకతో క్రొత్త సంవత్సరం క్రొత్త దీవెనలిచ్చిన దేవుని స్తుతించారు. కుమారుని మార్చిన కాగితాన్ని చూడగా గైడ్‌పోస్టు (Guide post) వారు గత సంవత్సరము ఫోనులో ప్రార్థించిన వారి అడ్రస్ ఉంది. యాదృచ్ఛికం! దేవుని కార్యాలెంత ఆశ్చర్యములు కదా! విజయమ్మ స్తుతించి కృత్ఞతతో విజ్ఞాపన చేసినవిధంగా, జేమ్సు గారు, ఫోన్‌లో గైడ్‌పోస్టు  సంస్థ ప్రార్థనా వీరులు. వీరిలో ఆత్మ వరాలు ఫలాలు తాజాగా ఫలించినవే. అవే ప్రేమ, దయ సేవ.

క్రొత్త సంవత్సర ఆరాధనలో పాస్టరు గారిచ్చిన సందేశంలో కనుగొని క్రీస్తు ప్రతి ప్రార్థన ఆలకించువాడు. లియోనార్డ్ అనే భక్తుడు కొన్ని భావాలిచ్చారు.

1. ప్రపంచమెంత బరువుంటుందో చెప్పగలరు.
2. పరలోక పట్టణపు కొలత చెప్పగలరు.
3. నక్షత్రముల సంఖ్యను లెక్కించగలరు.
4. మెరుపు వేగాన్ని గణనచేయగలరు.
5. సూర్యోదయాన్ని ఆస్తమయాన్ని చెప్పగలరు.

కాని ప్రార్థనకున్న అపారమైన శక్తిని ఎంచలేము. అనంతమైన శక్తి ప్రార్థనకే ఉంది. ఎందువల్లననగా దానివెనుక దేవుని హస్తముంది.

ప్రార్థన అధిక ప్రభావముగలది. ఎందుకనగా ప్రార్థనలకు జవాబివ్వగల బాధ్యత గల నిబంధన కేవలము దేవుని పనే గనుక.

ఒక ఉదాహరణ మీకు చెప్పాలి అని పాస్టరు గారు ప్రసంగంలో ఒక దూది వ్యాపారి పరిశ్రమ ప్రకటన వ్రాసి ఉంది.

“నీవు పనిచేస్తున్నప్పుడు దారాలు చిక్కుపడితే ఫోర్‌మెన్ అనే మేస్త్రీని ఆశ్రయించు.

ఒక క్రొత్తవ్యక్తి పనిలో చేరాడు. పని చేతకానందున దారాలు తీవ్రంగ ముడిపడ్డాయి. చాల ఆలస్యంగా మేస్త్రీని చేరాడు.

“ప్రకటన చూచావు కదా! ఎందుకంత ఆలస్యంగా వచ్చావు?” మేస్త్రీ ప్రశ్నించాడు. “నా శాయశక్తులా ప్రయత్నించి చూచాను” అన్నాడు క్రొత్త పనివాడు.

“నీవు నీవుగా ప్రయత్నించడం కాదు ఆరంభంలోనే నన్ను చేరాలి” మేస్త్రీ హెచ్చరించాడు. అదే దేవుడు నిన్ను నన్ను కోరే అనుభవం. ఆరంభం లోనే దేవుని ఆశ్రయించి సహాయం కోరుకుంటే ఫలితాలు సకాలములో అందుతాయి, సమస్యలు తీరిపోతాయి.

ఆలస్యం చేసేకొలది చిక్కులెక్కువై అసహాయులమయ్యే ప్రమాదాలు ఎదుర్కొంటాము అందుకే ప్రార్థించాలి. దీనత్వంతో ప్రార్థించాలి. ఆనీ పర్వతారోహణ పద్ధతులు నేర్పు నేర్పరి. ఆనీ ఆధ్వర్యాన సునీ నేర్చుకుంటుంది. ఇద్దరూ పర్వతం ఎక్కసాగారు. ఈదురుగాలి ఎక్కువైంది. చాల ఎత్తులో నుండి సునీ ప్రకృతి అందాల్ని చూస్తూ మైమరచింది. గాలి తీవ్రత ఎక్కువై జారిపోయి పడిపోసాగింది. ఆనీ అందుకోవాలని ప్రయత్నించి విఫలురాలై "సునీ, నిలబడక మోకరించు. మోకాళ్ళపై నీకు పట్టుదొరుకుతుంది. మోకాళ్ళ మీద నీకు క్షేమము" అని ఆనీ అరిచింది.

నిజమే మన జీవితంలో రక్షించబడాలంటే మోకరించి ప్రార్థించేపట్టు క్షేమాన్నిస్తుంది. ఎలా ప్రార్థించాలి? అనే ప్రశ్నకు చేయి చేయి పట్టుకో ఆకాశంపైపు చూస్తూ నేలమీద సాగిలపడితే మంచిది అన్నారు. నిలిబడి చేస్తే మంచిది అన్నారు. వీరి మాటలు విన్న టెలిఫోన్ పనివాడు స్థంబమెక్కి 40 అడుగుల ఎత్తులో తల్లక్రిందులుగా నిల్చి తీగల్ని సవరిస్తూ ప్రార్థించే భంగిమ శ్రేష్ఠమన్నాడు.

వీటిని బట్టి ప్రార్థించే భంగిమ కన్నా ప్రార్థించే భావం, హృదయస్థితి పట్టుదలతో ప్రార్థించుట గొప్ప దీవెననిస్తుంది.

కష్టాలనే ప్రమాదాలత్రాడు చివర అందుకొని సంరక్షించడానికి దేవుడు ఎల్లప్పుడూ నిలిచే ఉంటాడు. టోనీని మంచి మార్గంలో నడిపించిన జూలీ, రీటాను ఆదరించి సంరక్షించిన స్నేహితురాలు మరియ మరియు స్నేహబృందము, విజయమ్మ కుమారుడిని ఆదరించి బాగుచేసిన గైడ్ పోస్టు ప్రార్థనా వీరులు, ఆధ్యాత్మికంగా ప్రార్థనా ఆవస్యకత తెల్పి ఆత్మీయ జీవితాన్ని ఉజ్జీవపరిచిన పాస్టరు గారు వీరంతా ఆత్మీయ ఫలాలు తాజాగా ఫలిస్తున్నవారే. నీటి గట్టున నాటబడిన చెట్లుగా ఏటేటా పన్నెండు కాపులు ప్రేమ, దయ, సేవ పండ్లను పండిస్తున్నారు.

చదువరీ, నీవెట్టి ఫలాలు ఫలిస్తున్నావు? నీ ఫలాలు తాజాగా ఉన్నాయా? ఫలించే ! చెట్టుగా ఉండాలని ప్రార్థించు ఆమెన్.



# జలములు నీపై పొర్లి పారవు

నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును. నదులలోబడి వెళ్ళునప్పుడు అవి నీమీద పొర్లిపారవు. యెషయా 43:2

## దేవుని వాగ్ధానాలు నమ్ముట క్రైస్తవునికి ఆవశ్యకత.

కీర్తనలు 37:5 నీవు ఆయనను నమ్ముకొనుము.

నమ్మిక విశ్వాసానికి ఊపిరిలాంటిది. విశ్వాసము మనస్సుకు సంబంధించింది. నమ్మిక హృదయభాష. నమ్మికకు దృష్టి ఉంది. అనుభూతులున్నాయి. ఎన్ని ఆలస్యాలయిన కష్టాలు, ఆటంకాలు వచ్చిపడినా, నిరాదరణలు ఎదురైనా, పరిస్థితులు ప్రతికూలమైనా, మార్గం అర్థంకాక పోయినా, నా దేవునిలో నిరీక్షణతో నిలిస్తే, మబ్బు విడిపోయి నిత్యప్రకాశం నెలకొంటుంది.

అమెరికాలో సౌత్ కారోలీనాలో ఒక ప్రాంతముంది. ఆ ప్రాంతంలో యిద్దరు బాలురు చిన్నబోటులో సముద్రంలో షికారుకెళ్ళి మాయమయ్యారు.

ఒక వారం గడిచింది, అంతుతెలీలేదు. సముద్రపు ఒడ్డున యిళ్ళు అద్దెకు దొరుకుతాయి. ఆ పిల్లల అభిరుచి మేరకు సముద్రతీరాన కొంతకాలము సర్దాగా నివసిస్తూ రోజూ ఈతకొట్టి ఆటలాడాలని సర్దాగా వెళ్ళిన బిడ్డలు తిరిగి రానందున తల్లి హృదయ విదారకంగా విలపించసాగింది. సముద్రప్రాంత జీవనం వారికి క్రొత్తకాదు రెండు కుటుంబాల్లో యిద్దరు బాలురు ట్రోయ్ 15సం॥ జోష్ 15సం॥ ఒకే వయస్సు వారైనందున ఆడుతూ సముద్రంలో యీతకొడ్తూ పెద్దఅలల తాకిడికి కనుమరుగై వారము గడిచింది. వారి తల్లి దండ్రుల వేదన వర్ణనాతీతం.

ట్రోయ్ తల్లి రూత్, భర్త జ్యూయల్ తమ బిడ్డకోసం రోజూ భారంతో ప్రార్థిస్తూ నిరీక్షణ కోల్పోక వాక్యాను సారంగా విశ్వాసంతో జలములలో దాటినా తోడుగా ఉంటానని ఎందుకు చెప్పారు? నా కోసమే అని కనిపెట్టసాగింది. ఆమె మొదటి భర్త వ్యసనాలకు గురై భార్య భక్తి జీవితం నచ్చక విడాకులు

తీసికోగా, అదే సంఘంలో ప్రార్థనాత్మగల జ్యూయల్ ఒంటరిగా పసిబాలుడుగా నున్న ట్రోయ్ పరిస్థితి, రూతు భక్తి జీవితాన్ని మెచ్చి ఆమెను పెండ్లాడాడు. యిద్దరూ దైవసేవలో చురుగ్గా ఉంటున్నారు. ఈశోధన వీరిని కలవర పర్చింది. తల్లిరూత్ మొదటిభర్తకు పుట్టిన కుమారుడు గనుక అతనికి కూడా ఫోను చేసింది తల్లి.

సముద్ర భూగర్భాన్ని ఛేదించి రాగల పర్యవేక్షణా బృందం, రోజూ గాలిస్తూ శవాలైనా దొరుకుతాయోమోనని శ్రద్ధ కల్గి కనిపెట్టసాగారు. సముద్ర గార్డులు, ఒక రోజు నాచుతో కప్పబడిన బోటు దొరికిందని తెచ్చారు. అది వారి బిడ్డలుపయోగించిన బోటు కాదు. సముద్రము పైనుండి హెలికాప్టర్లు వాటిపని చేస్తున్నాయి.

పాస్టరు జీమ్, ఇద్దరి బాలుర తల్లిదండ్రులను ఆదరించి ఓదార్చి దైవ వాక్యంతో నిబ్బరంగా ఉండేవిధంగా శ్రద్ధతీసుకుంటూ చివరకు చనిపోయి వుంటారనే నమ్మకంతో జ్ఞాపకార్ధ కూటము ఏర్పాటుచేయదలచారు.

రెండవ, బాలుడైన జోష్, అంకుల్ గారైన రిక్ చాల దూరంనుండి పరామర్శించడానికై వచ్చి, పరిశోధనలో ఏకీభవించి శ్రమపడసాగాడు. రెండవ బాలుని తల్లి రీనా. ఒక రోజు రీనా ప్రార్థనలో “ప్రభూ నా బిడ్డనైతే నేను రోజూ దూరంచేసి కుంటాను. అయితే జోష్ నీ కౌగిలిలో సదాకాలము జీవిస్తాడు. నీ భద్రతలో ఉన్నాడని నమ్ముతున్నాను. నాకు తగిన ఆదరణ అందించండి.” అని దీనంగా రోదించింది.

యోనా కథ గుర్తుకు వచ్చింది. యోనా కథలో ఓయీ నిద్రబోతా నీ దేవుని ప్రార్థించు. నేను ఉపద్రవములో మొర్రపెట్టగా యెహోవా నాకు ప్రత్యుత్తరమిచ్చెను. పాతాళ గర్భమునుండి కేకలు వేయగా చేసిన ప్రార్ధన అంగీకరించిన యెహోవా యొద్ద మాత్రమే రక్షణ లభిస్తుంది. ఆ మత్స్యమునకు ఆజ్ఞయివ్వగా అది లోబడింది. యోనా 1:6, యోనా 2:2,9, ఇంకనూ నిరీక్షణ ఉంచాలన్న ఆశాభావంతో ట్రోయ్ తల్లి రూత్ యిలా ప్రార్థించింది.

“ప్రభూ, నీవు నేర్పిన పాఠాలను బట్టి నీవు నా బిడ్డను సంరక్షిస్తున్నావని నమ్మితున్నాను. నాకన్న నీవు ప్రేమించే దేవుడవు. ఎలా రక్షిస్తావో నాకు తెలియదు. నా ఒంటరి జీవితంలో ఒక్క బాబుకూడా లేకుండా బ్రతుకలేను. నీ ప్రేమ నేను నమ్మేలా నిరీక్షణతో యింకా బాబును నాకందిస్తారనే విశ్వాసంతో ఉంటున్నాను. అవిశ్వాసం రాకుండా సహాయము చేయండి” అంటూ రోధించింది. జోష్ అంకుల్ రిక్ వెళ్ళి పోతూ నిరాశతో వీడ్కోలు చెప్పే సమయములో రూత్ మాజీ భర్త





మార్క్, బాబూ ట్రోయ్, బాబూ జోష్ అంటూ అరుస్తున్న అరుపులు రిక్‌తో పాటు చాలమందివిన్నారు. రూత్ ఉన్న పాటున పరుగెత్తసాగింది. చివరకు మార్క్‌ను చేరింది.

“రూత్, నేను నీకు దూరమయినా, ట్రోయ్ నా బిడ్డ, పసివాడు ఏ పాపం తెలియనివాడు. వాడులేని బెంగతో సతమతమయిపోతూ నీ ఫోను విని పరుగెత్తాను. ఎన్నడూ ప్రార్థించని నేను నిన్ను ఎంతో బాధించాను. నీ భక్తిని కించపరిచాను. ఎందుకో కన్నీటితో బాబు రక్షణకై ప్రార్థించి, ఇప్పుడే యీ ప్రాంతం చేరాను. ఎందుకో సన్నని స్వరం నా సెల్‌ఫోనులో వినబడింది.

13 మైళ్ళదూరంలో గార్డులు పరిశీలిస్తున్న ప్రాంతంలో యిద్దరూ ట్రోయ్ జోష్‌లు సజీవంగా క్షేమంగా ఉన్నారు. చాల నీర్సంగా ఉన్నట్లు తెలిసింది.

రూత్ మాజీ భర్త మార్క్ “నీ దేవుడు గొప్పవాడు. ప్రార్ధనలు విని జవాబిచ్చు సజీవుడు. ట్రోయ్ సజీవుడుగా నుంచిన దేవుడు నన్ను నా బలహీనతలనుండి తప్పక రక్షిస్తారు” అని రూతు విశ్వాసాన్ని అభినందించాడు.

అడవిలో మంటలు వ్యాపించిన రీతిగా బాలురిద్దరూ వారంపైగా నీటిలో మాయమై సజీవంగా ఉన్నారన్న వార్త చుట్టు ప్రక్కల వారికి సంఘస్తులకు బంధువులకు అంతా చేరింది.

రిక్ ఆశ్చర్యంతో ప్రయాణము ఆపి వెనుతిరిగాడు. ఆ తరువాత రోజు ఆదివారం రెండు కుటుంబాలు తప్పిపోయి దొరికిన బిడ్డల అద్భుతమైన రక్షణానుభవం వైభవంగా కృతజ్ఞతారాధనగా మారింది. అనేక మంది క్రీస్తు చేసిన అద్భుతాన్ని చూచి దేవుని ఘనపరిచి ఆరాధించారు. అందరూ యెహోవాను గానం చేసెదము ఏకముగా, ఇశ్రాయేలీయులంతా ఎంతో సురక్షితముగా సముద్రము మద్యను, ఆరిన నేలను నడిచిరి అనే అర్ధమునిచ్చే పాటపాడారు. టోయ్ సాక్ష్యం చెప్పాడు.

“ఇది కేవలము దేవుడు చేసిన అద్భుతము. సండేస్కూలులో విన్న బైబిలు కథలు జ్ఞాపకమొచ్చాయి.

1. పేతురు నీళ్ళపై నడచుట
2. యోనా 3 రోజులు తర్వాత చేపద్వారా రక్షింపబడుట.
3. ఇశ్రాయేలీయులు మోషే చెప్పినట్లు ఊరకుండి దేవుని రక్షణ చూడండి. అంటూ ఆరిన నేలను అద్భుతంగా నడచుట యివన్నీ కలబోసి నాలో వింత నిరీక్షణ కల్గించి పాటలు పాడుతూ, ప్రార్థిస్తూ జెల్లీ చేపలు తింటూ వర్షం నీరుత్రాగుతూ ఆశావాదంలో ఉన్న నన్ను ప్రభువే బ్రతికించారు. నా జీవితం దేవుని సేవకే అంకితం. సెమినెరీ చదివి అనేకులకు సాక్షిగా జీవించడానికి నిర్ణయించుకున్నాను. దేవునికి స్తోత్రం అన్నాడు. హల్లెలూయా

అందరూ కలసి చెప్పారు.
జోష్ పాటపాడాడు.
కెరటాలు ఎగిరెగిరి పడుతున్నాయి.
పొగమంచు కమ్ముకొస్తుంది.
ఆకాశంలో వెలుగు హరించుకుపోయింది.
ఒక్కడినీ ఏమి చేయలేను.
యేసుతో కలిసి నేను చేయగలను
నా జీవిత నావను చెలరేగే సంద్రంలో
నాకే నేను నడిపించలేను.
నా చెంతను ఉన్నారొకరు
నాతో కలిసి నడిపించేవాడు
ఇద్దరూ కలిస్తే నాకు తెలుసు
నావను తీరం చేర్చగల నేర్పు నా యేసుకే తెలుసు.
యేసుతో నేను కలిస్తే ఏదైనా చేయగలను.

అందరూ చప్పట్లు కొట్టారు. పాస్టరుగారు మంచి ప్రసంగాన్ని అందించగా అందరూ సజీవుడైన క్రీస్తుని ఆత్మలో ఆరాధించారు. పాస్టరు గారు లేచి యోబు 19:25. నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును.

**విమోచకుడు :-** యోబు కొన్ని వేల సంవత్సరాల క్రితము దేవుని ప్రేమించి, కనిపెట్టి, విశ్వాసంతో గొప్ప జవాబులు పొందాడు.

పౌలుకు విమోచకుని గూర్చి పూర్తి అవగాహన ఉంది. ఎఫెసి 1:7 పాపక్షమాపణ క్రీస్తు రక్షణచే విమోచింపబడుట విశ్వాసి ప్రథమలక్షణం.

**1. విమోచనా** 1 పేతురు 1:18 వెండి బంగారముతో విమోచింపబడలేదు గాని పవిత్ర రక్తముచే విమోచింప బడ్డామన్నారు. మన సమస్యలు, పరిస్థితులు, నిరాశలు, అపజయాలు వీటినుండి విమోచించేది క్రీస్తే.

మన స్వశక్తితో ఏమీ చేయలేము. ఎంతధనికులైన, ఏ స్థాయిలో ఉన్నా ఎంత విద్యావంతులైనా పాపములో జీవిస్తే నీ జీవితం వ్యర్ధం. తప్పక మనకు విమోచకుడు కావాలి.

**2. జీవించుట :-** ప్రతి క్రైస్తవుని దృఢవిశ్వాసం ఒక్కటే, జీవించుచున్న క్రీస్తును సేవిస్తున్నాము. యోహాను 20:1-18. ప్రకటన 1:18.

పునరుత్థాన శక్తి ఎరుగు నిమిత్తము అన్ని అనుభవాలను శూన్యముగా ఎంచుకోవడం, ఆధ్యాత్మికంగా భౌతికంగా ఖాళీ సమాధిని చరిత్ర సృష్టీకరించింది. మత్తయి 28:6.మార్కు 12:27.మార్కు 16:6. జీవించు అనేమాట నిన్న నేడు రేపు ఒకేరీతిగా ఉంటుంది. యుగయుగములకు జీవించు క్రీస్తు అని అర్ధము.





జీవించుచున్నాడు యేసుప్రభూ నా హృదయంలో ఉన్నాడు. కష్టములలో నాకు సహాయుడై నిత్యము జీవించును. నా విమోచకుడులో 'నా' అంటే స్వంతం అని స్వతంత్రించుకొనుట వ్యక్తిగతమైనది.

నా క్రీస్తు నా స్వంత రక్షకుడు అయినప్పుడు నా బాధలలో చింతలలో ఆతృతలలో జవాబురాని ఒంటరితనంలో వాక్యాలను ధ్యానిస్తే ఆదరణ. 1పేతురు 5:7 మీ కొరకు చింతిస్తున్నాడు మీ చింత యావత్తు ఆయనపై వేయాలి. నా చెంత నీవు చేరియుండగా ఏ చింతయైన నన్ను సోకునా? అని నన్ను ఎదిరించే సైతానును నా క్రీస్తుతో జయిస్తానని నమ్మాలి. యుద్ధము యెహోవాదే. శూరులు నాకెవ్వరూ లేరు. క్రీస్తే నా అండ అని నమ్మాలి. 1యోహాను 5:13 నిత్య జీవమున్నదని ఎరుగుదుము కదా! అపొ. 16:31 క్రీస్తునందు నమ్మిక యుంచితే రక్షింపబడుదుము అని పౌలు చెప్పారు.

ఎన్నో వాక్యాలు ప్రసంగాలు బైబిలు సత్యాలు తెలుసు. కానీ ఆత్మతో నింపబడి, స్థిరనిశ్చయత లేని వారిగా ఉండుట క్షేమముకాదు. నా క్రీస్తు నన్ను రక్షించిన రక్షకుడు అనగలవా? ఫలానా రోజున, ఫలానా సమయంలో
ఫలానా పరిస్థితులలో, ఫలానా వారి ప్రోత్సాహంతో, ఫలానా
ప్రసంగసమయం ద్వారా లేదా ఒంటరిగా పుస్తకం చదివే సమయంలో
ఫలానా వాక్యధ్యాన సమయంలో, లేదా ప్రార్ధనా సమయంలో ప్రభువు నన్ను
తన బిడ్డగా అంగీకరించారనిచెప్పగల నిశ్చయత ఉందా? నా దేవుడు
సజీవుడని, ఆత్మలరక్షకుడని నేను ఎరుగుదును అని సాక్ష్యమివ్వగల
ధైర్యముందా?
లోకస్తులు ప్రశ్నిస్తారు నీ రాజు ఎవరు?
క్రీస్తే నా రారాజు అని సజీవుడని చెప్పగలవా?
ఎంత బాగా క్రీస్తు తెలుసు? ఎంత సమయం క్రీస్తుకై వెచ్చించగలవు?
ఏదీ నీ సాక్ష్యము?
నీ త్యాగమేమి?
నీ ప్రేమ సేవ ఏది?

రోమా 8:16 ప్రభువుని గుండెల్లో నిలుపుకుంటే పరిశుద్ధాత్ముడు నీకు తోడుండి. తానే విజ్ఞాపన చేస్తూ సాక్ష్యమివ్వగలరు. ట్రోయ్ ఆపదలో రక్షింపబడి విలువైన సాక్ష్యమిచ్చిన రీతిగా ప్రతివ్యక్తికి జలములలో దాటునప్పుడు తోడుగా ఉండిన క్రీస్తు ఇమ్మానుయేలు. అందరికీ ప్రభువు హల్లెలూయా.

# ఓ స్త్రీ! సిద్ధిలో నూనె ఉన్నదా? లేదా?

క్రీస్తు పదిమంది కన్యకల సిద్ధపాటుగూర్చి విలువైన సందేశాన్నిచ్చారు. స్త్రీలు పరిచర్య ద్వారా సిద్ధపడాలని హెచ్చరిస్తున్నారు.మత్తయి 25:14. కొత్త నిబంధనలో స్త్రీ అనగా హెబ్రీ భాషలో సాటియైన సహాయము అని అర్థము. 1 పేతురు 3:7.ఆది.2:18, 1:18,

పాతనిబంధనలో కలిసి పనిచేయుట సహకరించుట, శ్రమించుట అని అర్థము స్త్రీ తలాంతులు గుర్తించబడి ప్రోత్సహించడాలి. 7 పద్ధతులలో సిద్ధపాటు

1. **ప్రార్థన పరిచర్య :** విజ్ఞాపన ద్వారా ఉపవాసం ద్వారా పరిచర్య చేయసంసిద్ధంగా ఉండాలి. సంఘానికి ఊపిరి ప్రార్థన. హన్నా, ఎస్తేరు, మరియ, ఎలిజబెతు, అన్నా, యునీకే యోకేబెదు యూదురాలైన దాసి, వీరంతా ప్రార్థన పరులే యిర్మియా 9:17,20 రోదనము చేయు స్త్రీలుకావాలన్నాడు.

   విలాప.2:18 కన్నీరు కార్చాలన్నారు.

   యెషయా 58:4 కంఠత ధ్వని వినబడాలన్నారు. ప్రార్థన గొప్ప పరిచర్య శ్రేష్టమైన పరిచర్య ఎవరూ ఆహ్వానించనవలిసిన అవసరతలేకుండా పూనుకొని దాని ప్రాముఖ్యత గ్రహించి సిద్ధపడాలి.

2. **ఉపచార పరిచర్య :**

   లూకా 8:1-3 అందరు కలిసి పరిచర్యచేయడము.

   అ.కా. 9:36 దోర్కా పరిచర్య సాక్ష్యము చాలా గొప్పది.

   మార్కు 15:41 గలలియ స్త్రీలు, యెరుషలేము స్త్రీలు కలిసి సేవ చేసారు.

3. **సువార్త సేవ, మిషనెరీపరిచర్య**

   ఎ. వ్యక్తి గతంగా చేయుసేవ

   బి. సామూహికంగా కలిసి చేయు సేవ





మిర్యాము, దెబోరా, హుల్దా ఉత్తేజకరమైన సేవచేసారు.

సంఘాలను సమాజాలను ఉజ్జీవింపజేసారు.

4. **ద్రవ్యసేవ (ఆర్థికసేవ) పేదవిధవరాలు సేవ**

   లూదియా హృదయాన్ని తెరిచి భక్తులకు పరిచర్య చేసి ఫిలిప్పీ సంఘమేర్పరచింది.

   రాహాబు వేగులవారికి పరిచర్య, మరియ మార్త పరిచర్య ఆతిథ్యము ద్వారా విలువ కల్గింది ఆలోచించు. కొంత వెచ్చించగలవా ? వెళ్ళెదవా లేక పంపెదవా? ఆయుధాలు కాపలా కాయువారు యుద్ధం చేయువారికి ఒకే జీతం. సేవ చేయడానికి డబ్బులిచ్చి సహకారం చేయడం విలువైన సేవ. ఆనందించి వెళ్ళే వారు స్వార్థపరులుకాక నిస్వార్థ సేవ చేసేవారు ఉత్తములు.

5. **గృహ కేంద్రిత పరిచర్య**

   తెగువగల స్త్రీలు కావాలి (గృహకేంద్రిత పరిచర్య)

   యోహాను తల్లి మరియ, లూదియ, (ప్రిస్కిల్ల, సుంపా, అప్పియ, యిల్లు గుడిగా మార్చారు. నీ యిల్లే ఒక చిన్న సంఘము. ఆ సంఘము ఒక పెద్ద కుటుంబము అవసరతలో ఉన్నవారికి మాట సహాయం, సహకారం అందించాలి.

## బోధన, ప్రబోధన ప్రవచన పరిచర్య

**PREACHING, TEACHING & PROPHETC' MINISTRY**

హెబ్రీ సాంప్రదాయంలో తల్లులే మంచి బోధకులు.సామెతలు 31:1 అతని తల్లి అతనికి ఉపదేశించిన దేవోక్తి లేమూయేలు అని వ్రాసివుంది.స్త్రీకి యిల్లే సాగుభూమి. Home is a mission field. కీర్తనలు 68:4 ప్రకటించు స్త్రీలు గొప్ప సైన్యముగా నున్నారు.

స్త్రీలు ప్రకటించాలంటే వేదికలు, సంఘ సమావేశాలు, సమాజ కూడికలే అవసరత లేదు. మొదట గృహంలో యిరుగు పొరుగు వారికి అనగా ఇంటికి వచ్చేవారితో దేవుని ప్రేమను గురించి సాక్ష్యమివ్వాలి. శుభవార్త ప్రకటనలో సాటిలేని జత సేవకురాలు ప్రిస్కిల్ల.

1. **లూదియ :** దేవునికి ప్రథమస్థానమిచ్చిన ఓ వ్యాపారస్తురాలు.
2. **దోర్కా :** దేవుణ్ణి ప్రేమించిన స్త్రీ.

3. **సమరయ స్త్రీ :** యేసుకు అవును అని చెప్పిన స్త్రీ.
4. **బేతనియ మరియ :** విశిష్టమైన దాన్ని ఎక్కున్నుకున్న దూరదృష్టి గల స్త్రీ
5. **మార్త :** దిగువ స్థాయి చెందిన విషయాలకు ప్రాధాన్యత నిచ్చిననూ క్రీస్తుకు పరిచర్య చేసింది.
6. **విధవరాలు :** డబ్బు విలువతెలిసిన స్త్రీ.
7. **అన్న :** భగ్న హృదయంలో పతనంకాని స్త్రీ.
8. **యూదురాలైన దాసి :** దేవుని గూర్చి మాట్లాడిన బాలిక.
9. **షూనేమీయురాలు :** సృజనాత్మక ఆలోచనా పరురాలు, ప్రవక్తకు ఆతిద్యమిచ్చిన స్త్రీ.
10. **దెబోరా :** విశ్వాసంతో కష్టించి సహకరించి ప్రోత్సహించిన నాయకురాలు.
11. **హుల్దా :** దైవ విరుద్ధమైన వారిని దేవుని వైపు మళ్ళించడంలో సాయపడ్డ స్త్రీ.
12. **మగ్దలేని మరియ :** క్రీస్తును వెంబడించడంలో నాయకత్వం వహించిన స్త్రీ.
13. **మరియ :** ఆమె గృహం దైవ గృహంగా వర్ధిల్లింది.
14. **ఫీబె :** ఒంటరిగా నుండి పౌలు సేవకు సహకరించింది.
15. **లోయి, యునీకె :** దైవ వాక్యశక్తి నెరిగిన స్త్రీలు వీరంతా సైన్యంగా వారి తలాంతులు దేవునిసేవకై వాడారు. తలాంతులు ప్రజ్వరిల్లి చేయుట ఆత్మవరాలు ఫలాలు గుర్తించి ఫలించుట, ఆదరించుట, హెచ్చరించుట, బలపర్చుట, కృంగినవార్ని లేవనెత్తుట. దేవుని పిలుపు ప్రత్యేకమైనది. శ్రేష్టమైనది, ప్రాముఖ్యమైనది. విలువైనది, సిద్దెలో నూనెతో సిద్దంగా ఉండు సిద్దపాటు ఏది?

## సిద్దెలలో నూనె ఉన్నదా? లేదా?

మత్తయి 25:1-4. మానవులలో రెండు రకాలైన వ్యక్తులున్నారు. బుద్ధిగలవారు. బుద్ధిగలవారి మధ్య ఉండి వారివలె నటించు బుద్ధిలేనివారు. విద్యావంతులు, సూక్ష్మ బుద్ధిగల ప్రపంచజ్ఞానము గల వ్యాపారస్తులలో రక్షణ భాగ్యానికై ఆసక్తి గలవారు కొద్దిమందే బుద్ధిమంతులు. వారు క్రీస్తు రాకడకై సిద్ధపడి నూనె ఉన్నవారు. క్రీస్తు సంబంధులు అన్ని సమయాల్లో యధార్ధముగా సిద్ధపాటుతో నుండగలరు.





1కొరింధి 3:19 లోక జ్ఞానము దేవుని దృష్టికి వెర్రితనమే.

1కొరింధి 1:26,27. జ్ఞానులును, ఘనులును గొప్ప వంశపువారు పిలువ బడలేదు గానీ దేవుడు వెర్రివారినే ఏర్పరచుకున్నారు. బుద్ధిగలవారు బుద్ధిలేనివారి తేడాలు

1. పోలికలు :-

   1. పదిమంది కన్యకలు అనేక విషయములలో ఒకే రీతిగా నున్నారు. అందరూ కన్యకలే, తెల్లవస్త్రాలు ధరించారు.
   2. అందరూ ధగధగలాడే వెండి దివ్వెలను పట్టుకున్నారు. వారి ధ్యేయం ఒక్కటే అది పెండ్లి కుమారుని కలిసికోవడం.
   3. నేటి నామకార్ధ క్రైస్తవుల పరిస్థితి యిట్లే ఉంది. భక్తి గలవారి వలె నుండి శక్తిని ఆశ్రయించని వారుగాను, నులి వెచ్చని స్థితిలో నుండుటయు ఒకే ఆలయము ఒకే కాపరివద్ద అవే సీట్లలో కూర్చుని ఒకే స్వరముతో ఒకే కీర్తన కలిసి పాడగలరు. ఆచారము పాటించగలరు.

ప్రకటన గ్రంథంలో చెప్పినట్లు జీవించుచున్నావని భ్రమిస్తున్నావేమో మృతుడవే. ఆ హెచ్చరిక మనకే. గొర్రెలు, మేకలు వేరుచేయు సమయం వస్తుంది. దేవుడు కన్యకలలో ఆ స్వరబేధాన్ని, హృదయ పరిస్థితిని, సిద్ధపాటులేని స్థితిని గుర్తించి తగిన తీర్పునిస్తారు. ప్రతి వ్యక్తి హృదయస్థితి ఆధ్యాత్మిక సిద్ధపాటు ఎట్లున్నది? పరిశుద్ధాత్మ వాన జల్లులా ఉన్నా, ఎవరి నైజతత్వాల సోమరితనపు అలవాట్లలో నిర్లక్షభావంతో ఉన్నారో, హృదయ రహస్యము ఎరిగిన క్రీస్తుకే తెలియును. క్రైస్తవులకు నిత్యత్వం గూర్చి తెలుసు, పాపక్షమాపణనిశ్చయత, క్రీస్తును వెదకుట, వెంబడించుట శాంతినిపొందుట, సంఘక్రమాలు, నియమాలు అన్నీ హృదయంలో భద్రంగా ఉంచగలరు కానీ, మాటలో సూచన మంచిదే. క్రియలో ఆచరణలోపమే. హృదయ స్పందనలేని ఆచారభక్తి కేవలము నూనెలోపమే సుమా! పాపమును తప్పించుకొని క్రీస్తును అనుక్షణము ప్రేమిస్తూ ఆయన సేవచేసి తరించేవారే నూనెగలవారు. వారు తిరుగు బాటుచేసి పరిశుద్ధాత్మను దుఃఖింప చేయని వారు. మరొకొందరు. యెషయా 63:10, అపో. 7:51 పరిశుద్ధాత్మను ఎదిరిస్తున్నారు. తిరుగుబాటు స్వభావం, పరిశుద్ధాత్మను నిర్లక్షము చేసే స్థితి నూనెలేని స్థితి. యోహాను 7:37 నూనెగలవారిలో ఆయన ఆత్మ ముద్రవలె నుండి నివసిస్తారు.

మనస్సు మైనము వంటిది పరిశుద్ధాత్ముడు ముద్ర క్రీస్తు రూపమే అచ్చు. ఎఫెసి 1:13 క్రీస్తునందు విశ్వాసముంచి వాగ్ధానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి.

క్రీస్తు నివసించడమేకాదు నూనె ఉంచుకొన్న బుద్ధిమంతులు క్రీస్తుతో ప్రత్యేక తర్ఫీదు పొందుతారు. అబ్బా, తండ్రీ అని అన్ని సమయాల్లో దేవుని పిలుస్తూ, దైవచిత్తాన్ని కోరుకొని సన్నిహితంగా మెలుగుతారు.

**2. కునికి నిద్రించుట (ఆత్మలో వెనుకబడిన స్థితి)**

2 పేతురు 3:9. ఆలస్యము చేస్తున్న క్రీస్తురాకడ కేవలము అందరూ నశించుట యిష్టములేకనే. దేవుడు దయాళుడు, కృపగలవాడు, కోపపడుటకు నిదానించువాడు. తన వారికిచ్చిన కృపలు పరీక్షించుటకై ఆలస్యము చేయు చున్నాడు. తోటమాలి మొక్కలను పెంచుటలో ఫలాలు ఆశించినట్లు మనలో అభివృద్ధి గమనిస్తూ పోషిస్తున్నాడు. శత్రువులను సహించుటకు ఆలస్యము చేయుచున్నాడు. గాయపర్చిన వార్ని క్షమించుటకు మన మాయన స్వరూపము లోనికి రావలెనని దీర్ఘశాంతము చూపుచున్నాడు. ఆత్మల కొరకైన కనికరము గల క్రీస్తు ఆలస్యం చేస్తున్నారు.

రాకడ సమయంలో అన్ని సంఘాలవారు గాఢనిద్రలో మునిగిపోతారు. నిజవిశ్వాసులు సహ నిద్రిస్తారు. రూపాంతర కొండమీద గెత్సెమనెలో శిష్యులు నిద్రించలేదా? పౌలు రోమీయులతో నిద్రలేచి మేల్కొనుటకు సమయమైనదని చెప్పాడు. క్రీస్తు తలుపు తట్టుచుండగా చెవి వినకున్నా, ఒకప్పుడు వేయిస్వరముల మధ్య క్రీస్తు స్వరం శక్తివంతంగా తీయగా వినిపించేది. కాని బద్ధకం వచ్చేసి, నా వస్త్రము తీసియున్నాను ఎట్లు ధరింతును? నా పాదములు కడుగుకొని యున్నా ఎట్లు మలినపరిచెదను అన్నట్లు దేవునికొరకు మరికొంత శ్రద్ధగా కనిపెట్టడం సిద్ధముగా నుండుట కష్టముగా భావించడమే ఆత్మలో చల్లారిన స్థితి కాగలదు. రాతినేలను పడిన విత్తనము కొంతకాలము ఫలించి వేరులేనందున ఎండినట్లు, నూనెలేనందున ఆలస్యం చేయగా తలుపు మూయబడెను. ఒకప్పుడు వాక్చాతుర్యముతో రక్షణా అనుభవంపట్ల అతిశయముతో ఆకర్షణీయమైన జీవితం జీవించి, త్వరలో ఆసక్తిలేక తపన కోల్పోయి నిరాసక్తులుగా నూనెలేని వారిగా నిలిచిపోవుస్థితి.

**3. పెండ్లి వస్త్రము ధరించుట.**

మార్కు 22:11 పెండ్లి వస్త్రము దేవుని నీతి. మన ఆత్మపై క్రీస్తు కప్పిన నీతి వస్త్రము పరలోక పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు మొదటి భాగము. మనమాస్థితిలో ఉండాలంటే మన స్థితి తెలిసికోవాలి. అపవిత్రత, మురికి గ్రహించి ఆ పరలోక వస్త్రము క్రీస్తు రక్తముతో ఉతుకబడిన వస్త్రమై యుండులాగున సిద్ధపడాలి. ఆ వస్త్రము





ప్రతిదినము ప్రతినిమిషము ఉతకబడాలి. ప్రతిదినము అపవిత్రత గమనించి, దిగంబరత్వము కప్పుకొను నీతి వస్త్రాన్ని అందుకోవాలి. రెండురకాల స్త్రీలు. సిద్ధపడిన స్త్రీలు, నిర్లక్షభావంగల స్త్రీలు మన బైబిలు గ్రంథములో వున్నారు.

1. ఎ) ఎస్తేరు : తన ప్రజల కొరకు ప్రాణాన్ని లెక్కచేయని ఒక రాణి.
   బి) యెజెబెలురాణి : దేవునితో చెలగాటం ఎవరి తరం కాదని మర్చిపోయిన స్త్రీ.
2. ఎ) హన్నా : ప్రార్థనలో విశ్వాసముంచిన స్త్రీ.
   బి) పెనిన్నా : అసూయతో ఓటమి పొందిన స్త్రీ.
3. ఎ) రూతు : నమ్మకస్తురాలిగానున్న స్త్రీ.
   బి) ఓర్పా : తప్పుడు నిర్ణయాలతో కనుమరుగైన స్త్రీ.
4. ఎ) శారా : గౌరవ ప్రదంగా లిఖింపబడ్డ ఓ రాణి.
   బి) లోతుభార్య : దైవకృపను చులకనగా భావించిన స్త్రీ.
5. ఎ) దెబోరా : విశ్వాసంతో ప్రోత్సహించే ఓ దేశనాయకురాలు.
   బి) దెలీలా : ఓ ఆధ్యాత్మిక నాయకుణ్ణి సర్వనాశనము చేసిన స్త్రీ
6. ఎ) నయోమి : ఇతరుల బాగు ఆశించిన ఓ విధవరాలు
   బి) హేరోదియ : ప్రతీకారంతో హింసకు పాల్పడి నైతికంగా దిగజారిన స్త్రీ.
7. ఎ) సలోమి : తనపిల్లల కోసం అతిశ్రేష్ఠమైన దాని అడగాలని ఆశించిన స్త్రీ.
   బి) సప్పీరా : సైతాను మాట విన్నందుకు చావువాత పడ్డస్త్రీ.

అందరూ స్త్రీలే, మంచి వాతావరణంలో జీవనం గలవారే. సరియైన సిద్ధపాటు అవగాహన గలవారు కొందరూ, బలహీనతలకు బలైన బుద్ధిహీనులు కొందరని గమనిస్తాము.

## మెళకువగా నుండుడి.

మత్తయి 25:10-13 బుద్ధిలేనివారు 1. సిద్ధముగా నున్నారు. 2. వస్త్రము ధరించారు. 3. దివ్వెను పట్టుకొన్నారు. 4. దివ్వెలో వత్తి వుంది. మండుతుంది కాని నూనెతో సిద్దంగా లేరు. ఆతృత వుంది. నూనె కొనాలనే ఆశ ఉంది. దేవుని ప్రేమ లోపంతో దేవుని బిడ్డలను దూషిస్తూ, 1గం॥ ప్రసంగాన్ని వినడానికి విసుగుదల గల్గి దైవకార్యాలపట్ల చల్లారిన స్థితిమాని మేల్కొనాలి.

కీర్తన 16:11 నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము గలదు. నీ కుడిచేతిలో నిత్యసుఖముగలవు అని దావీదు చెప్పినట్లు దేవుని వెంబడిస్తూ క్రీస్తు పరలోకంలో మనలనాహ్వానించు యోగ్యత పొందాలి.

పరలోకంలో యేసు "ఇదిగో నీవు నాకిచ్చిన బిడ్డలు వీరే. వీరి నిమిత్తమే మరణశ్రమలు పొంది తిరిగిలేచాను. నా తండ్రిచేత ఆశీర్వదించబడినవారలారా ఈ రాజ్యాన్ని స్వతంత్రించు కోండి" అని చెప్పగా ఆనందిస్తాము.

బుద్ధిలేనివారు ఆత్మలో వెనుక బడినవారు. వర్షాకాలమున ఏర్పడు మడుగులు కొంతకాలంలో ఎండిపోతాయి. ఇసుకపై కట్టిన గృహంవలె తుఫానుకు కూలిపోతారు. హృదయం కరిగిపోయినట్లు ప్రార్థన చేయవచ్చు. చందాలిచ్చి సంఘసేవ చేయవచ్చు. కాని సరియైన సమయంలో మెళకువగా లేకుండా కునికి నిద్రించగలరు.

భక్తిగల బుద్ధిమంతులు నిద్రపోయినను మేల్కొంటారు. పెండ్లి కుమారుని ఎదుర్కొనరండి అనే స్వరం వెంటనే వింటారు. బుద్ధిలేని వారికి ఆలస్యంగా కనువిప్పుకల్గి దీపాలు ఆరిపోతున్నాయి. ఎందుకంటే ముందుగా నూనెతో సిద్ధంగా లేకపోయామే అనే కనువిప్పు కల్గి ఆసక్తి కనపరుస్తారు. కొంతసేపు మిగిలిన కన్యకలతో కలిసి దీపాలు చేతిలో ఉంచుకొని ప్రకాశిస్తారు. కానీ లోపల నూనె లేనందున ఆరిపోతారు. నటించిన నమ్మకాలు, కృపా వేషధారణ భక్తి కల్గినట్లు చెప్పుకొనుటకు పనికిరావు లోకాశలు విడుచుటకిష్టంలేదు. దావీదులో నూనె ఉన్నందున ప్రకాశించి రాజుగా నిలిచాడు. సౌలురాజు నూనెకాపాడుకోలేదు. ఆరిపోయిన అంతం అనుభవించాడు. నూనెగలవారు నూతన హృదయం గలవారు. ఎవరి దీపములు సరిచేయబడి నూనెతో సిద్ధపడగోరినచో క్రీస్తునందు మీకు గల ప్రేమను ఆయన పట్ల, పరిశుద్ధుల పట్ల ప్రేమ, కల్గిమెళుకువ కల్గి దైవ సంబంధిత కార్యములలో జీవిస్తూ రానున్న మహిమ కొరకు కన్నులు తెరిచి కనిపెట్టాలి.

నూనెగలవారికి దొరుకు బహుమానము ఆయనతో పాటుప్రవేశం. క్రీస్తు వారిని అంగీకరిస్తారు. పరిశుద్ధులు క్రీస్తుతోకూడా వుంటారు. ఆయన నా కుడిపార్శ్వమున నున్నాడు నేను కదల్చబడను అని ధైర్యగా చెప్పగలరు.
యోహాను 1:13 దేవుని వలన పుట్టినవారే పెండ్లి వస్త్రము కలవారు.
ప్రకటన 19:7,8. తన్నుతాను సిద్ధపరచుకొన్నది.
1సమూయేలు 16:6,7. దేవుడు హృదయాన్ని లక్ష్యపెడతాడు.

భక్తిగలవారు పేదలై, తృణీకారం నొంది తరుచూ బాధపడతారు. కాని తీర్పు దినాన కిరీటంలోని రత్నములవలె రాజకుమారుల వలె ఉంటారు. దేవుని కృపకు అర్హత ఆయన దయయే.

క్రీస్తు తండ్రీ, నేనెక్కడ ఉందునో అక్కడ నీవు నాకు అనుగ్రహించిన వారు ఉందురు. అని పలుకగా బంగారు వీధులు, ముత్యపు గుమ్మాలు, తీయని పాటలు, సింహాసనాలు, ఖర్జూరపు మట్టలు, దేవదూతలున్నచోటికి పోయి నా విమోచకుడేడి? అని క్రీస్తును చూచి ఆయన ముఖం చూచి సీయోను కొండపై గొర్రెపిల్లతో పాటు నిలబడతారు.





తలుపు మూయబడుట

నోవాహు ఓడతలుపు 120 సంవత్సరములు తెరువబడిఉంది. క్రీస్తు హృదయమనే మన ద్వారాన్ని తట్టి పిలుస్తున్నారు. ప్రార్థించనివారు సిద్దెలలో నూనె లేనివారిగా నిలిస్తేనేను ఎరుగను అని తండ్రి యెదుట దూతల యెదుట అంటారు.

ఓ స్త్రీ సిద్దెలో నూనెతో సిద్ధముగా ఉన్నావా? నీ కోసం పరిచర్య ఎన్నో రీతులుగా సిద్ధపర్చిన పద్ధతులన్నీ తెలుసు. కానీ అనుసరించడానికి సమయము లేదా? మెళుకువగా ఉండి క్రీస్తు పరిచర్యలో నీవంతు చేయుటకు నీ సిద్దెలో నూనె ఉందా? అని గమనించుకో సేవ చేయడానికి ముందుకు సాగిపో.

ఓ స్త్రీ పరిచర్య అనే నూనెతో సిద్ధపడు.

1. విజ్ఞాపన ఉపవాసం పరిచర్య.
2. ఉపచార పరిచర్య
3. సువార్తసేవ, మిషనెరీ పరిచర్య.
4. ఆర్థిక సేవ.
5. గృహ కేంద్రిత పరిచర్య.
6. బోధన, ప్రబోధన, ప్రవచన పరిచర్య.
7. తలాంతులు ప్రజ్వరిల్లజేయుట.

వీటి ద్వారా పరిశుద్ధాత్మ నీతో నివసించి నిరంతరం నీతో ఆ నూనెను నిండుగా ఉంచి ఏ క్షణమైన ఆప్రభువు వస్తే ఎదుర్కొనగలవు. అన్ని కార్యక్రమాలు చేసేస్తున్నాను అనే భ్రమలో అలంకారముగా, దివ్వెలో నూనె లేని స్థితి గ్రహించక నిద్రపోయి మేల్కొనక పోతే, సోదరీ లే లెమ్ము తేజరిల్లుము. అదిగో అల్లదిగో ప్రభువు రాకడ కేక ఏ క్షణమో తెలియదు. మేలుకో. ప్రభువు నీతో ఉండుగాక. హల్లెలూయ.

# నీవు ద్వారములో ప్రవేశించు గొర్రెవేనా?

యోహాను 10:2 ద్వారమున లోపలికి వచ్చువాడు గొర్రెలకాపరి. ద్వారపాలకుడు ఆయనకు తలుపు తెరుస్తాడు. గొర్రెలు ఆయన స్వరం వింటాయి. తన సొంత గొర్రెలను పేరు పెట్టి పిలుస్తాడు. ముందుగా నడుస్తాడు.
యోహాను 10:7 గొర్రెలకు నేనే ద్వారాన్ని నా ద్వారా లోపలికి వస్తే వారికి పాపవిముక్తి, రక్షణ లభిస్తాయి.

యోహాను 10:10 దొంగ వచ్చే కారణము దొంగతనము, హత్య, నాశనము చేయడానికయితే క్రీస్తుమాత్రం “మీకు జీవం సమృద్ధిగా లభించాలని వచ్చాను” అన్నారు.
యోహాను 10:11 క్రీస్తు చెప్పిన మాట “నేను మంచి కాపరిని” అని అన్నారు. మంచి కాపరి గొర్రెలకోసం తన ప్రాణం ధారపోస్తాడు. జీతగాడు కాపరి కాడు.

క్రీస్తు చెప్పే విషయాలు సాధారణంగా సామాన్యులకు అర్ధంకావు. ద్వారము, కాపరి, జీతగాడు యివన్నీ ఎలా గ్రహించాలి? మన హృదయాలకు కప్పియుంచిన ముసుగు తొలగించుకొని పరిశుద్ధాత్ముని తైలాభిషేకము పొందితేనే ఆధ్యాత్మిక మర్మాలను అవగాహన చేసికోగలము. ప్రార్థన ద్వారా ఆధ్యాత్మిక నేత్రాలు తెరువబడునట్లు దేవుడు తన కృపనివ్వాలని యీ ధ్యానం. ఆధ్యాత్మిక సంచలనాన్ని కల్గించాలని ఆకాంక్ష.

## 1. దొంగ ఎవరు?

అ.కా. 10:5,10,13 ఇప్పుడు నీవు యొప్పేకు మనుష్యులను పంపి, పేతురు అను మారు పేరుగల సీమోనును పిలిపించుము. అతడు మిక్కిలి ఆకలిగొని భోజనము చేయగోరెను; ఇంటివారు సిద్ధము చేయుచుండగా అతడు పరవశుడై. అప్పుడు –పేతురూ, నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దమతనికి వినబడెను.





అన్యుడు, దొంగ, జీతగాడు. దోచుకొనువాడు, దొంగదారిలో ప్రవేశించువాడు, నాశనము చేయువాడు, చంపువాడు ఒక్కడే. వాడే లోకాధికారి, వాయుమండల అధిపతియైన సైతాను. ఇస్కరియోతు యూదాలో ప్రవేశించినవాడు, అననీయ సప్పీరాల హృదయాన్ని అపవాది చలింపజేసాడు.

**2. సైతానుకు గొర్రెల దొడ్డిపై దండెత్తుటకు మూడు మార్గాలున్నాయి.**

1. క్రీస్తు విరోధి ద్వారా
2. లోకము ద్వారా
3. ఈ లోకపు పరిచారకుల ద్వారా

న్యాయ విరోధిని ప్రభువు తన నోటి ఊపిరితో నాశనము చేస్తాడు. తన రాకడ దర్శనకాంతితో రూపుమాపుతాడు. సైతాను శక్తి అన్ని రకాల వింతలతో, సూచక క్రియలతో మోసకరమైన అద్భుతాలతో ఉంటుంది. నశిస్తున్న వారిని భ్రమపరిచే అన్ని రకాల దుర్మార్గాలతో ఉంటుంది. అంతేకాదు ప్రకటన 12:9 ఆ సర్పం ఆదిసర్పము. దానికి అపనింద పిశాచం, సైతాను అని పేరు అది సర్వలోకాన్ని మోసగిస్తూ ఉండేది. ఇవి కేవలం సైతాను చేసే పనులు.

## 2. లోకము ద్వారా దండెత్తుట.

లోకము, చిరునవ్వు కురిపించి మభ్యపెట్టి భ్రమపెట్టి కల్పనా కథలతో మైమరపింపజేస్తూ, కొన్నిసార్లు కను లెర్రచేస్తూ క్రైస్తవులను ద్వేషించుటకు దొడ్డి గోడలెక్కి పైనుండి లోపలికి దూకుటకు ప్రయత్నిస్తూనే ఉంటుంది. మూడవదిగా సైతాను దండెత్తుట, ఈ లోకపు పరిచారకులద్వారా నేడు అనేక క్రైస్తవ విశ్వాసులు, సేవకులలో ప్రవేశిస్తున్నాడు. ఆనాడు యూదాలో ప్రవేశించాడు. అపొస్తలుల వేశము ధరించుకొని, దొంగలుగా, మోసగాండ్రయి ఉంటున్నారు.
2 కొరింధి 11:14 సైతాను తానే వెలుగు దూతల వేశం వేసికొనేవాడు. నీతిన్యాయాలకు దాసులుగా కనబడేలా మారు వేశం వేసికొన్నా, వారి అంతము వారి పనుల ప్రకారమే ఉంటుంది. పూర్వపు పరిసయ్యులు అట్టివారే ఈ నాడు బాధ్యతలేని నిర్లక్ష స్వభావము గల పరిచారకులు అట్టి వారే. అందుకు మెలుకువగా గమనించుకోవాలి.

మంచికాపరి కానివాడు అబద్ధకాపరి కావచ్చు. వానికి కొన్ని కొండ గుర్తులున్నాయి. మంచి కాపరి మాట “నేనే ద్వారమును నా ద్వారా ఎవడైనను

లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడును. అబద్ధపు కాపరి గొర్రెలదొడ్డి ద్వారమున ప్రవేశింపక మరొక మార్గమున ఎక్కును. వాడు సంతోషములేని దుష్ట ఆత్మగలవాడై తిన్ననైన జీవపు ద్వారము వానికెన్నడును తెరువబడలేదు. వాడు వేరొక మార్గాన గోడదూకి మందలో ప్రవేశించి గొర్రెలను భక్షింప చూస్తాడు. రక్షణ నొందని అపవిత్రులు క్రీస్తువిరోధి, దాని పరిచారకులు అట్టివారే.

క్రీస్తు ద్వారమని వారెన్నడూ ఒప్పుకొనరు. వేరొక మార్గమున ఎక్కువారు వారికి ఉన్నారు. మంచికాపరి, అబద్ధపు కాపరికి గల విభిన్న లక్ష్యాలు. మంచికాపరి ఉన్నతాశయాలు, లూకా 9:5-6 నశించిన దానిని వెదకి రక్షించుటయేగాక ఆత్మలను రక్షించుట నశింపజేయుట కాదు. క్రీస్తు మాట మనకు బాట. యోహాను 10:10 "గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకు నేను వచ్చితిని." అందరూ రక్షింపబడవలెనను కాంక్ష క్రీస్తుకే ఉంటుంది. కొలస్సి 1:28 అయితే సైతాను అనుచరుల లక్ష్యము దొంగలించుట, చంపుట, నాశనము చేయుట.

**దొంగిలించునది :-**

1. దేవునిని దొంగిలింప చూస్తారు.
2. ఆయన సింహాసనాన్ని దొంగిలింప జూచి, దర్మ శాస్త్రమును మారుస్తుంటారు.
3. దేవునికి నరునికి గల ఒకే మధ్యవర్తిగా నుండుటవలన కలిగిన మహిమను క్రీస్తు నుండి వాడు అపహరింప జూస్తాడు.
4. నీ హృదయములో దేవునికున్న సింహాసనమును లోకము అపహరించును.
5. లోకస్థులైన పరిచారకులు దేవుని మహిమను ప్రకటింపకుండుట ద్వారా దాని నపహరింతురు.
6. మానవుని రక్షణ కొరకు దేవుడు చేసిన ఏర్పాటును వారు దాచిపెట్టుదురు.
7. విశ్వాసి బైబిలును, ప్రకటింపబడిన సువార్తను, రక్షణ శాంతి మార్గమును దొంగిలింప చూస్తాడు.
8. నీ శాంతిని, పరిశుద్ధతను, నిత్యజీవమును వాడు అపహరించుటకు ప్రయత్నించును.
9. ఈ లోకస్థులైన పరిచారకులు బహు విలువైన, అమరమైన నీ ఆత్మను దొంగలింప జూస్తారు.

గొర్రెచర్మము ధరించి వచ్చు అసత్య బోధకుల విషయమై అప్రమత్తులై ఉండాలి. లోకము వశపర్చుకోవాలని కపటపు నవ్వు గణించి, లోబడనిచో కనులెర్రచేసి బాధింప ప్రయత్నించు సమయాలు గుర్తించి జాగరూకత





కల్గియుండాలి. మంచి కాపరి తన గొర్రెలను ఎరుగను. అంతటి మంచి పేరు ఎలావచ్చింది? జీతగాడు కాదు గనుక, మరియు గొర్రెలకొరకు ప్రాణం పెట్టుటవలన. లూకా 15:4, 15:5 గొర్రెలవలె త్రోవతప్పినప్పుడు అందరి దోషము అతనిపై మోపుకొని సహించి వెదకి రక్షించడానికి శ్రమపడువాడు మంచికాపరి. దొరికిన గొర్రెను మోసికొని వస్తాడు. చేతుల్లోకి తీసికొని గుండెలపై ఆనించుకొని వస్తాడు. అంతేకాదు గొర్రెలను మేపి నడిపిస్తాడు. కీర్తనలు 23:1-2 శాంతికరమైన జలాలయొద్దకే నడిపించి, జీవజలబుగ్గల యొద్దకు చేర్చుటయే కాక - ప్రకటన 7:17 వారి కన్నుల నుండి ప్రతిబాష్పబిందువును తుడిచివేయును.

క్రీస్తునకు బైబిలులో అనేక నామాలున్నాయి. మంచికాపరి అనే అత్యంత తీయని నామము, నశించిన ఆత్మను ఆయన చేతలోనికి తీసికొనును. క్రీస్తుకు వివిధ నామాలు బిరుదులెన్నో ఉన్నాయి. షారోను రోజా పుష్పం. పెండ్లి కుమారుడు, భర్త, పాపుల స్నేహితుడు, ద్వారము, మార్గము, నిజమైన ద్రాక్షావల్లి మొదలగునవి ఆయన బహు సంపూర్ణుడు, ఆశ్చర్యకరుడు. అవసరతలోనున్న ఆత్మలను సేదదీర్చు కృపామయుడు. ఇట్లు బైబిలులో ఆయనకు గల పేర్లలో సగమైనను వర్ణింపజాలము. ఒకే ఒక్క మధురమైన నామము మంచి కాపరిమాత్రమే.

## మంచి కాపరి

### కాపరి గుర్తులు

హెబ్రీ 9:12 "ఆయన మేకల రక్తంతో ఎద్దుల రక్తంతో ప్రవేశింపలేదు గాని తన స్వంతరక్తంతోనే ఒకేసారి అతి పరిశుద్ధ స్థలంలోనే ప్రవేశించాడు". హెబ్రీ 10:19,23 యేసు తెరద్వారా అనగా శరీరము ద్వారా సజీవమైన క్రొత్త మార్గాన్ని ప్రతిష్ఠించాడు. ఆయన రక్తంచేత అతిపవిత్ర స్థలంలో ప్రవేశించడానికి మనకు ధైర్యం ఉంది. అందుకే మంచి కాపరికి ఉన్నతాశయాలు వున్నాయి.

**1. పేరుపెట్టి పిలిచే ఆప్యాయత ఉంది.**

1. జక్కయ్యను, నతానియేలును, మరియను పేరుపెట్టి పిలిచారు. మనుష్యులు ఎరుగకపోవచ్చు, పరిచారకులు ఎరుగకపోవచ్చు, నిన్ను నీవే ఎరుగక పోవచ్చును. కానీ, క్రీస్తు నిన్ను నన్ను ఎరుగును ఎంత ధన్యత!
2. ప్రేమతో వ్యవహరిస్తారు. పేరులో సంగీతముంది, తీయగా మాట్లాడే చనువుంది.

3. అంతేకాదు, పాత స్వభావాన్ని మార్చి వేస్తారు. నూతన నామమిస్తారు. అబ్రాము అబ్రాహాముగా మారాడు.

యెషయా 63:3 యెహోవా నియమింపబోవు క్రొత్త పేరు నీకు పెట్టబడును.
యెషయా 43:1 భయపడకు, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను.
ప్రకటన 3:12 "నా దేవుని పట్టణపు పేరు, నా క్రొత్తపేరును వానిమీద వ్రాస్తాను" జయించువానిని స్థంభంగా చేస్తానన్నారు. క్రీస్తుకున్న క్రొత్త హృదయము, క్రొత్తపేరు దొరుకుతుంది. లోకస్తుడవని, ఒట్టుపెట్టుకొనువాడవని, త్రాగుబోతని పిలువబడక క్రైస్తవుడవని పిలువబడతావు. క్రీస్తు పేరు పెట్టి నిన్ను పిలిచారా?

**ఆయన ముందుగా నడుస్తాడు.**

ప్రేమ ప్రయాసలో, అపరాదములలో, అక్కరలో, శ్రమలో, మరణములో మన ముందుండెను.

యెషయా 43:2 నేను తోడుగా ఉంటానన్నాడు. అన్యులనుండి, వారి సహవాసం నుండి పారిపోవాలి. ఆయన నిన్ను విడిచి పోనీయకుండా చూచుకోవాలి. క్రీస్తు దయగల బోధకుడు. తెలివిలేని వారిపట్ల, మార్గము తప్పిన వారిపట్ల కనికరంచూపువాడు. చాలామంది విభిన్న మార్గాల్లో ప్రవేశించాలని ఆశిస్తున్నారు.

1. పాండిత్యం, విజ్ఞానం, భాషనేర్పరితనం. వరములు, వాక్చాతుర్యం గొప్ప ఉహాశక్తితో నాలుకతో ధారాళముగా మాట్లాడి మనుష్యులనాకర్షిస్తారు. లోకము పిచ్చిగా వీరిని నమ్మి వీరి వెంట పరుగు లెత్తుతుంది. గమనించుట అవసరము. ధన సహాయముతో, పరపతినుపయోగించి ద్వారంలో ప్రవేశింపనాశిస్తారు. కాని క్రీస్తు రక్తము ఆయననీతి ద్వార ప్రవేశించువారు, క్రీస్తు నెరిగి ప్రేమించువారు మాత్రమే.

క్రీస్తునెరిగి ఆయనను ప్రేమించువారు. ఆయన సౌందర్యం గూర్చి మాట్లాడగలరు. క్షమాపణ రుచిచూచినవారు క్రీస్తును కీర్తించి ఆరాధించగలరు.

**ప్రభువు బల్లదగ్గరకు ఎలా రావాలి?**

విశ్వాసముద్వారా, నిజమైన మారుమనస్సుతో నిందారహితమైన శీలముతో రావాలి. లేనిచో దొంగగును. ద్వారం తెరచిన సమయం స్వల్పమే నీ జీవితకాలంలో జ్ఞానయుక్తితో ప్రవేశించడానికి త్వరపడాలి.

ద్వారమున ప్రవేశించుటకు ఆహ్వానం ఎవరికి?

దాహము గొన్నవారెవరైనా సరే, బంధకములో నీవు ద్వారంలో ప్రవేశిస్తే రక్షింపబడతావు.

నా యిల్లు నిండునట్లు కంచెలలోనికి పోయి రమ్మని బలవంతం చేస్తున్న మంచికాపరి మనకున్నారు. కొందరు సువార్త వింటారు. ద్వారములో ప్రవేశింపరు ప్రయత్నం చేయరు. లోకస్నేహాన్ని విడువలేరు, రక్తంలో కడుగు కొనలేరు. క్రీస్తును నీతిగా ధరింపలేరు. అందువల్ల క్షమాపణ రుచిచూడరు అగ్రిప్పమాట "నీవు నన్ను దాదాపు ఒక క్రైస్తవునిగా చేయుచున్నావే" లోకము యొక్క అవివేకాన్ని వ్యర్థతను ప్రేమిస్తారు. కొందరు ద్వారము నుండి తొంగిచూచి దుఃఖముతో వెనుదిరిగి పోతారు. రక్షణ, స్వేచ్ఛ స్వతంత్ర్యం కల్గిన వారే లోనికి బయటికి రాగలరు. మేతమేస్తారు.

జీతగాడు, జీతమునే సర్వస్వంగా భావిస్తాడు. ఎంత తినినా తృప్తిలేదు.
యెషయా 56:11, కుక్కలు తిండికి ఆతురపడును; ఎంత తినినను వాటికి తృప్తిలేదు, ఈ కాపరులు అట్టివారే. వారు దేనిని వివేచింపజాలరు వారందరు తమకిష్టమైన మార్గమున పోవుదురు. ఒకడు తప్పకుండ అందరు స్వప్రయోజనమే విచారించుకొంటారు.
ఫిలిప్పి 2:20-21 మీ క్షేమవిషయమై నిజముగా చింతించువాడు, అతని వంటివాడెవడును నాయొద్ద లేడు. అందరును తమ సొంత కార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసు క్రీస్తు కార్యములను చూడరు.

మంచికాపరితో బాంధవ్యం కావాలి. ఉపదేశకులున్నారు, తండ్రులులేరు. కిరీటాలుండవు.

1కొరింధి 4:15 క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేల మందియున్నాను తండ్రులు అనేకులు లేరు. క్రీస్తు యేసునందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని గనుక మీరు నన్ను పోలి నడుచుకొనువారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను.

గొర్రెలను జీతగాడు లక్ష్యం చేయడు వాడు 'తోడేలు' మందను కనికరింపడు. జీతగాడు ప్రమాదంలో పారిపోతాడు.

1సమూయేలు 17:34 దావీదు సింహమును చంపి గొర్రెలను రక్షించాడు. మంచికాపరి గొర్రెలకు గుర్తుపెడ్తాడు. ప్రతి గొర్రెకు బొచ్చుతో కప్పిన వెనుక భాగమున గుర్తుపెడ్తారు. క్రీస్తురక్తంలో ఉతుకుకొనినవారు గుర్తుతో ఉంటారు.
ప్రకటన 7:14 అందుకు నేను - అయ్యా, నీకే తెలియుననగా అతడు ఈలాగు నాతో చెప్పెను - వీరు మహాశ్రమలనుండి వచ్చినవారు; గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపుచేసికొన్నారు.
యెహెజ్కేలు 36:26 నూతన హృదయాన్ని కల్గి ఉంటారు. రక్తం ద్వారా క్షమాపణ, నూతన హృదయమనే యీ రెండు గుర్తులు విశ్వాసికి అత్యవసరము. క్రీస్తు గొర్రెలన్నీ మందగా నుంటాయి. మందకు మంచికాపరి ఏం చేస్తాడు? వాటి కొరకు మరణిస్తాడు. వాటిని వెదకి కనుక్కుంటాడు, వాటిని పచ్చికతో మేపుతాడు. వాటికి సమస్తము సమకూరుస్తాడు వాటిపై శ్రద్ధవహిస్తాడు. అట్టి క్రీస్తనే ద్వారములో నీవు ప్రవేశించు గొర్రెవేనా ? కానిచో రక్తము, నీతి ద్వారా ప్రవేశించుటకు సిద్ధపడు. అట్టి దేవుని కృపతోడుగా ఉండునుగాక.

## క్రీస్తు సిలువకు మీరు మిత్రులా? శత్రువులా?

క్రైస్తవ జీవితం సవాళ్ళతో కూడినది. మీరెంతకాలం రెండు అభిప్రాయాలలో జీవిస్తారని ప్రశ్నించిన ఏలియా సవాలు నేడు మన మధ్య ఉంది. ప్రకటనలో లవొదికయ సంఘం గూర్చి ప్రస్తావిస్తూ చల్లగానైనా లేదా వెచ్చగానైనా ఉండు, నులివెచ్చగా ఉండవద్దు అలావుంటే ఉమ్మివేస్తాను. అయితే సూటిగా యీ ప్రశ్నకు నీవు నేనూ జవాబు నిర్ణయించుకోవాలి.

మిత్రులయితే ఎలా ఉంటారు?

శత్రువులయితే ఒకని ప్రవర్తన ఎట్లుంటుంది?

స్పష్టంగా గమనించుకోవాలి. ఏదో బ్రతికేస్తున్నామనే భావాలకు స్వస్థి చెప్పి, ఉత్సాహాన్ని పుంజుకొని మారుమనస్సుకు తగినఫలాలు ఫలించకపోతే, తోటమాలి విజ్ఞాపనలేని రోడ్డుపై అంజూరపుచెట్టులా ఎండిపోక తప్పదు.

“మరొక్క సంవత్సరం కనిపెడతాము అనే మన క్రీస్తు ప్రభువు విజ్ఞాపన, మన స్వకీయులు, సంఘప్రార్థనలు మనల్ని నిలబెడతాయనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి.

**భక్తిహీనులు, సిలువకు శత్రువులెట్లుంటారు? వారి అంతమెట్లుంటుంది?**

1. భక్తిహీనుల యింటి మీదికి శాపం వస్తుంది వారి మార్గము గాఢాంధకారము. వారిపేరు అసహ్యత పుట్టిస్తుంది. వారి నోరు బలత్కారమును మరుగుపర్చును. వారి రాబడి పాపము పుట్టిస్తుంది వారి ఆలోచన పనికిమాలినది. వారు భయపడినదే వారి నెత్తిమీదికి వస్తుంది. వారి ఆయుష్షు తక్కువై వారి ఆశ భంగమగును. వారి నోట మూర్ఖపుమాటలు వస్తాయి. వారి నోటి మాట చేత పొరుగు వారికి నాశనం తెప్పిస్తారు. వారి సంపాదన వారిని మోసం చేస్తుంది. వారు అహంకారులు దుష్టులుగా, చెడు ఆలోచనలలో మోసగాళ్ళుగా ఉంటారు. భక్తిహీనులుగా ఉంటారు. సామెతలు 3:33. భక్తిగలవారు నోటికి కళ్ళెము కల్గి, యదార్థ హృదయం కల్గి, దయార్థహృదయంతో లోకమాలిన్యము అంటకుండా జీవించేవారు. క్రీస్తు మంచికాపరి మాత్రమే కాదు మంచిస్నేహితుడు కూడా. నిజమైన స్నేహితులెలా ఉంటారు?

చైతన్యవాణి సంపాదకులు,శ్రీ జోజయ్య గారు రచించిన ప్రబోధకథ మిత్రుల ప్రేమకు అద్దం పడుతుంది.

## ఎవరినీ దరిచేరనీయని చెట్టు!

ఓ పెద్ద అరణ్యంలో ఓ బ్రహ్మాండమైన వృక్షము వుంది. ఒక ఉడతల జంట గూడు కట్టాలని ఆశించి వస్తే ఆ చెట్టు రానీయలేదు.

ఒక ఎలుగుబంటి తొర్రలో తేనెకోసం చేరింది. చెటు చీదరించి తరిమివేసింది. ఓ చిన్న పక్షి వచ్చి ప్రాధేయపడింది ఒప్పుకోలేదు. ఆ చెట్టు ఒంటరిగా మిగిలిపోయింది. కానీ ఓ క్రిమి చెట్టును తినసాగింది. చెదపురుగులు తినివేస్తే కూలిపోతానేమోనన్న భయం. బెంగపట్టుకుంది. ఎవరైనా వచ్చి ఆదుకుంటే బాగుండునని తలంచింది.

అంతలో ఎలుగుబంటి కన్పించి, మిత్రమా! ఏంటి విచారంగా ఉన్నావు? నీకేమైన ఆపద వాటిల్లిందా? అని అడిగితే విషయంచెప్పి సహాయం కోరింది. ఎలుగుబంటి – నేను స్వయంగా చెదలును నాశనం చేయలేను. కాని నాకొక స్నేహితుడున్నాడని చెప్పి గుడ్లగూబకు చెప్పింది. ఎలుగుబంటి గుడ్లగూబ మరొక స్నేహితుని పిలిచి సహాయం కోరింది. వడ్రంగిపిట్ట దయగల్గి చెదలంతా తినివేయగానే చెట్టు ఎంతో హాయిని పొంది సంతోషించింది. శత్రువైన చెదలును హతమార్చి వెళ్ళిపోతుండగా చెట్టు పశ్చాత్తాపంతో కన్నీరు పెట్టుకొని “నా ఆపద తీర్చినందుకు స్నేహితులారా! మీకు కోటి దండాలు.” మీరు యిష్టంవచ్చినప్పుడెల్లా నా కొమ్మల్లో విశ్రమించండి అని ప్రాదేయ పడింది. ఇక ఆనందంతో స్నేహపూర్వకంగా మెలగుతాను అంది.

స్వార్థంగా నిలచుట, రహస్యాలు బట్టబయలు చేయడం, ఎవరినీ దరిచేరనీయక పోవడం, కష్టాల్లో ఆదుకోకపోవడం, యీ దుర్గుణాలు చెలిమిని చెరుస్తాయి. యీలాటివారే సిలువకు, సిలువప్రేమకు శత్రువులు, చెట్టును సంరక్షించినవారే క్రీస్తు నాశ్రయించిన సిలువకు మిత్రులు. ప్రేమస్వభావాన్ని కల్గి సహకారులుగా ఉంటారు.

2. సిలువకు శత్రువులు సంఘము వెలుపల ఉన్న వాళ్ళు కాదు, లోపలివాళ్ళే. వీరు ప్రమాదకరమైన వాళ్ళే. వీళ్ళు చేసే నష్టం చాలా ఎక్కువ. వీరు ఎంతమంది

సహక్రైస్తవులను నాశనము చేస్తున్నారో గ్రహించలేరు. కొందరు సత్ఫీరులుగా బ్రతకలేరు కాని వారి దుర్భులు అనేకులను తప్పుత్రోవ పట్టిస్తుంది. కొందరి క్రైస్తవుల నటనా జీవితము తాత్కాలికంగా మార్గదర్శకమైనట్లు కన్పించినా తుదకు వారిని నరకపాత్రుల్ని చేస్తుందని గ్రహించలేరు.

**సిలువకు శత్రువుల లక్షణాలు :-**

1. భూసంబంధమైన వాటిని మనస్కరిస్తారు.
2. సిగ్గు పడవలసిన వాటియందు అతిశయపడతారు.
3. సిలువకు శత్రువులై వారి కడుపుకు ప్రాధాన్యత నిస్తారు.
4. సన్నిహితులతో విలాసంగా కాలము వ్యర్థపరుస్తూ ఆత్మీయ జీవితానికి పస్తులుంచి, వారు సుష్టుగా తినడానికి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. నాశనమే వారి అంతం.
5. పరిశుద్ధాత్మను మోసపుచ్చు అననియ పాపము, పరిశుద్దాత్మను శోధించు సప్పీర పాపమునకు లోబడతారు. పిరికివారు, లోభులు, బింకములాడువారు, వ్యతిరేకులు ఈ జాతివారే.

ఆత్మీయ పరిపక్వత లేనివారై లోతుభార్య వంటి లోకాశలతో జీవిస్తారు. రక్షణ అని ఉచ్చరిస్తారు గాని నిరీక్షణలేని వారిగా ఉంటారు.

దిద్దుబాటు అసహ్యించుకుంటారు. నిద్రాసక్తులుగా నుండువారు మంచి గొర్రెల కాపరి కాకుండ దొంగదారిలో ప్రవేశించు శత్రువులనుండి శిక్షణలేనివారు. తృప్తిలేనివారు, వివేచనలేనివారు, ఆత్మీయ అంధత్వము గలవారు తెలివిలేనివారు. విచారములేని కాపరులు, పనికిమాలిన కాపరులు, బుద్ధిలేనికాపరులు. వీరంతా సిలువశక్తిని ఆశ్రయించనివారే.

బండమీద కాక, యిసుకమీద యిల్లు కట్టువారు సిలువకు శత్రువులే. బుద్ధిలేని కన్యకలు సంఖ్యలో 10 మందిగా నున్నారు. వస్త్రాలున్నాయి, దీపాలున్నాయి అందరూ లేచారు. నూనెలేదనే గమనిక లేనివారు వీరుకూడా సిలువకు దూరస్తులే. ఆది 13:13 దుష్టులుగా, పాపులుగా దేవునికి వ్యతిరేకంగా జీవించే సొదొమ నివాసుల పట్ల ? లోతుపట్ల అబ్రహాము దేవుని సన్నిధిలో గోజాడి విజ్ఞాపన చేస్తున్నాడు. అబ్రహాము దేవునికి మంచిమిత్రుడు.

ఆది. 18:20-28 తోటివారిపై అపారప్రేమ చూపించే అబ్రహాము వంటివారు సిలువకు మిత్రులు. లూకా 13:6 ఫలములు లేని వారు సిలువకు శత్రువులు. తోట యజమాని దేవుడైతే తోటమాలి మంచి మిత్రుడుగా, చెట్టుకోసం అంటే నశిస్తున్న మానవాళి కోసం, నశింపనీయక జీవించేలా విజ్ఞాపన చేసే మంచికాపరి మనకు తోడున్నాడు.





ప్రసంగి 11:9-10 యవ్వనుడా నీ యిష్టం వచ్చినట్లు ప్రవర్తించు. తీర్పుంది అని మర్చిపోకు అని హెచ్చరికకు లోబడనివారు సిలువకు శత్రువులే. ఆసక్తి లేనివారిగా ఉండరాదు. మెళకువగా ఉండాలి. దీపాలు వెలుగనీయాలి. పరిశుద్ధాత్మ పొంది దీపాలలో నూనెకాంతిలో, రూపాంతర అనుభవంలో రోజు రోజూ మార్పు చెందాలి. అలా కాక పాపము చేయుటకు వాడుకయైనవాడు, గ్రహింపులేనివాడు శాపగ్రస్తుడు. మొండివాడు, దొంగ, నాశనము చేయువాడు హత్య చేయువాడు, దోచుకొనువాడు సిలువకు శత్రువు.

## సిలువ అంటే హెబ్రీలో

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| I | : | Iesus | = | Jesus | = | యేసు |
| N | : | Nuzarenus | = | of Nazareth | = | నజరేయుడగు |
| R | : | Rex | = | King | = | రాజు |
| I | : | Iudaeonum | = | of Jews | = | యూదుల |

యోహాను 19,20 యేసు నజరేయుడగు యూదుల రాజని అర్ధము. పై విలాసంలో ఉంటుంది. [Jesus of Nazareth, King of Jews.]

సిలువకు శత్రువులు మిత్రులుకావాలంటే సిలువ విలువ తెలియాలి.

పరలోకాన్ని చేరడానికి సిలువ మార్గం తప్ప వేరొక మార్గం లేదు.

క్రీస్తు సిలువ తప్ప మరొకటి హృదయ స్పందన కల్గించదు.

క్రీస్తు కొరకు చావడం సులభతరమే. గాని క్రీస్తు కొరకు సిలువనెత్తుకొని అనుదినము బ్రతుకుతూ చనిపోవడం కష్టం

నా శ్రమలలో బాధల్లో క్రీస్తు సిలువయే నాకు ఆదరణ నిరీక్షణ, ఉత్తేజాన్ని కల్గించేది. నా కొరకు ప్రభువు ఐశ్వర్యాన్ని వదలి సిలువ సహించగా ఆత్మలను రక్షించుటకే నేను నా సిలువను మోయుట గొప్పకాదన్న ప్రముఖుల వాక్యాలు అనుసరించాలి. భూమిని ఆకాశాన్ని అంటుకోగల నిచ్చెన సిలువే. ఘర్షణ లేనిదే వజ్రం మెరుగుపడదు. శ్రమలేకుండా క్రైస్తవుడు దిద్దబడడు.

సిలువకు మిత్రులైనవారు క్రీస్తు రక్తంలో కడుగబడి, నిత్యమూ వాక్యంచే భద్రపరచబడినవారే, ఆత్మీయంగా ఎదుగుదల కల్గినవారే క్రీస్తుకు స్నేహితులై సాక్షులుగా ఉంటారు.

1. యేసు రక్తము ద్వారా మనకు విడుదల పాపమునుండి, ధర్మశాస్త్రం నుండి, ప్రాప్తిస్తుంది. చీకటినుండి, చింతలనుండి, లోకమునుండి, శిక్షావిధినుండి, మరణము నుండి విడుదల కల్గునని ధృఢ విశ్వాసము గలవారే సిలువకు మిత్రులుగా నిలుస్తారు.

2. దేవుని కృప ఉత్తమమైనది, ఘనమైనది, బలమైనది, అధికమైనది, విడిచి పోనిది, తోడై యుండేది, నిరంతరము నిలిచేదని దృఢంగా నమ్ముతారు వారే సిలువకు మిత్రులు.
3. యేసును నమ్ముటలో నెమ్మది, సంతోషము, సమాధానము, సహవాసము, కృప, జయజీవితము, పవిత్రత గలవని అనుభవపూర్వకంగా నేర్చుకుంటారు. వీరే సిలువకు మిత్రులు.
4. యేసు మనకేమి చేశారో గ్రహించి ఏమి చేయనైయున్నారో నిరీక్షిస్తారు. మనలను పిలిచారని, ఏర్పరచుకున్నారని శాప దోష మరణభయాలనుండి తప్పించారనీ, సమాధానమిచ్చి సంపూర్ణులుగా చేసి వర్ధిల్లచేయగలరని, రారాజుగా వస్తారని, రాజులుగా యాజకులుగా చేసి, జయించువారినిగా నిలబెట్టి, మరుగైన మన్నానిచ్చి, కొత్తపేరు నిచ్చి, జీవకిరీటమిచ్చి, జీవగ్రంథంలో పేరుంచగలరని, తనతోపాటు ఆరాజ్య వారసులను చేయగలరని దినదినము రూపాంతర అనుభవంతో క్రీస్తుకు సన్నిహితంగా, సిలువకు మిత్రులుగా జీవించగలరు. ఇదే క్రైస్తవ నిరీక్షణ.

చూడుము ఈ క్షణమే కల్వరిని... ప్రశ్నించుకో నీవు క్రీస్తుకు శత్రువుగా న్నున్నావా? మంచి మిత్రుడివా? మిత్రమా క్రీస్తు సిలువను ఆశ్రయించు ఆశీర్వాదము పొందు! ఆమెన్.



## పరిశుద్ధ బైబిలు గ్రంథము నేర్పు పాఠాల అవసరతలు

మొదటిగా బైబిలు వాక్యము అనుదినము ధ్యానించుట అవసరము.

***సత్యవేద గ్రంథము చదువ చక్కని గ్రంథము***
***దీనిని చదువు వారు ధన్యులు యిది దివ్యవాక్కుల గ్రంథము***
***దీన జనుల గ్రంథము. గైకొనువారు ధన్యులు***
***ఇది వాగ్దానముల గ్రంథము***
***వరదానముల గ్రంథము నమ్మువారు ధన్యులు***
***ఇది జీవాహార గ్రంథము,జీవజలముల గ్రంథము***
***నిత్య జీవమున్నది దీనిలో యిది రెండంచుల ఖడ్గము***
***ఖండించు జీవవాక్యము ,యిది సజీవ వాక్యగ్రంథము***
***సాటిలేని గ్రంథము***

పరిశుద్ధ గ్రంథ మిదియే. క్రైస్తవ విశ్వాసి క్రీస్తునుపోలి జీవించాలి. కొన్ని నియమాలు పాటించుట అవసరము.

1. క్రీస్తు మన ప్రధానయాజకుడు మనలను యాజకులుగా ఎన్నుకున్నారు. క్రీస్తు రక్తముచే విమోచించ బడిన ప్రతివ్యక్తి యాజకుడే. 1పేతురు 2:5. పరిశుద్ధ జనమైయున్నందున పరిశుద్ధముగా జీవించుట అవసరము.రోమా. 12:1. సజీవ యాగముగా మన శరీరం సమర్పించే అవసరత కలిగి యున్నాము. దేవుడు విరిగి నలిగిన హృదయంగల వారిని నిర్లక్ష్యం చేయక, అట్టివారిని దృష్టిస్తానన్నాడు. యెషయ 66:2

2. స్తుతియాగము చేయుట అవసరము. హెబ్రీ 13:15, కీర్తనలు 50:23 స్తుతియాగము. అర్పించువాడు దేవుని మహిమ పరుచువాడు. హోషేయా 14:2 ఎండ్లకు బదులుగా పెదవులపై స్తుతి అర్పించుట అవసరము. యెషయ 38:19 సజీవులే కదా స్తుతించగలరు.

3. ఉపకారధర్మములు చేయుట అవసరము. హెబ్రీ 13:16. స్తుతిచేయుట దేవునికి ప్రీతికరమైన ఇష్టమైన యాగము. ఫిలిప్పి 4:8

సృష్టికర్తయగు దేవుడు త్రిత్వమై, తండ్రి కుమార పరిశుద్ధాత్మల ఐక్యతతో శక్తివంతమైన ఆ మాటలు సత్యమైనవి, స్పష్టపరుచునవి, శక్తిగలవి, అధికారము గలవి ఆరోగ్యమిచ్చునవి, జీవముగలవి, పవిత్రమైనవి.

దేవునిసంకల్పం చొప్పున పిలువబడిన వారమనే అవగాహనతో క్రీస్తు యిచ్చు రక్షణ, ఆయన సిలువలోకార్చిన రక్తధారల ప్రభావముచే మొదటి ఆదాము కోల్పోయిన సత్సంబంధాలు, దేవునితో మానవుడు తిరిగి పునరుద్ధీకరించు కోవాలనే సంకల్పం గ్రహించుట విశ్వాసికి అవసరము.

3. క్రీస్తును అనుకరిస్తూ క్రీస్తు యేసుకు కల్గిన యీ మనస్సు కల్గి యుండాలి. మంచిమనస్సు నిర్మలమైనది, శరీరాను సారమైనది కాక, భ్రష్టమనస్సు కాక దీనమనస్సు, ఆత్మాను సారమైన మనస్సు కల్గి యుండుట అసరము.

4. ప్రతి విశ్వాసి, మనుష్యులను పట్టుజాలరులుగా ఆత్మాన్వేషణలో మంచి కాపరులై పరిచర్య, సేవ, వాక్యం, ప్రార్థన, అపొస్తలుల పరిచర్య, క్రీస్తు చేతిలో చేయి వేసి ఠీవిగా సాగిపోవుట విశ్వాసికి అవసరము.

5. దేవునివాక్కుప్రకారం మనకు ఆయనే ఉన్నవాడు అనువాడని నమ్మి, ఆ మహాదేవుడు సర్వోన్నతుడు, స్తుతికి యోగ్యుడు, నిజమైన దేవుడని తెలిసికోవాలి కీర్త 51:6,
పరీక్షించి చూచుకోవాలి ప్రసంగి 5:1,
పాపాలు కడుగుకోవాలి కీర్త 51:2,
దోషాల్ని, కల్మషాన్ని తుడుచుకోవాలి కీర్త 51:9.
కపటమైన మాటలు రానీయకుండా, పెదవులు కాచుకోవాలి. కీర్త 34:13,
నోటిని నాలుకను భద్రం చేసికొని ప్రాణము కాపాడుకోవాలి సామెతలు 21:23.
చేయుటకు నీ చేతికి వచ్చిన యేపనియైన శక్తిలోపం లేకుండా చేయాలి ప్రసంగి 9:10

6. ఆత్మవరాలను 1 కొరింధి 12:9, ఆత్మ ఫలాలను తాజాగా ఫలించుట అవసరము గలతి 5:22. శాంతి, ఓర్పు సహనం, మంచితనం ఆనంధ భరిత హృదయం కూడా ఆత్మఫలాలే. నాటిన చోటే సణుగుడుకు దూరమై ఫలించాలి. అనగా విశ్వాసులు యోగ్యమైన మనస్సు నడతతో అనుదినము దేవుని పోలి నడుచుకోవాలి. ఎఫెసి 5:1, మత్తయి 7:21, దేవుని చిత్తప్రకారము జీవించడం వారి ప్రధాన లక్ష్యమై యుండాలి. 1 యోహాను 2:17 రోమా 12:2

పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక పరిశుద్ధులై యుండాలి. స్థిరమైన విశ్వాసము యొక్క ఫలితమే భక్తిగల క్రీస్తును బోలిన నడుచుట విశ్వాసికి అవసరము. యాకోబు 2:14, 17,26.





# అనుభవ సాక్ష్యమాలిక

## "బైబిలు సొసైటీలకు స్ఫూర్తి మేరీజోన్సు ఆమె బైబిలు"

నా బాల్యం తూర్పు గోదావరి జిల్లాలో గడిచింది. సామర్ల కోటలో మా నాన్న గంటా జానుగారు, సంతోషమ్మగారు. మేము తొమ్మిది మంది పిల్లలం కలిసి 11 మంది కుటుంబం. 6 గదులున్న ఇంట్లో ఒక గది ప్రార్థనాగదిగా ఉండేది. కెనేడియన్ బాప్టిస్ట్ సంఘమునకు చెంది, అదే సంస్థ నడిపించే ఒక స్కూలు హెడ్‌మాస్టరుగా, కరస్పాండెంట్‌గా మా నాన్నగారు పనిచేసే రోజుల్లో, వారు మాకు యిచ్చిన భక్తిగల ఆధ్యాత్మిక జీవనం దేవుడిచ్చిన వరంగా భావిస్తాము.

అది 1953 వ సం॥ నేను 4వ తరగతి చదివే రోజులు నా వయస్సు 8 సంవత్సరాలు. నేను చదివిన పాఠశాల, అదే భవనంలో సండేస్కూలు మాష్టారు బడే జానుగారు ఉండేవారు. చాలా నవ్వించేవారు. కథలు ముచ్చటగా అభినయంతో చెప్పేవారు. బైబిలు కథలు చెప్పడంలో ఎంతో నేర్పు, ప్రతిభ చూపేవారు. అందమైన బొమ్మలు కత్తిరించి  గుడ్డపై అంటిస్తూ, వాటిని నడుస్తున్నట్లు చేయి త్రిప్పుతూ,  మా తోటి వారమంతా నోరు తెరిచి మర్చిపోయేలా చెప్పుకుపోయేవారు.

ఒకరోజు మాకు మేరీ జోన్సు – ఆమె బైబిలు కథను ప్రారంభించారు. ఒక్క గంటలో కథంతా చెప్పలేరు  కదా! చాలా కొద్ది పేజీలు చెప్పగల్గేవారు. మాకు మాత్రం మరలా ఆదివారం ఎప్పుడొస్తుంది! తర్వాత ఏం జరిగిందీ ! అనే కుతూహలం  అధికమయ్యేది.

ఇలా ఉండగా బాప్టిస్టు వారికి, రవి అనే మాసపత్రిక వచ్చేది. ఎన్నో బైబిలు సారాంశాలు, ప్రసంగాలు, అధికారుల, టీచర్ల సమస్యలు వివరణలుండేవి. ఒక్క పేజీలో ఎంతో ఆసక్తికరమైన చిన్న కథ ఉండేది. రచయిత పేరు డా॥ ఎ. జార్వీసుగారు. ఆ కథ చదివి తరువాత మా నాన్నగారికి ఆ మాసపత్రిక యిచ్చేదాన్ని. పోస్టుమెన్ దగ్గరకు నేనే ముందు పరుగెత్తేదాన్ని.





డా॥ఎ. జార్వీసు గారు చాలాగొప్ప వ్యక్తి. డాక్టరు నాన్న స్నేహితులే. కాకినాడలో ఉంటారు అని చెప్పారు. నాకు చూడాలని "మీ కథలు చాలా యిష్టమండీ" అని చెప్పాలని ఉండేది.

ఈ విధంగా పుస్తకపఠనము నాలో ఆలోచనాభావాల్ని, అభిరుచిని పెంచింది. మా నాన్నగారి సలహా మేరకు కథలు ఆలోచనలు పెంచుతాయనే సత్యం నాడు నేడు నగ్నసత్యం.

నేను మరువలేని మరపురాని కథ మేరీ జోన్సు కథ. నా వయస్సు 45 సంవత్సరాలు వచ్చేసరికి నాలో పుస్తక పఠనాసక్తి విపరీతంగా అభివృద్ధి కాసాగింది. ఎందరో జీవిత చరిత్రలు చదవడం, పుస్తకాలు కొని స్నేహితులకు బంధువులకు బహుకరించడంలో ఒక స్నేహితురాలి ద్వారా మేరీ జోన్సు పుస్తకము చదివే గొప్ప విలువైన భాగ్యాన్ని పొందాను. ఆహా! ఆమెది ఎంతటి గొప్ప ఆశయం!

బైబిలు స్వంతగా పొందుట అనే అనుభవాన్ని సాధించమనే తపన, పొందాలనే కాంక్ష. క్రొత్తను ఆహ్వానిస్తూ నూతన కార్యాలకు పూనుకోవడం ఆశ్చర్యపరుస్తుంది. ఆమె కృషి, శ్రమను దేవుడు దీవించాడు. ధైర్య సాహసాలతో, శీల సంపత్తితో మెలిగిన మేరీ ఇతరులకు, ఏకంగా గొప్ప సంస్థకు స్ఫూర్తి నిచ్చింది. ఆమె నాయకురాలు లేక వీరవనిత అనవచ్చు. చాలామంది పనులు ప్రారభించరు. ప్రారంభించి కొందరు అర్ధాంతరంగా ఆపి వేస్తారు. కొందరు మాత్రం ప్రారంభించిన కార్యాన్ని విజయవంతంగా ముగించి పదిమంది మెప్పు పొందుతారు.

మేరీ బైబిలు పొందాలనే కోరిక చేపట్టి ముగించి ధన్యకన్యగా పేరుగాంచింది.

### దేవుని వాక్య ప్రభావము

అపొ 6:7 దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య బహుగా విస్తరించెను.

ఒకడు జపాను దేశములోని ఒక పట్టణము దర్శించాడు. ఆ పట్టణములో త్రాగుబోతులు లేరు, సారాకొట్లు, సినిమా హాళ్ళు లేవు. దొంగతనాలు, తగాదాలు వంటి కేసులు లేవు. కోర్టులు, జైళ్ళు ఖాళీగా ఉన్నాయి. ఈ ప్రాంత ప్రత్యేకత ఏమి? అని ప్రశ్నించాడు. మరొక వ్యక్తి యిచ్చిన జవాబు ఏదనగా

"ముప్పై ఏండ్ల క్రితము ఒక మిషనెరీ మా పట్టణములో ఉన్నప్పుడు ఆ పట్టణములోని ఇద్దరు పురపెద్దలను క్రీస్తు దగ్గరకు నడిపించి, వారికి జపాను భాషలో ఉన్న ఒక బైబిలు యిచ్చారట. ఆ నూతన విశ్వాసులు బైబిలు చదివి

క్రీస్తులోని ప్రత్యేకత గుర్తించి తమతోటి పురవాసులను ప్రభువు చెంతకు నడిపించగా ఆ ఊరంతా మారింది. హల్లెలూయా 200 సం॥ క్రితం మేరీ జోన్సు వేల్సు భాషలో బైబిలు స్ఫూర్తితో అన్ని భాషల్లో బైబిలు ప్రచురింపబడుటకు ప్రేరేపించబడ్డారు. ఆమెకే జోహార్లు.

## ఉత్కంఠ భరితమైన వార్త

మేరీ జోన్సు భక్తి వాతావరణంలో పెరిగిన బాలిక. తండ్రి బట్టలు నేసేపనిచేస్తాడు. తల్లి గుడ్లు అమ్మడం, ఆహార పదార్థాలు కొనడం. వస్తు మార్పిడీ చేయడంతో, పేదరికంలో దేవుని గొప్ప ఐశ్వర్యంతో గొప్ప శాంతి సమాధానాలతో సాగిపోయే సంసారం.

మేరీ 1784 సం॥లో ఉత్తర వేల్సు దేశంలో, టిన్‌ధాల్ అనే గ్రామంలో జన్మించింది. ఆనాటి వేల్సు పిల్లలందరితో పాటు మేరీ చాల కష్టించి పనిచేసేది. సూర్యకిరణాలు యింటి గదులలో దోబూచులాడే వేళ, కిటికీలో నుండి వచ్చే పిల్ల గాలి కిటికీ తెరలు రెపరెపల్లో చెంగున లేచి ప్రాంతఃకాలంలో తన మధుర గానాలతో దేవుని స్తుతించేది.

సుందరమైన పూలతోటలో పనిచేయడం చాలా యిష్టపడేది. తల్లిదండ్రులు దీనమనస్సు కల్గి దేవుని ప్రేమిస్తూ క్రమంగా దైవారాధనలో పాల్గొనేవారు. చెవులు గలవాడు వినును గాక అన్న మాట నిజంగా వీరిపట్ల నెరవేరింది. చదువుట రాదు. వచ్చినా బైబిలు దొరకదు. వినుట వలన విశ్వాసం కల్గుననే భావంతో పాదిరి గారు వేల్సు భాషలో బైబిలు చదవగా వినేవారు. ఆ మాటలన్నీ గుర్తు పెట్టుకొనేవారు. అంతేకాదు భోజనానంతరం అదే మాటలు ధ్యానించేవారు. అదే భావాలు వారు తరుచుగా చేసే ప్రార్థనల్లో బైబిలు నుండి నేర్చుకున్న కొన్ని మాటలను ధ్యానం చేసేవారు. యెహోషువ 1:5-9.

యెహోషువ 1:34-35 స్త్రీలు, పిల్లలును వారి మధ్య పరదేశులు వినుచుండగా మోషే ఆజ్ఞాపించిన వాటిని చదువక విడిచిపెట్టిన మాటలేదు. మత్తయి 7:7 "అడుగుడి మీ కియ్యబడును, వెదకుడి మీకు దొరుకును" యీ వాక్యాన్ని ప్రయోగించుట ఎలా ? నిజజీవితంలో ప్రయోగించుట ఎలా? ఆ రోజు యింటి తాళాలు పోయాయని ఆందోళనతో ప్రార్థించి వాక్యానుసారంగా ప్రార్థించుట నేర్చుకొని తాళాలు పొందుకొని స్తుతించుట వంటిది అనుభవమే. "నీతిమంతులకు కల్గు ఆపదలు అనేకములు దేవుడు వాటన్నిటిలోనుండి తప్పిస్తాడు" ఆ మాటకు మరొక ఉదాహరణ ఒకరోజు పొయ్యిలో మంటలు గాలికి వ్యాపించి, చెక్క గదులు అంటుకొని వ్యాపించిన పొగలు వెంటనే గుర్తించి ఆర్పడం నిజంగా అపాయంలో తప్పించిన దేవుని హస్తమని గుర్తించి స్తుతించడం; విశ్వాసి కర్తవ్యము. వేల్సు ప్రజలు తమ గొంతెత్తి మధురంగా పాడడంలో ప్రసిద్ధి చెందారు. వారు పొందికగా కలిసి పాడడంతో కూడా నేర్పరులు. శ్రావ్యంగా ఉత్సాహభరితంగా పాడడం ఒక కళ. మేరీ కూడా తోటలో పని చేసేటప్పుడు, అంట్లు తోమేటప్పుడు తన గొంతుకతో పాడుతూ ఉంటే, ఆమె తల్లి దండ్రులు ఆమెతో కలిసి పాడేవారు. మేరీ తండ్రి పేరు జేకబ్, తల్లి మోల్లీ. వారు అబర్జి నాల్విన్‌కు ప్రయాణము చేస్తున్నప్పుడు పాడేపాట

"ఓ ఘనుడవైన యెహోవా, నాకు దారి చూపి నడిపించుము." అనునది ఒకరోజు ప్రయాణం చేసేవేళ వీరికి తోడుగా ఓవెన్ ఇవాన్సు అనే రైతు, జాన్ జాక్స్ అనే రొట్టెలవ్యాపారి చెప్పిన విశేషవార్త మేరీని ఆనంద సాగరంలో తేలియాడ చేసింది.

"పిల్లలు చదువను వ్రాయను నేర్పడానికి తమకు దగ్గరలో చదువుకోగల పాఠశాల రాబోతుందనీ, చదవను వ్రాయను నేర్పుతారని. బైబిలులో భాగాలు వారే చదువగలరు కానీ అనే ఆశాభావాలు కల్గాయి. మేరీకి బెట్టీ అనే స్నేహితురాలితో కలిసి తన్మయత్వంతో కలలు కనసాగారు. కానీ వీరిద్దరి మాటల్లో కాస్త భయం ఆవరించింది. హగ్ పాదిరి గారు వేల్సు భాషలో బహు కొద్ది బైబిళ్ళు మాత్రమే ఉన్నాయనీ, దొరికినా వాటిధర అందుబాటులో ఉండదేమోనని భావించారు.

"ప్రభుని ప్రార్థించి అద్భుతం కోసం వేచియుండాలని ఆ యిద్దరు స్నేహితులు తలంచారు.

## నిర్ణయము

బెట్టి ఎన్నో ఆశలతో తండ్రిని ప్రశ్నలతో వేధించసాగింది.

" క్రొత్త బడిలో చేరడానికి ఏమేమి కావాలి? బడి ఎప్పుడు? ఎక్కడ ప్రారంభిస్తారు? ఏమి తీసికొని వెళ్ళాలి? ప్రతి పాఠానికి సమయం ఎంత పడుతుంది? బెట్టీతోపాటు ఎంతమంది అక్కడ ఉంటారు? అన్ని ఖచ్చితంగా తెలుసుకోమని ప్రాధేయపడింది. మూడు వారాలపాటు నిరీక్షణ, మూడు నెలలుగా తోచింది.

స్కూలులో చేరడానికి బట్టలన్నీ సిద్ధంచేసికొని. ఇంటిపనినంతా హుషారుగా చేసింది.

మేరీ చేరే పాఠశాల రెవ॥ థామస్ చార్లెస్ గారిచే స్థాపించబడింది. మేరీ గ్రామము టిన్‌ధాల్‌కు ఉత్తరాన 25 మైళ్ళ దూరంలో ఉన్న బాలా పట్టణంలో నివసించడానికి వచ్చారు.

1785 సం॥లో సంచార పాఠశాలను పునరుద్ధరించి, అల్లరిచిల్లరిగా తిరిగే బాలబాలికలకు బైబిలు పాఠాలు నేర్పాలని తలపెట్టాడు. రాత్రి సమయంలో వయోజనుల కొరకు బడి నడిపేవారు. పిల్లలకు రెండు నెలలపాటు పాఠశాల నడిపే వారు. చార్లెస్ గారు గుర్రం మీద ఊర్లు తిరిగే వారు. ఆ నాటికి 9సం॥ వయస్సున్న మేరీ చదవగల్గుట వ్రాయగల్గుట అని తలస్తేనే ఎంతో అతిశయించింది. తల్లిదండ్రులు చదువుకోలేదు. ఆమె ముఖ్యవ్యక్తిగ భావించి దేవుని స్తుతించింది. ఇక చదువెలా నేర్పుతారో ఎలా చదువుతుందో ఆశిస్తూండుగా – ఒక తెల్లని కాగితం మీద నల్లని గుర్తులతో తనకు తెలియనిది ఎవరో వ్రాసినది ఏదో తనకు విశదపర్చుట వింతగా తోచింది.

బెట్టీతో కలిసి ఉద్వేగంతో దూరప్రయాణాన్ని చేస్తూ నేర్చుకోదలచింది. ఆ శుభదినాన్న ఉపాధ్యాయుడు జాన్ ఎల్లిస్ గారు మంచి పలకలు బలపాలు ఇచ్చారు. వారు అక్షరాలు దిద్ది వాటికి మాటలుగా కూర్చారు. కాలం క్షణాలుగా గడిచేయి. కొంత కాలానికి వేల్సు భాషలో బైబిలు నుండి తేలిక మాటలు చదివి వినిపించాడు. ఎలా వ్రాయాలో నేర్పాడు. కాలక్రమేణా కొద్ది రోజుల్లో బల్లమీద పెద్ద పుస్తకంలో వాక్యాలు చదువగల్గేది. అది పెద్దబైబిలు, దానికి తోలు అట్టతో పాటు ఒక ఇత్తడి కొక్కెము కూడా ఉంది. ఇది చాలా విలువైన గ్రంథం. దానిని వాడేవారు అతి పవిత్రగ్రంథంగా, అతి అమూల్య సంపదగా గౌరవ భావాలతో జాగ్రత్త తీసికొనేవారు. మేరీ కలలు ఫలించాయి. బైబిలు చదవగల్గే సమర్థత సంపాదించుకుంది. కళ్ళు మూసుకొని తడిగానున్న కళ్ళు తుడుచుకుంటూ మౌనంగా దేవుని ఆరాధనతో స్తుతించేది. మెల్లగా పెద్ద బైబిలు దానికున్న తోలు అట్టతోపాటు ఇత్తడి కొక్కెలు గల విలువైన గ్రంథాన్ని గొప్పగా గౌరవించేది.

ఒక్క సారిగా నోటితో చదవగల్గిన ఆనందం పట్టలేక పోయింది. ఆ వాక్యం నెమరు వేస్తూ ఒక్కసారిగా అంతులేని ఆశ జనించగా యింటికి రాగానే దీర్ఘాలోచనలో పడిపోయింది. "ఏమయింది? మన మేరీ సరదాగా నవ్వుతూ కేరింతలు పెట్టే మన మేరీ కేమయింది" ఆందోళన పడ్డారా తల్లిదండ్రులు.

"అవాంఛనీయమైన ఘట్టాలేమీ జరుగలేదమ్మా. ఎల్లిస్ గారు నన్ను బైబిలు చదవమన్నారు. భేష్ బాగా చదివావని ప్రశంసించారు. ఆనందానికి బదులుగా దిగులావరించింది. ఎందుకంటే మనకు బైబిలు కావాలి. ఇక జీవితానికీ అదృష్టం చాలు నాన్నగారూ. దయతో నా కోరిక తీరేలా ప్రార్థించడం అత్యవసరం" అంటూ తన గదికెళ్ళి ప్రార్థించసాగింది. జేకబ్‌గారి దృష్టిలో బైబిలు కేవలం ధనవంతులు వాడుకోగలది.





మేరీలో బైబిలు కావాలన్న తపన గుర్తించి ఆ తల్లి రెండు కోడిపెట్టలను, నాన్నగారు తేనెపట్టులు బహుకరించి వ్యాపారంలో డబ్బు ఆదా చేసి, బైబిలు కొనాలని ఆశించే మేరీని ప్రోత్సహించారు.

## ఎరవు బైబిలు

ఎల్లిస్ గారు, బైబిలు పఠనం, ప్రతి వ్యక్తి ఆత్మీయ జీవితానికి ఎంతో అత్యవసరమని భావించారు, బాల బాలికలతోపాటు వారి తల్లిదండ్రులు చదవడం మేలనిభావించారు. ఎంతో దీవెనగా ఠీవిగా లేచి మేరీ కీర్తనలు 105 చదవసాగింది.

"యెహోవాకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి ఆయన నామమును ప్రకటన చేయుడి. జనములలో ఆయన కార్యములను తెలియజేయుడి. ఆయనను గూర్చి పాడుడి ఆయనను కీర్తించుడి. ఆయన ఆశ్చర్య కార్యములన్నిటి గూర్చి సంభాషణ చేయుడి. మేరీ మృదు మధురంగా, తీయని గొంతుతో భావయుక్తంగా చదివిన బైబిలు భాగం విన్న వారిని సమ్మోహన పరచగా, ఎంతగానో అభినందన ప్రశంసలతో చుట్టు ముట్టారు. వారిలో రైతు భార్య భక్తిగల ఇవాన్సమ్మ కూడా ఉంది. ఆమె మేరీతో "ఆహా! ఎంత అద్భుతంగా చదివావు తల్లీ, మా యింట్లో ఒక బైబిలు ఉంది. నీవు వీలు చూచుకొని వచ్చి చదువుకోవచ్చు" అంది. మేరీ తల్లి దండ్రులు ఎంతగానో సంబరంతో ముచ్చటగా చదివిన తమ కుమార్తెతో పాటు ఎంచక్కా బైబిలు సంపాదించి చదువుకోవాలని ఎంతగానో కోరుకున్నారు. ఆదివారం చర్చికి వెళ్ళాలంటే శనివారమే చక్కబెట్టుకోగల అవసరాలెన్నో ఉండేవి. బట్టలు సర్దాలి. కోళ్ళ గూడు శుభ్రపరచాలి, అంట్లు తోమాలి. ఇవన్నీ చేస్తూ ఇవాన్సు అమ్మగారింటికి వెళ్ళి తనకు ప్రియమైన ప్రీతిపాత్రమైన బైబిలు పఠించాలి. ఇవాన్సమ్మగారు పెద్దబల్లపై ఎంతో పదిలంగా బైబిలు కొక ప్రత్యేక స్థానాన్నిచ్చి దానికొక బట్ట కప్పబడుట చూచి, ఎంతో ఆనందంగా తెరిచి చదవసాగింది. బైబిలు చదువుట తెలిసిన మేరీని పెద్దలు పిన్నలూ ప్రత్యేక గౌరవంతో ఆదరించడం మేరీ గమనించింది. మేరీ ప్రత్యేక ప్రశాంత వాతావరణంలో బైబిలు చదివే అవకాశం కల్పించినందుకు, ఆనందానికి అవధుల్లేని రీతిగా దేవునికి కృతజ్ఞతాస్తుతి చెల్లించింది. ఇవాన్సు గారికి కూడా వందనాలు తెల్పింది. మేరీ యిష్టంగా కోరుకున్న ఆదివారం రానేవచ్చింది. అమ్మ నాన్నలు ఎన్నడూ వినని నూతన బైబిలు భాగాన్ని చదవాలని తలంచి యోహాను 14:21 చదువసాగింది. "ప్రేమ గూర్చిన వాక్యాన్ని కంఠస్థం చేసింది.

# మేరీ కష్టపడి పనిచేయుట

మేరీ శనివారాల్లో ఇవాన్సమ్మ గారి యింట్లో బైబిలు అతి భక్తి శ్రద్ధలతో చదవడమే కాక ఏకదీక్షతో మననం చేయసాగింది.

సంచార బైబిలు పాఠశాలకు విరామమివ్వగా, అందరూ పొలం పనులు చూచుకోసాగారు. మేరీ యథావిధిగా కష్టించి పనిచేస్తూ బైబిలు స్వంతం చేసికోవడానికి డబ్బులు ఆదా చేయసాగింది. మేరీ అతి నేర్పు ఓర్పుతో తండ్రి చేసిన చెక్కపెట్టెలో డబ్బులు జమచేయడానికి మేజోళ్ళు పట్టణంలో అమ్మేది. నడిచేటప్పుడు కూడా బాలికలకు పొడవైన వెచ్చని రంగుల మేజోళ్ళు అల్లేవారు. అంతేకాదు ఒక తోట తయారు చేసి కూరమొక్కలు నాటి కూరగాయలు కూడా అమ్మి డబ్బు దాచేది. మేరీ తల్లిదండ్రులతోపాటు కోతకాలంలో కూలీకి వెళ్ళి రోజుకు రెండు పెన్నీల కోసం ఉదయం మొదలు సాయంత్రం వరకు పనిచేసే ఒళ్ళంతా నొప్పులతో అలసి సొలసి విశ్రాంతి లేక బాధ పడేది. వయస్సు చిన్నది పని పెద్దది. బైబిలుపై ప్రేమ కష్టపడే స్ఫూర్తి నిచ్చింది. ప్రయాణంలో పడవకు చుక్కాని ఉపకరించునట్లు దేవుని ప్రేమించాలని, బైబిలు పొందాలనే తపనలు దేవుని నడిపింపు మేరీకి తోడ్పడింది. ధనం సంపాదించడం కన్నా దానిని విలువైన పనులకై వాడుకోవడానికి జాగ్రత్తకావాలి.

పొదుపరి ఎన్నడూ పేదవాడు కాలేదు. మేరీ సంపాదించే సొమ్ము ఒక ఉన్నతాశయం గనుక దేవుని హస్తాన్ని, నడిపింపును స్పష్టంగా అనుభవించేది. చెక్కడబ్బాను కదిపి చూచి, దానిలో డబ్బు ఎక్కువగా లేదని తోచినప్పుడు నిరుత్సాహ పడిన మేరీ వెంటనే నా ప్రాణమా, ఎందుకు కృంగియున్నావు? యెహోవా యందే యింకనూ నిరీక్షణ ఉంచుకోవాలని తన కన్నీరు తనే తుడుచుకుంటూ మౌనంగా భారంతో ఆశతో మోకరించి ఒంటరిగా ప్రార్థించేది.

ఓ అద్భుతమైన రోజు మేరీ సుదీర్ఘ నిరీక్షణా, ఆవిరామ కృషి క్రమంగా ఆరు వసంతాలు పూర్తయ్యాయి. ఆరు మండు వేసవి కాలాలు చెమటోడ్చి పనిచేసిన ఆ చిన్నారి పట్టుదల అభినందనీయం.

బాల్యంలో క్రీస్తువాక్యం పట్ల అపారమైన ప్రేమాను రాగాలు, ఆరాధనా భావం ఆదర్శం. అప్పటికి మేరీకి పదిహేను సంవత్సరాల ప్రాయంలో చెక్క పెట్టె పగులగొట్టింది. గట్టిగా అరుస్తూ "నాన్నా, నా లెక్కలో తప్పులుండవచ్చు. దయతో వచ్చి డబ్బు లెక్కించవా" అంటూ ఎత్తు పీట వేసి పిలిచింది.





"అమ్మా, నీకు బైబిలు తప్పక అందుతుంది. అసలు బైబిలు ఎంతలో వస్తుందో వారికి అవగాహన లేదు. ఎలా గయితేనేమి? ఊరువాడా మేరీ కష్టాన్ని చూచిన ప్రజలు, తల్లి దండ్రులు కూడా తమకు తోచిన సొమ్మిచ్చి మేరీని సంతోషపర్చారు. వీరి ప్రేమాభిమానాలు తోటివారి స్నేహభావాలు దేవుని వరాలని స్తుతించారు. సహాయపడే స్నేహం మానవ జాతిలో పుట్టినప్పటి నుండీ ఉంది.

ఆదిమ నరులు గుంపులుగా జీవించి ఒకరి కొకరు తోడుగా వున్నారు. నరుడు సంఘజీవి. ఇచ్చి పుచ్చుకోవడంలో ఆనందం ఉంది. స్నేహితులుంటే కొండంత బలంగా ఉంటుంది. ఒంటరిగా ఉంటే భయం విచారాలు పెరుగుతాయి. స్నేహితులు లేనివారు దిక్కులేనివాళ్ళే. మన స్నేహితుడు కూడా తన స్నేహితుని కొరకు ప్రాణం పెట్టినచో అంత కంటే గొప్ప విషయం ఏముంది. క్రీస్తు కూడా నీ కొరకు నా కొరకు ప్రాణం పెట్టారు. అందుకే మంచి పొరుగు వారిగా మనము క్రీస్తు ప్రేమను పంచుతూ, యితరుల అవసరాలు గమనిస్తూ ప్రోత్సాహకులంగా మెలగాలి. మన మధ్య కన్పించే చిన్నారులలో గానీ వృద్ధులలో గానీ కన్పించని శక్తులను తలాంతులను మేల్కొలపాలి. ఇలా చేసేవారే ప్రోత్సాహకులు. మేరీని ఊరివారంతా ఆమె చిన్నారి ఆశయాన్ని ఎంతో ప్రోత్సహించారు. గనుక ఆమె చిరస్మరణీయమైంది. మేరీ ముఖ వర్చస్సులో తేజస్సును చూపరులు గ్రహించారు. ఆమె డబ్బుదాచుటకు, బైబిలు స్వంతం చేసికొనుటకు ఏ రీతులలో కష్టించిందో హగ్ పాదిరి గారు తెలిసి ప్రశంసించారు. ఆమె స్నేహితులు కూడా వారు దాచుకున్న పెన్నీలు ప్రేమతో మేరీ కందించారు. మేరీ ఆశీర్వాదాలలో వీరికి తప్పక పాలుంటుంది. పేద విధవరాలు బైబిలు చరిత్రలో ఎంత వేసింది? ఏ మనస్సుతో వేసింది చూచే దేవునికళ్ళు పరీక్షించేవని ప్రతి క్రైస్తవ విశ్వాసికి తెలుసు. మేరీ అమ్మ నాన్న కూడా వారు మేరీకి బైబిలు పట్ల ఆసక్తిని గౌరవించి కొంత సొమ్ము దాచి బహుమతిగా యిచ్చారు.

దేవుడు తనను ప్రేమించి, భక్తిగల ప్రేమానురాగాలు గల విలువైన తల్లి దండ్రులనిచ్చారని దేవుని మనస్సులో స్తుతిస్తూ గాఢంగా ఒక్కసారిగా బాహువులో చేర్చుకొని హత్తుకుని ముద్దుపెట్టి, తల్లిదండ్రులకు కన్నీటితో కృతజ్ఞత తెల్పింది. మేరీ ఆలోచించసాగింది "నేనింత కష్టం ఎలా చేయగల్గాను?" ఇక వేచివుండే కాలం చివరకు ముగిసింది. 'ప్రభూ, నీకే వందనాలు'తన కళ్ళనుండి జాలువారే ఆనంద బాష్పాలు చేతితో తుడుచుకుంది.

అది 1800 సం॥ వసంత కాలం. హగ్ గారు యిచ్చిన వివరాలను బట్టి బాలా అనే ప్రాంతంలో చార్లెస్ గారికి లండన్‌నుండి వేల్సు భాషలో బైబిల్స్ వచ్చి ఒక్క సంవత్సరం అయింది. గనుక ఒక్కటైనా మిగిలి ఉంటుందో లేదోననే సంశయము వెలిబుచ్చారు. బాలా అక్కడికి 25 మైళ్ళు ఉంది. హగ్ గారి స్నేహితుడు డేవిడ్ ఎడ్వర్డు గారింటికి వెళ్ళి బైబిలు ఉంటే యిస్తారు లేదా ఎక్కడ దొరకగలదో చెబుతారనే ఆశతో మేరీ తలపెట్టిన కార్యం నెరవేర్చుకొనే నమ్మకంతో తలంచుకో సాగింది.

"చార్లెస్ గారు, కంటె గొప్పవాడు. సొలొమోను కంటే తెలివైనవాడు. బైబిలు ఎక్కడ దొరుకుతుందో తప్పక చెప్పగలరని నమ్మింది. ఎందుకంటే ఆయన దేవుని చిత్తాన్ని ఎరిగినవారు. మేరీ తల్లిదండ్రుల అనుమతితో బైబిలు కొనుగోలుకై సొమ్ముతో బయలు దేరుతూ హగ్ పాదిరిగారితో – "అయ్యా, నాకీ ప్రయాణం గూర్చిన బెంగలేదు. నేను మళ్ళీ మిమ్ములను కలిసినప్పుడు నా దగ్గర నేను ఆశించిన బైబిలు తప్పక చూస్తారనే" ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించిన మేరీ పట్టుదలను చూచిన పాస్టరుగారు కన్నీటితో ప్రభుని స్తుతించి మేరీని మనస్సారా దీవించారు.

## మేరీ ప్రయాణము

తల్లిదండ్రుల దీవెనలతో మేరీ ప్రయాణం ఆరంభించింది. అమ్మమాట మననము చేసికోసాగింది. "పక్షులకు సహితం ఆహారమిచ్చే దేవుని దీవెన నీతో ఉండి నిన్ను కాపాడుతుంది."

మేరీ ఒంటరిగా నడిచివెళ్ళే దారిలో దొంగలు దోచుకునే వారుంటారు. సాహస విశ్వాసయాత్ర తల్లి అందించిన రొట్టె, మీగడ తోలు సంచిలో పెట్టుకొని, కొయ్య చెప్పులు భుజాన తగిలించుకుంది. ఏకంగా కొండలు లోయలు దాటుతూ రెండుసార్లు దారి తప్పి అదనంగా నడవాల్సి వచ్చినా "భయపడ రాదు క్రీస్తు విశ్వాసి భయపడి దిగులు పడరాదు సుమా" అని ధైర్యం తనకు తాను చెప్పుకుంటూ, నీ రాక పోకలలో యెహోవా నిన్ను కాపాడును. పురుగు వంటి యాకోబు, (మేరీ) నదులలో బడి దాటునప్పుడు అగ్నిలో, అన్ని సమయాల్లో ఏ స్థితిలోనైనా నీ దుడ్డు కర్రతో ఆదరిస్తావు ప్రభూ ప్రార్థించేది. దేవుడు మేరీతో ఉన్నాడు హోగరును చూచిన కన్నులు. ఆమెకు నీళ్ళు ఊటను, మోషే బండ నుండి రప్పించిన నీటి అనుభవాలన్నీ మేరీకి అభయమిచ్చాయి.





దారిలో వృద్ధులు ప్రశ్నించి, – "ఓహో! ఒక బైబిలు కోసం ఇంతదూరం ఒంటరి ప్రయాణమా! చిట్టితల్లీ, నీ పట్టుదల ప్రశంసనీయం సుమా! దేవుడు నిన్ను చల్లగా చూడాలమ్మా" అని దీవించి, భుజం తట్టేవారు. మేరీని కనుచూపు వరకు చూచి సాగనంపారు. గరుకుగా నున్న రాళ్ళతో నిండిన రహదారిలో పయనించి చివరకు బాలా పట్టణం చేరింది. ఆమె తన గతాన్ని వివరించగానే ఎడ్వర్డుగారు ఆశ్చర్యంతో తన చెవులను, కండ్లను నమ్మలేక, తేరి చూచి వాత్సల్యంతో పలుకరించారు.

"అమ్మా, బిడ్డా! నీ విశ్వాసం గొప్పది. ముందుగా ఏమైన తిను తల్లీ, విశ్రాంతిగా నిద్రపోమ్మా" అన్నారు. అందమైన పెద్ద యింట్లో అలసిన మేరీ నిద్రించింది. ముందుగా బైబిలు అందేలా సహాయం చేయండి ప్రభూ అని ప్రార్థించింది.

## ఎట్టకేలకు ఆశించిన బైబిలు

తెల్లవారకముందే కోడి కూత వినబడక పూర్వమే ప్రక్క మీదనుండి ఒక్కసారిగా ఎగిరి లేచింది. అప్పటికే దైవనుడైన ఎడ్వర్డు గారు "దేవా నా దేవుడవు నీవే వేకువనే లేచెదను. నీ బలము ప్రభావములను చూడవలెనని ఆశతోడ పరిశుద్ధ ఆలయమందు నీ కొరకు కనిపెట్టెదను. స్తుతింతున్, స్తుతింతున్ నా కాలోచన కర్తయగు దేవుని రాత్రిఝాములయందు కీర్తిస్తాను." రమ్యమైన గీతాలు మేరీ అలసట నుండి తెప్పరిల్ల జేసాయి. చల్లని చిరునవ్వుతో ఎడ్వర్డు గారు ఆహ్వానించి "చార్లెస్ గారి దగ్గరకు పెందలాడే వెళ్ళుటకు సిద్ధంగా ఉన్నావా" అన్నారు. చార్లెస్ గారి ఉనికికి ఒక్కటే గుర్తు. కిటికీ గుండా దీపకాంతి చూస్తాము. పిల్లలు యువకులంటే చాలా దయ, ప్రేమ గలవాడు. మేరీకి మాత్రం బైబిలు ఉందో లేదో. అది లేకపోతే తిరిగి వెళ్ళగలగడమెలా? ఈ తీవ్ర ఆందోళనను భరించలేక పోయింది. భయం తన మనస్సు చీకటి చేయ సాగింది.

"ఒక్క బైబిలు కోసం 25 మైళ్ళు నడిచావా తల్లీ! దీని ఖరీదు తెలుసా? ధనవంతులే ఆ గ్రంథాన్ని కొనగలరు సుమా! అంటూ చిరునవ్వుతో చార్లెస్ గారు ఆహ్వానం పలికారు.

"నీ వయస్సు గల వారీ గ్రంథాన్ని చదువలేరు. నీ పరిస్థితేమిటి?" అన్నారు "మీ సంచార పాఠశాలలో చదవడం నేర్చుకున్నాను. 6 సంవత్సరాలుగా కష్టించి కనిపెట్టానండీ" అంది దీనంగా. అయ్యా దయచేసి నా కొక బైబిలు యిస్తారా? డబ్బు తెచ్చానని సంచి నిచ్చింది.

చార్లెస్ గారు "అమ్మా, బైబిలు ప్రతులన్నీ అయిపోయాయి. ఒక్కటి ఉంది కానీ ఒక స్నేహితునికి మాటిచ్చాను. వేల్సు భాషలో బైబిలు కొరతను గూర్చి బాధ భరించలేక పోతున్నాము." అన్నారు. మేరీ స్తంభించి పోయింది. దుఃఖంతో గొంతుపూడిపోయింది. కళ్ళ నుండి ఏకధారగా కన్నీరు ప్రవాహాలుగా రాగా బిగ్గరగా ఏడ్వసాగింది. ఆమెను చూచినవారు చలించారు. ప్రభువు ప్రేమగొప్పది. ఆశగల ప్రాణాల్ని తృప్తిపర్చగలదు. దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు దేవా నీ కొరకు నా తృష్ణగొనుచున్నది. మౌనంగా పాడుకొన సాగింది. చార్లెస్‌గారు స్నేహితునికై దాచిన ఒక్క బైబిలు తీసికొని రెండు చేతులతో మేరీని ఆలింగనం చేసికొని భళా నమ్మకమైన దేవుని దాసురాలివి నీవేనమ్మా. తీసికో ప్రభువే నీ ఆశను తృప్తిపరుస్తారు" అన్నారు.

"ఇది అద్భుత గ్రంథం నీకే. పట్టుకు వెళ్ళి శ్రద్ధగా చదువు. చదువుతూ ప్రార్థన చెయ్యి. బాగానేర్చుకొని దానిని సదా గుర్తు పెట్టుకో. నీవు చదివి అర్థం చేసికొనే విధంగా దేవుడు నీకు సహాయపడును గాక" అని ఆప్యాయంగా దీవించి పంపారు.

ఆమె పరిశుద్ధ గ్రంథాన్ని ఆత్రుతతో హృదయానికి హత్తుకుంది. దేవుడు నా ప్రార్థన ఆలకించి నాకు సహాయం చేశారు" అని ఘనంగా స్తుతించింది. చార్లెస్ గారు "అమ్మా మేరీ, వేల్సు దేశం కోసం, ప్రజలకోసంప్రార్థన చెయ్యి. నీ ప్రార్థన ఫలితంగా వేల్సు భాషతో బైబిలు గ్రంథాలు ప్రజలందరికీ లభ్యం కావచ్చు." అన్నారు. "అయ్యా, మీకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలండీ" అంటూ మేరీ తన వద్దనున్న తోలుసంచిలో బైబిలును భద్రపర్చి తిరుగుముఖం పట్టింది. పరుగు పరుగున పయనించి ఊరు చేరుతూ మేజోళ్ళు చేత్తో పట్టుకొని ఎప్పుడు చేరాలా అని ఆరాటపడింది. మొట్ట మొదటిగా మార్కు సువార్త తెరిచింది. తనుకున్న వాటితో విన్నవాటితో మనస్సు నిండింది.

మేరీ తను కలలుగన్న కోరిక నెరవేరిన రీతి ఆ వూరి వారందరినీ ఆనందోత్సహాలకు గురి చేసింది. ఆశ్చర్యభరితులై గంతులు వేసారు.

ఆ ఊరు, కొండలు ప్రతిధ్వనులతో మారు మ్రోగేలా యెహోవాకు కృతజ్ఞత చెల్లిద్దాం. ఆయన నామాన్ని ప్రకటిద్దాం అని గొంతెత్తి సవాలు చేశారు.

## అందరికీ పరిశుద్ధ గ్రంథము!

మేరీ జోన్సు – ఆమె బైబిలు వృత్తాంతము చాల ప్రసిద్ధి గాంచింది. మేరీ, తనకై ఒక బైబిలు కావాలనే ప్రగాఢ వాంఛ అందుకొనుటకై అహర్నిశలు సల్పిన ఆరు సంవత్సరాల అవిరళ, అకుంఠిత దీక్షతో సాగిన కృషి ఫలితం గూర్చిన





గాథ, అనేకులకు ప్రేరణ కాసాగింది. ఆమె మార్గదర్శకమై ఎందరో సుదూర ప్రాంతాలకు ప్రయాణమై బైబిలు స్వయంగా సంపాదించుకోగల ధన్యత పొందారు. 1799 లో 10,000 గ్రంథాలు 1800 సం॥లో ముద్రించు అమ్మారు. ఎక్కువ సంఖ్యలో వేల్సు భాషలో ముద్రించి చౌకగా అందించాలని ఆశించారు. 1800 సం॥లో ప్రముఖులు ఒక సొసైటీ స్థాపించాలని తలంచారు.

ఆ సంవత్సరం 1804 మార్చి 7 వ తేదీ 300 మంది లండన్ వసతి గృహంలో బహిరంగ సమావేశమై బైబిళ్ళ అవశ్యకత బ్రిటన్‌లో, యూరఫ్ ఖండంలో నిజానికి ప్రపంచమంతా ఉన్నట్లు ప్రసంగించారు. అప్పుడే బ్రిటీష్ అండ్ ఫారిన్ బైబిల్ సొసైటీ ఏర్పడింది. 1804 సం॥ నాటికి 70 భాషల్లో ముద్రించారు. ఇటలీ, ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఆఫ్రికాకు చెందిన ఫాన్‌టీ భాషతో ఆసియాకు చెందిన మలే, ఫార్మోజా అనే రెండు భాషలున్నాయి. నేడు 2287 భాషలలో బైబిళ్ళున్నాయి. ఈ సొసైటీ ప్రప్రథమంగా ఉత్తరఅమెరికా వారి కోసం ప్రచురించారు. విలుహాక్ ఇండియన్ల కోసం యోహాను సువార్త అనువదించారు.

1806 తర్వాత 11 సంవత్సరాలకు వేల్సు భాషలో 11 వేల గ్రంథాలు పంపిణీ చేయబడ్డాయి. ఇక వీరి కృషి అనుహ్యంగా విస్తరించి 137 బైబిలు సొసైటీలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయి. ఇవన్నీ యునైటెడ్ బైబిలు సొసైటీకి చెందినది. అలనాటి మేరీజోన్సు బైబిలు కొనుగోలులో పడిన అష్ట కష్టాలు, దీక్ష, ప్రభు వాక్యంపై తపన,వాత్సల్యం, అవిరళ కృషి, చార్లెస్ గారి ఔదార్యం దేవుని వాక్య వ్యాప్తిలో బైబిలు సొసైటీలకు పూర్తి స్ఫూర్తి నిచ్చాయి.

## క్రీస్తు జీవాహారం బైబిలు పంపిణి

క్రీస్తు చేసిన అద్భుతాలలో విలువైనది ఐదురొట్టెలు రెండు చేపలను 5000 మందికి పంచుట. మాట సెలవిస్తే లేదా ప్రార్థించిన వెంటనే వ్యక్తులముందు ప్రత్యక్షముకాగల, అద్భుతం చేయగల సమర్థత దేవునికి ఉంది. కానీ ప్రభువు ప్రేమ చూపిన విధం వింతగా ఉంది. తను ప్రేమించిన వారిని దీవెనలు పంచు వారిగా, అనిర్వచనీయమైన ఆనందాన్ని వారికిచ్చి పన్నెండు గంపలు ఒక్కొక్కరికి ఒకటి యిచ్చి ఉంటాడేమో.

హెబ్రీ 1:1 దేవుని మాటలే జీవపు ఊటలు తానే జీవాహారం. శరీరధారిగా వాక్యం మన మధ్య నివసిస్తుంది. "నీ వాక్యమే నన్ను బ్రతికించెను. బాధలలో

నెమ్మదినిచ్చును" అని విశ్వాసి ధైర్యంగా చెప్పుకుంటాడు. సైతాను శోధించిన సందర్భంలో మానవుడు రొట్టెవలన జీవించడుగాని దేవునినోటనుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును. దేవుని ఉనికి బైబిలు ధ్యానంతో అనుభవిస్తాము. పరిశుద్ధ బైబిలు గ్రంథము దేవుని విరచిత వాక్యము. ఇది ముందు వచింపబడిన వాక్యము. అంతేకాదు వ్యక్తి ప్రార్థించుట యింకా అవసరము. ఈ భారం భారతీయులే భరించే బాధ్యత రావచ్చు. పాతనింబంధనలో వాక్యం యేసు క్రీస్తు అను అవతార వాక్యం వైపు పయనించగా క్రొత్త నిబంధనలో వాక్యం యేసుక్రీస్తు నుండి ప్రవహించింది.

బైబిలు యేసు ప్రభువు వాక్యమే. ప్రభుని ముఖం ప్రతిభావితం కాగలదు. ఆయన మెల్లని స్వరాన్ని వింటాము. జీవాహారాన్ని మనస్ఫూర్తిగా తింటే సంతృప్తి కల్గుతుంది. క్రీస్తు శరీరాన్ని ప్రభు రాత్రి భోజనంగా ఆ పంపిణీ విధానం నరులకే అప్పగించుట మన అధికృత.

అవతరించిన రచయిత వాక్యంగా పరిశుద్ధ బైబిలు అను పేర దేవుడు మనకిచ్చాడు. దేవుని పరిశుద్ధ సంఘానికి వాక్యానికి అవినాభావ సంబంధముంది.

అదే ఆ బంధం. ఈ గ్రంథం ఏ చోట చేరితే అది పరిశుద్ధ సంఘమగును. ఈ రెండు కలిసే వర్ధిల్లాలి. బైబిలుసొసైటీ వారి సేవ కొరకు అవసరమగు ఆర్థిక సహాయాన్నందించుట మెచ్చదగిన విషయము. శిష్యులకు రొట్టెల నిచ్చి పంచుటకు అర్థము, జీవాహారమగు దైవగ్రంథాల్ని నీ చేతికిచ్చి పంచమన్న స్వరం వినబడిందా? సాగిపో నేడు కొన్ని విదేశీ సంఘాలు బైబిలు సొసైటీ పట్ల భారం వహిస్తున్నాయి. ఆర్థిక స్వపోషణ మాట పట్టించుకుంటూ, బైబిలు పంపిణీ విషయం వెంటనే మన బాధ్యతను నిర్వహించాలి. బైబిలు సొసైటి సంఘం సమైక్యంగా మహాసేవను నిర్వహించాలి.

పరిశుద్ధ బైబిలు క్రైస్తవ సంఘం సొత్తు కాదు. ఈ దివ్య వాక్యం లోకంకోసం అనుగ్రహించబడింది. ఆ నాడు రొట్టెలు విరిచి ప్రార్థించి క్రీస్తు పంచియిచ్చినట్లు దేవుని వాక్యాన్ని పంచమని మనకిచ్చారు. ఆ దివ్య వాక్యానికి మనలను అనగా సంఘాలను ధర్మకర్తలుగా చేశారు.

ధర్మకర్త అనగా ఒకరి ఆస్థిని బాధ్యతాయుతంగా నిజాయితీతో పంచిపెట్టే ఆస్థికర్త, హృదయ వాంఛలను నిర్వహించుట. సంఘమా, ఈ దివ్య వాక్యం పంచిపెట్టుటకై నీ చేతులు చాచావా? ఎందరో కనిపెడుతున్నారని గ్రహింపుతో దైవవాక్యాన్నందించడానికి లెమ్ము. సాగిపో.





## బైబిలు పంపిణీ!!

నేడు మరొక విలువైన సంస్థ గిడియన్స్‌వారు. అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రతి హోటలు గదుల్లో పరిశుద్ధ గ్రంథం కన్పించే కృషి చేస్తున్నారు. అనేక పాఠశాలలు, ఆస్పత్రులకు ఉచిత బైబిళ్ళ పంపిణీ ఆదర్శం. అసలు గిద్యోను స్ఫూర్తి ఎట్టిది?

## గానుగ చాటున గిద్యోను

పాపదాస్యం నుండి తన వారిని రక్షించాలని దేవుడు, అనాది నుండి ఎందరో విశ్వాస వీరులను తట్టి, ప్రోత్సహించి ఆయన కార్యాలు చేయించుకోగల నేర్పుగల సర్వాంతర్యామిగా నిలిచారు. గిద్యోను సహజంగా పిరికివాడిగా గానుగ చాటున కళ్ళంలో పనిచూచుకొనే వానిని బలాఢ్యుడా! అని సంబోధించాడు. గిద్యోను అవగాహన లేనివాడు అనుమాన పీనుగు. న్యాయాధి. 6:1-16,17

గిద్యోను జీవిత సరళిని పూర్తిగా అంచెలంచెలుగా మార్చాడు. పిలుపులో శ్రేష్ఠత ఉంది. ప్రాధాన్యత అందుకొనే వరకు ప్రోత్సహించేవాడే మన దేవుడు. దేవుని పిలుపుతో వాగ్దానము, సిద్ధపాటు నమ్మకత్వాన్ని పొందుకొని, దేవునినే గుర్తులడిగాడు. ప్రజలలో ప్రవేశించి వారిని ప్రోత్సహించి వింతగా ఎన్నుకొని 300 మంచి విశ్వాస వీరులతో మిద్యానీయులను ఓడించి దేవుని ఘనపర్చాడు. 1కొరింధి 1:9 పిలిచిన వాడు నమ్మదగినవాడు. ప్రియ చదువరీ, నిన్ను నన్ను, తన ప్రేమను వాక్యాన్ని పంచాలని కోరు క్రీస్తుస్వరాన్ని వింటున్నావా? సాగిపో.

## నా మాట

బాల్యంలో నన్ను ప్రభావితం చేసిన మేరీజోన్స్ చాలా విశిష్ఠతగలది. ఆమె బైబిలు జీవిత గాథ 200 సంవత్సరం చరిత్రగలదైనా, నా హృదయంలో నేటికీ తాజాగా తాకుతుంది. వీరిని గూర్చి ప్రశంసలనందించే నాయీ దీనభావాలనందించిన ఆ దేవునికి నిండు కృతజ్ఞతలు. అందరికీ అన్ని పుస్తకాలు చదివే అవకాశాలుండవు. కొందరికి అందుబాటులో ఉండవు. ప్రభువు నాలో దాచిన పుస్తక పఠన తృష్ణ, ఆ తపన విభిన్న పుస్తకాల్ని చదవడం. సేకరించిన భావాలు నాలో యిముడ్చు కోలేక పంచుకోవాలనే భావంతో 6 పదులు దాటిన వయస్సులో ఎన్నో పుస్తకాలు యిష్టమైన పుస్తకాలు కొనుక్కొనో, అప్పుగా తీసుకొని, బ్రతిమిలాడి

దొంగిలించి (Buy, borrow, beg or steal) సరదాగా అనే నినాదం నా పట్ల నెరవేరింది. ఏ విధంగానైనా మంచి పుస్తకం సంపాదించి చదవాలని భావం.

అసేకరణ భావాలే యీ పుస్తక రచన. ఆ మేరీజోన్స్‌గారి చరిత్ర బైబిలు సొసైటీ వారందించగా చదివిన నేను నా వారంతా చదవాలంటే నేను వ్రాస్తున్న యీ ఆధ్యాత్మిక సత్యాలలో యిమిడ్చగల్గితే అందుబాటులో ఉంటుందన్న పేరాశతో సాహసించి సవినయంగా సేకరించిన సత్యాలు మలిచి వ్రాసి మీకరిందిస్తున్నాను. సహృదయంతో నా స్ఫూర్తిని గ్రహించి ఆదరించగలరని బైబిలు సొసైటీ ప్రచురణ కర్తలకు వారికి నా నిండు కృతజ్ఞత సమర్పిస్తున్నాను

రెండవదిగా బైబిలు పంపిణీ భావాల్ని రచించిన ఆచార్య ఎ.బి మాసిలామణి గారి భావాలు విలువైన సందేశనాత్మకంకాగా, కాపరి పత్రికనుండి సేకరించి సమకూర్చాను. యీ సందేశాన్ని కాపరి మాసపత్రికలో ధ్యానచంద్రికలో ప్రచురించారు. వారిని గౌరవిస్తూ వారి భావాలను మరొక్కసారి ప్రజానీకం ప్రశంసించే అవకాశమిచ్చిన కాపరి కార్యవర్గానికి నా నిండు కృతజ్ఞతలు. మణులలో మహామణి పూజ్యులు శ్రీ మాసిలామణిగారు వారి ప్రసంగాలు గొప్ప ప్రఖ్యాతి గాంచాయి. వారి రచనలు చిరస్మరణీయాలు. వారు మా కుటుంబ సభ్యులకు సుపరిచితులు. సి. బి. యం. మిషనుకు చెందిన వారమైనందున, కాకినాడ, సామర్ల కోట ఆధ్యాత్మికసభలకు ఆహ్వానితులై వచ్చినప్పుడు మా యింట ఆతిథ్యాన్ని తీసికొన్న తీపి జ్ఞాపకాలున్నాయి. మా అమ్మ సంతోషమ్మ గార్ని – "చెల్లమ్మా, రుచి గల భోజనం చవిచూచానని" ప్రశంసావాక్యాలు మా బాల్యజ్ఞాపకాలు. వీరి బంధుత్వాన్ని సోదరి ఫ్లారెన్సుగారి ద్వారా కాపరి పత్రికలో చదివాను. నాకు స్ఫూర్తి నిచ్చాయి. అందుకే గొప్ప పేరు గాంచిన మాసిలామణి అంకుల్ గారిని మనస్సారా అభిమానిస్తూ అభినందిస్తూ, ఆజానుభాహుడిగా, ఠీవిగా నిలిచి, నవ్విస్తూ అందించే ప్రసంగాలను జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాను.

గతంలో విజయవాడ కృష్ణానది ఒడ్డున ఏటేటా వేసవిలో జరిగే ఆంధ్రక్రైస్తవ మహాసభలలోని నిండు తనమంతా వారిదే. ప్రతిభగల ప్రసంగీకునిగా యీ తరంలో మరపురాని వ్యక్తిగా పాటలద్వారా, ప్రసంగాల ద్వారా, రచనలద్వారా తనదంటూ ప్రత్యేకమైన వ్యక్తిత్వముద్వారా విలువైన భావాల సంపుటితో తెలుగు ప్రజలను ఆనంద పర్చిన మాసిలామణిగార్కి నా నమఃస్సుమాంజలి. బైబిలు సొసైటి నిర్వహించు బైబిలు పంపిణితో చదువరులు ప్రార్థించు పార్టనర్లు కావాలనే ఆకాంక్షతో కృతజ్ఞతలు. నమఃసుమాంజలి.

**"నీ వాక్యమే నన్ను బ్రతికించెను. బాధలలో నెమ్మది నిచ్చెను.**
**నీ వాక్యం నా పాదములకు దీపము నా త్రోవకు వెలుగు"**





# అమ్మ కమ్మని మాట

యెషయా 43:4 నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి. ప్రతి స్త్రీలో దాగిన అమూల్య తలాంతులు బిడ్డల జీవితాల్లో ప్రతిబింబిస్తాయని చెప్పడానికి రాయన్ తల్లి మంచి ఉదాహరణ.

దేవునిపై అపారప్రేమ, వాక్యంపట్ల అమిత భక్తి, ఇతరుల విమర్శలకు చలించక ఆత్మ విశ్వాసాన్ని బిడ్డలలో పెంచే తల్లిగా ఎమిలి ఎంతో ఓర్పుతో తన బిడ్డను ఉన్నత శిఖరాలందుకొనే ప్రముఖునిగా నిల్పింది.

ఇటీవల BBC తలాంతుల ప్రదర్శనలో విజేతగా గెలుపొంది గొప్ప కప్పు గెలుచుకున్నాడు. న్యూయర్కులో జనాలు ఆశ్చర్యచకితులయ్యారు. రాయన్ స్వగ్రామము కిల్కనీ. కాళ్ళు సరిలేనివాడు. రాయన్‌తో మరిద్దరు బృందంగా వేదికపై సంగీతకచేరిలో జనాలను ఉర్రూతలూగించారు.

తల్లిబాల్యంలో చెప్పిన సత్యమేమనగా "బాబూ నిజాన్ని నిర్భయంగా చెప్పగల్గిన సమర్ధుడవు. కానీ నీవు పుట్టిన సమయంలో గట్టిగా అరుస్తూ పుట్టావు. నీకాళ్ళలో లోపం డాక్టర్లను ఆశ్చర్యపరచి ఆందోళన కలిగించింది."

ఫాకో మెలియా అనే వ్యాధివల్ల కాళ్ళు సరిగ్గా ఉండకపోవడం, వ్రేళ్ళన్నీ లేకుండా మూడు మాత్రమే వ్రేలాడడం తల్లిదండ్రికి కలవరాన్ని కలిగించింది. పండంటి బాబుకు యీ లోపంవల్ల నడక సరిగ్గా వస్తుందనే ఆశలేదు. డుబ్లున్‌లో పిల్లల ఆస్పత్రికి రాయన్‌ను తరలించారు. కాలం సాగింది. నడవలేని, నిలబడలేని బాబును అమ్మ నాన్న ప్రేమతో మోస్తూ పెంచారు. వింతాకృతిలో ఉన్న రాయన్ కాళ్ళను ఆ తల్లి ఎవరినీ చూడనిచ్చేదికాదు. ఆమె మనస్సులో భావన "నా బిడ్డ అందరి బిడ్డలవలె సామాన్య జీవితం జీవించాలి. ఎవరూ న్యూనతా భావంలో కాళ్ళు సరిలేనివాడుగా హేళన చేయు అవకాశం రారాదు. అన్ని అవకాశాలు అందుకొని అందరివలె జీవించాలి."

"అందరినోరు మూయించలేవు. ఎంతకాలమిలా మోస్తావు" అని తండ్రి మందలించేవాడు "నా బిడ్డ అందరివలె నడుస్తాడు. తప్పక నడువగలడు" అని

దృఢ విశ్వాసం కనపరచేది, రాయన్‌కు నడక నేర్పడానికి విశ్వప్రయత్నాలు చేసేది. 'కీ'యిచ్చి పరుగెత్తే ఆటవస్తువులను ముందుంచి నడిచి ముందుకు వస్తాడని ఆశించేది. "రా బాబు, యీ బొమ్మ అందుకో" అని ప్రోత్సహించేది. ఆ పసిబిడ్డ తల్లి ముఖంలో కన్పించే అసహాయ భావాలన్నీ గమనించేవాడు. రాయన్‌కు మూడవ సంవత్సరము రాగానే క్రొత్త ఆస్పత్రికి తీసికొనివెళ్ళారు. 1960 వ సంవత్సరంనాటికి ఆ ప్రాంతంలో చాలా ప్రముఖ ఆస్పత్రి గనుక రాయన్ నడిచే చికిత్స చేయగలరని ఆశించింది.

వైద్యపరీక్షలు జరిగాయి. బాబును బల్లపై పరుండజేసారు. తెల్లగట్టి కాగితంపై కాళ్ళ కొలత గుర్తించారు. దీని ఆధారంలో పిండికట్టు మూస తయారుచేసి ప్రయత్నాలన్నీ జరుగుతూ వున్నప్పుడు రాయన్ తల్లిని ప్రశ్నించాడు. "అమ్మా, నా చేతుల బలంతో ఎంచక్కా ప్రాకగల్గుతున్నాను యివన్నీ నాకు కావాలా? నేను నడవడానికి కాళ్ళు చాల అవసరమా?" అని అడిగాడు.

ఆ పసివాడికి మార్పు అనేది భయానకమైనదే "బాబూ, యీ చికిత్సలన్నీ నీకు మంచినడక నీయగల ప్రయత్నాలు." అన్న జవాబు నమ్మలేకపోయేవాడు.

వైద్య సహకారంతో కృత్రిమ కాలు తయారయింది. తల్లి తరుచుగా రెండు కళ్ళు మూసుకొని పెదవులు గొణుగుతూ ఉండడం తరుచుగా చూస్తున్న రాయన్ ఆ తల్లిని అనుకరించేవాడు రాత్రి సమయంలో దేవుని గూర్చి మంచి కథలు చెప్తూ ప్రార్థన చేయడం నేర్పించిన అమ్మమాటలు ఎంతో యిష్టపడేవాడు. అచ్చంగా అసలు కాళ్ళవలె నున్న తోళ్ళతో చేసిన కాళ్ళు అమర్చి, మేజోళ్ళు తొడిగి, తీసి కట్టారు. నడిచేందుకు వీలుగా రెండుకడ్డీలు సమాంతరంగా అమర్చారు. మామూలు బాలుడికాళ్ళవలె పట్టుకొని నడిపించే అనుకూలంగా ఎంతో నిటారుగా నిలబడ్డాడు. ఆ దృశ్యం చూస్తూ తల్లిదండ్రులు కళ్ళలో నీరు నిండాయి.

"అమ్మా, నేను నిలబడ్డాను." గట్టిగా అరిచి చెప్పడంతో తల్లి నవ్వుతూ చూచింది. రాయన్ జీవితంలో మొదటి మెట్టుగా మొదటిసారిగా నిలబడిన దివ్యానుభూతి. ఒక ప్రపంచములో తిన్నగా, స్థిరంగా, నిలకడగా నిలబడగలను అనే దృఢనమ్మికతో, అమ్మ నన్ను మోసే పని రాదు అనే సంతోషము. అందరి బిడ్డలవలె అవమానపడక నడిచేస్తాను అనే ధీమాతో "ఆగు ఆగు మమ్ములను పట్టుకోనీయి. త్వరపడకు" అని హెచ్చరించారు.

ఒక్కసారిగా గుండెల నిండా గాలి పీల్చాడు. తన బరువంతా ఒక్క కాలిపై మోపాడు. కుడి కాలెత్తి సున్నితంగా మోపాడు. ఆ తర్వాత మెల్లగా కాలు ఆనించాడు. తన శరీరమే తనకు బరువుగాతోచింది. ఆ విధంగా ఒక్కొక్క అడుగు వేయసాగాడు.



"అమ్మా నాన్న, నేను నడిచేస్తున్నాను అందరిలాగ నడవగల్గుతున్నాను. అంటూ అడుగులు పట్టి బలవంతంగా వేయసాగాడు.

అమ్మ నాన్నల చప్పట్లు హోరులో చిన్నారి రాయన్ పరవశించిపోయాడు. తల్లిదండ్రుల కన్నీరు దుఃఖమో, ఆనందమో రాయన్ అర్థము చేసికోలేక పోయాడు. అంతా కలిసి వారి యిల్లు చేరారు. ప్రత్యేక బూట్ల సహాయంతో దర్జాగా నడవసాగాడు. ఈ విధంగా నాల్గవ పుట్టిన రోజు వరకు ఏదో ఆధారంగా నడచిన రాయన్ ఆ తర్వాత చక చకా చురుగ్గా ప్రతీ ప్రాంతం నడిచేసాడు. పాస్టరుగారు, ఇతర సంఘస్తులు ఆశ్చర్యచకితులై పాటనందుకున్నారు.

"ఆశ్చర్య కరుడు యేసు
అద్భుత స్వస్థత నిచ్చును.
గ్రుడ్డివారికి కన్నుల నిచ్చును
కుంటివారికి నడకనిచ్చును
మరణములో విజయమిచ్చును
అద్భుత కరుడు యేసు"

రెండవ పాటగా ఓ ప్రార్థనా సుప్రార్థనా పాటపాడారు తల్లి స్వరం స్పష్టంగా విన్పించింది.

"నీ శక్తిన్ నేను మరతునా!
నా శైలమైన ప్రార్థన! నా శోకమెల్ల తీర్చెదు
విశేషమైన ప్రార్థన!!

పాస్టరుగారి ప్రసంగము వెండి బంగారములు లేవు యేసు నామమున నడువు అని పేతురు మాటకు అపొ. 8:1 దిగ్గున నడిచిన శృంగారమను దేవాలయ సమీపంలో అద్భుతము.

క్రీస్తు 38 సంవత్సరాలుగా పడియున్న బేతస్థ కోనేరువద్ద రోగిని స్వస్థపర్చుట, 18 సంవత్సరాలుగా నడుము వంగిన స్త్రీ బాగుపడుట వివరించారు.

రాయన్ తల్లి క్లుప్తంగా తన అనుభవసాక్ష్యాన్ని చెప్పింది. అందరూ కలిసి దేవుని స్తుతించి ఘనపర్చారు.

రాయన్ కుటుంబము తిరిగి వచ్చేదారిలో పోస్టాఫీసు మీదుగా రావడం, ఆ సంస్థలో పని చేసే క్లర్క్ పరుగెత్తుకొనివచ్చి పసుపు పెట్టెలో చాక్లెట్లు అందించి "అసహాయుడై నడకరాని చిన్ని డికెన్స్ యితడేనా? అని ఆశ్చర్యపడ్డాడు. రాయన్ తల్లి చెప్పిన మాట ఒక్కటే "బాబూ, నీవు ఏపనైనా చేయలేక పోయావు అంటే ఇక ఆ పని మరెవ్వరూ చేయలేరు. అందరిలాగా అన్ని పనులు చేసెయ్యగలవు."

“రాయన్ గొప్ప విశాల ప్రపంచాన్ని చూడాలి. ప్రపంచం రాయన్‌ను చూడాలి. ఇంతవరకు బయట ప్రపంచం ఏమిటో నీకు చూపలేదు. ఈ రోజే మనము బయట ఊరు చూడడానికి వెళ్తున్నాము. సిద్ధంగా ఉండు” అన్న అమ్మ మాటకు రాయన్ వింతగా ఆలోచించసాగాడు.

రాయన్ తల్లి దండ్రులు మంచి విశ్వాసులు. దైవప్రీతి, పాపభీతి, సంఘనీతి వారినియమాలు. గొప్ప ప్రేమతో తమ బిడ్డను దయగా చూచిని, మామూలు వ్యక్తి చేయగల డాక్టర్లకు జ్ఞానమిచ్చిన ప్రభుని స్తుతించి ఆరాధించడానికే గుడికి బయలు దేరారు. అందరూ మంచి వస్త్రాలు ధరించి రాయన్‌కు ప్రత్యేకంగా కొని దాచిన మంచి రంగులచొక్కా తొడిగి తల్లి రాయన్‌తో చెప్తున్న మాటలకు అందంగా నవ్వాడు.

“1. బాబూ, నీ తలపైకెత్తాలి. ఠీవిగా నడవాలి. నీకే లోపం లేదన్న భావం నీలో కలగాలి” అమ్మ చెప్పినట్లే ఎంతో హుందాగా ఆలయంలో అమ్మ చేయిపట్టుకొని నడుస్తున్న రాయన్‌ను చూచిన వీరి అరుపుల గోలతో, ఆనందించారు.

రాయన్ గంభీరంగా ఆలోచించసాగాడు. ఏదో ఒక రోజు అమ్మ చెప్పిన కథలో వలె ఏదైనా సాధించాలి అనుకున్నాడు. రాయన్ నడకను పరీక్షగా చూచే తీరు కలవరపర్చగా,

“అమ్మా, అందరూ నా కాళ్ళే గమనించడం నాకు ఎబ్బెట్టుగా ఉంటుంది.” “బాబూ, ఇక వాళ్ళు నీ కాళ్ళను వింతగా చూడడం మానేస్తారు. ఎందుకంటే వాళ్ళంతా నీధైర్యసాహసాలను, నీవు భవిష్యత్తులో సాధించే ఘన విజయాలను చూస్తారు గనుక” అమ్మ నవ్వుతూ ఆప్యాయంగా రాయన్ బుజము తట్టి ఏమీ పట్టించుకోవద్దు బాబు.

నీ కొక కథ చెప్పనా?

1. ఒక బావి ఉంది బావిలో లోపల 10 కప్పలు బెక బెక మని అరుస్తూ ఉన్నాయి. అవన్నీ కలిసి బావి వెలుపలికి రావాలని నిర్ణయించాయి. అన్నీ ఒకటి, రెండు, మూడు, స్టార్ట్ అని బయలుదేరాయి. చాలవరకు గోడ ఆనుకొని రాసాగాయి. అయితే నున్నని గోడవల్ల పడిపోసాగాయి. బావి వెలుపలిజనం గోలపెట్టి అరుస్తున్నారు. పిచ్చి కప్పల్లారా? ఎలా వస్తారు? ఎప్పటికీ రాలేరు. మీ కయినా సిగ్గు జ్ఞానం ఉందా? ఇది సాధ్యమా? కుందేళ్ళనుకున్నారా? మీరు కేవలం కప్పలే. ఇది మీరెన్నడూ సాధించలేరు. ఆగండి అని అరవసాగారు. నిజంగానే ఒక కప్ప మాత్రమై దుమికి గమ్యం చేరింది. అందరూ వింతగా చుట్టు ముట్టారు. మిగిలిన తొమ్మిది కప్పలు తొంగి చూస్తున్నాయి. విజేతగా నిల్చిన కప్ప చెప్పసాగింది.



“నాకు వినపడదు. చెముడుంది. మీ అరుపులేమీ నాకు తెలియలేదు. కప్పలన్నీ పైకిరావాలని బయలుదేరడం చూచాను
2. ఎంతో జాగ్రత్తగా నునుపులేని గరుకు ప్రాంతాన్ని తడుముతూ నెమ్మదిగా ఎగబ్రాకి, అప్పుడప్పుడు గెంతుతూ నిరీక్షణతో ఎవరివైపు చూడక సూటిగా గురి చూస్తూ గమ్యం చేరాను.” అంది.
3. బాబూ, యీ కథలో నీకర్థమైన నీతి ఉంది చూచావా?రితరులు ఉచిత సలహాలు అరుపులు జీవితంలో లెక్కచేయకు. వినికిడి లేని చెమిటి వానివలె ప్రవర్తించి నీ పని చూచుకోవాలి నీ గురి తప్పరాదు.”

ఒక సారి కృతజ్ఞతాకూటానికి అందరూ పాస్టరుగారింట్లో సమావేశమయ్యారు. రాయన్ ఠీవిగా నడుస్తూ వస్తుంటే “సున్నితంగా ఉండే మీ బాబు రాయన్ వచ్చాడు చాలసంతోషం” అన్నారు పాస్టరు.

“అయ్యా, నా బిడ్డలెవరూ సున్నితముకాదు ప్రత్యేకంగా మా రాయన్ చాల గట్టివాడు. సమర్ధుడు. దృఢ సంకల్పంగల ధీరుడు” అని రాయన్ తల్లి తిరిగి జవాబిచ్చింది. పాపము రాయన్‌కు కృత్రిమ బూట్లు అలవాటులేని నడక కాస్త ఒత్తిడికి బాధ పడేవాడు. కాళ్ళు పుండ్లు పడ్డాయి. చాల ఓర్పుతో బాధను భరించేవాడు. క్రమేణ అలవాటు చేసికున్నాడు.

అందరి పసిపిల్లలవలె చదువులో ప్రవేశం కల్గించగా, అతీత శక్తులతో ప్రతిభావంతుడుగా ఎన్నో రంగాలలో రాణించసాగాడు. ప్రతి వ్యక్తిలో లేని ప్రత్యేక తలాంతులను రాయన్‌లో ప్రభువు యిమిడ్చాడని తల్లి దేవుని స్తుతించేది. ప్రపంచ వికలాంగుల ఆటల పోటీలలో లెక్కించలేని బహుమతులను పొందేవాడు. చదువులో కూడా గణనీయమైన ఉన్నత స్ధాయిలో విజయాలు సాధించడం రాయన్ తల్లి దండ్రులెంతో ఆనందించారు.

రాయన్ భవిష్యత్తులో ఏమి సాధించాలని ఆశిస్తున్నాడో గమనించగా, డాక్టరు కావాలని. పసితనంనుండి ఆస్పత్రి జ్ఞాపకాలతో వివిధ డాక్టర్ల సంప్రదింపులు రాయన్‌ను ప్రభావితము చేసాయని వైద్య కళాశాలలో చేరి, ఆ స్థలంలో రాణించాడు. డాక్టరు వృత్తి చేపట్టినప్పటికీ తనలో దాగిన సంగీత పిపాస తొందర చేయడంలో సంగీత సాధన చేయనారంభించాడు. రాయన్‌కు సంగీతమంటే బాల్యంనుండీ యిష్టమే. వాళ్ళ నాన్నగారితో కలిసి పొలములో పనిచేయడం, పల్లెవారి పాటలు అనుకరించి పాడడం, ఆవుల గేదెల పాలు పితికే సమయాల్లో అందమైన పాటలు పాడేవారు. భక్తి నిండిన అమాయక హృదయంలో నుండి దూసుకువస్తున్న పదజాలం రాయన్ గుండెల్లో చెరగని జ్ఞాపకాలై స్వయంగా కొన్ని పల్లెపదాలతో రాగము మేళవించి పాడిన పాటలు జనాదరణ పొందేవి.

కేవలము సీదాసాదాగా పాడి నిలిచే బదులు ప్రావీణ్యత గల పాటలు లయబద్ధంగా శాస్త్రీయం పాడాలనే తపనలో డుబ్లిన్ సంగీత విశ్వ విద్యాలయంలో చేరాడు.

దైవభయం కల్గి, ప్రతిపని ఆరంభంలో ముగింపులో తల్లి కళ్ళు మూసి ప్రార్థించిన విధంలో భక్తితో దైవధ్యానం చేసేవాడు. 1981– 84 సంవత్సరకాలంలో 18 బంగారు పథకాలు సంపాదించి ప్రపంచరికార్డులు 14 సార్లు బద్దలు కొట్టాడు.

షార్టు పుట్ (Shortput)

డిస్కస్ (Discus)

జావిలిన్ త్రో (Javelin throw)

ఈ ఆటలలో విజేతగా నిలిచాడు. న్యూయార్కు ఫైరో డిపార్టుమెంటు సంక్షేమానికై పాటలు పాడే అవకాశం రాగా, ఎన్నో విలువైన భావాలతో పాటలు పాడి ఎందరినో ఆనందంలో ఆశ్చర్యంలో నింపాడు. మాజీ ప్రసిడెంటు రోనార్ట్ రీగన్‌గారి అంతిమయాత్రలో పాటలు పాడే అవకాశం లభించినందుకు దేవుని స్తుతించి ఘనపరిచాడు.

గతంలో రాయన్ తల్లి అన్న మాట అక్షరాలా నెరవేరింది.

“అందరూ చేయగలపనులన్నీ నీవు తప్పక చేయగలవు. చేస్తావు”

ఆ తల్లి నిరంతర ప్రార్థనాశక్తి రాయన్ జీవితాన్ని తాకి, ఉత్తమ విజయాలనిచ్చింది. రాయన్ తల్లి తన బిడ్డ కొరకు విజయాన్ని ఆ కాంక్షించింది. ఇలాంటి ఆశ దైవ చిత్తానుసారమై దైవ సమ్మతమైతేనే విజయవంత మవుతుంది. ఇదే ఆశ దైవదర్శకత్వంతో ఉంటే ఉన్నత గౌరవస్థానాల్ని అధిరోహించవచ్చు, అదే అనుభవం రాయన్ తల్లి చేపట్టింది.

ప్రభువుని ప్రేమించి ఆయన హృదయానికి సన్నిహితంగా ఉంటూలోక భాగ్యాలపై ధనధాన్యాలపై మనస్సు పెట్టక దైవంలో విశ్వాసముంచి జీవిస్తున్న రాయన్‌పట్ల తల్లి దేవునికి కృతజ్ఞత చెల్లించింది. దేవుడు రాయన్ తల్లి హృదయాన్ని ఆమె తన కుమారుని పట్ల ఆశయాలన్ని దేవుడే ఓ గ్రంథంగా. చదివి ప్రతిఫలమిచ్చాడు.

రాయన్ తల్లి విజ్ఞాపన ముఖ్యంగా పాఠంనేర్పుతుంది. మానవ బలహీనతల్ని గుర్తించి, ప్రభువుని ప్రేమిస్తూ తమ పిల్లలకోసం విశిష్ట భవిష్యత్తును అపేక్షించే తల్లులు అతి జాగ్రత్తగా ప్రభువు సన్నిధిలో మొఱ్ఱపెట్టాలి. తొందరపాటు పనికిరాదు.



స్వార్ధరహితమైన, భావయుక్తమైన ప్రార్థనలు చేయాలి. పిల్లలకు ఉత్తమమైన గుర్తింపు ప్రగతి యివ్వడంలో దేవునికంతా తెలుసు.

ఐరోపాలో ప్రముఖ వేదికపై రాయన్ సంగీతకచేరి అనేకులు ఆనందపర్చింది. ప్రశంసలతో నిండిన జీవితంకై దేవుడు స్తుతించేవాడు. న్యూయార్కులో మాడిసన్‌స్వేర్ గార్డెన్‌లో పాడడం గొప్ప ఆధిక్యత.

ఒకరోజు ఆ స్థలంలో పాడడానికి ఆహ్వానాన్ని అందుకోగా పాట పాడేసమయములో అమ్మమాట చెవిలో మారు మ్రోగింది.

“బాబూ, నీవు ఏదైనా చేయగలవు. చేస్తావు. అప్పటికే నాన్న పరలోకం చేరారు. అమ్మను ఆహ్వానించాడు. ఆమె ఐర్లాండులో దూరంలో నివసిస్తుంది. రాలేకపోయింది. అమ్మ ఎదురుగా కూర్చొని నవ్వుతున్న భావం కల్గింది. గాయక బృందము వాయిద్యాలు మ్రోగించసాగారు. రాయన్ పాడసాగాడు.

“నా బాల్యంలో గడిపిన నా ఊరుంది, అదంటే నాకు ప్రాణం.

నా కాళ్ళను లేపి నడిపించిన ఆ సంగీతం నా గుండెల్లో సందడినిచ్చింది.

నాన్నతో పాలుపితికిన శబ్దాలతో కలిపి పాడిన పాట మధురంగా విన్పించింది. నా ఊరు, నా బాల్యం. నన్ను ప్రేమించిన నా దైవం మరపు రానివి.

విలువైన ‘అమ్మమాట నాకు ముత్యాలమూట’

దేవుని గౌరవించేవాళ్ళతో ఆయన స్నేహం చేస్తాడు.

ఆయన వాగ్దాన రహస్యాల్ని వాళ్ళతో పంచుకుంటాడు.”

# అగాధంలో ఆణి ముత్యము

కీర్తనలు 119:8 యవ్వనస్తులు దేనిచేత తమ నడతను సరిచేసికొనగలరు? కేవము దేవుని వాక్యాధారము చేతనే. మంచి వారి సుబోధలవల్లనేకదా! లూసీ చాల గొప్ప ఉపాధ్యాయినిగా పేరు తెచ్చుకుంన్నయి. ఆమె ఎంతో ఓర్పు నేర్పుతో చేసిన సేవఫలితంగా, ఎందరో ఉన్నతి స్థితికి చేరి దేవుని ఘనపర్చుటను బట్టి లూసీ ఎంతో దేవుని స్తుతించేది. ఒక రోజు తన తరగతిలో శారా అనే అమ్మాయి క్రొత్తగా చేరింది. అందరూ లేచి  గుడ్‌మార్నింగ్ మేడమ్ అని చెప్పారు. శారా ఏమీ చెప్పలేదు సరికద, "యేయ్ నిన్నే" అని అరిచింది.

లూసీ అనుభవంలో అంత అమర్యాదగా పిలిచిన వారేలేరు. కాస్త తడబడింది. ప్రతి విద్యార్థి మనస్థితిని గమనిస్తూ ఎలా వారిలో మంచిని పెంచి, వారితలాంతులను అభివృద్ధి పరచడానికి ఎట్టి  కృషి చేయాలో దైవప్రార్థన ద్వారా వివేకాన్ని పొందేది.

శారా ప్రవర్తన ఆమెను ఆలోచనతో నింపింది. కనిపెట్టి చూచి కాలము గడిచేకొద్దీ మార్పు కన్పిస్తుందనే ఆశాభావంతో రోజూ గమనించేది.

శారా అనాథ కాకపోయినా, మేరీ అనే స్త్రీ తన భర్త మరణానంతరం పెంచుకోవాలనే కోరికతో శారాను యింటికి తెచ్చుకొని సంరక్షిస్తుంది. శారా మనస్సులో ఏదో తీరని తాపం, బాధ సుడులుతిరిగి బాధిస్తుందా? తల్లి సురక్షణ లేక ఆమె మొండితనంతో విసిగిస్తుందా?

శారాను సౌమ్యంగా మార్చేదెలా ? అనే ఆలోచన లూసీని అతిగా బాధించేది. దేవుడే ఆ శారా హృదయానికి నెమ్మదినిచ్చి మంచి మార్పు తేవాలని భారంతో ప్రార్థన చేయసాగింది. కొన్ని చెప్పుకోలేని లోపలి భయాందోళనలు, కోపం రూపంలో బాధిస్తాయని తలంచింది. ప్రత్యేకశ్రద్ధ, ఓర్పు అవసరం అని తలంచింది. ఇలాటివారిని వెన్ను తట్టి, ధైర్యంతో నిలిపి నవమార్గంలో పరిపూర్ణ వ్యక్తిత్వమున్న పరిపక్వతలో మెలిగే ప్రవర్తన కావాలని, మంచి పౌరులుగా సమాజానికి వుపయోగ పడాలని ఆమె ఆకాంక్ష. అగాధంలో ఆణిముత్యాల లాంటి ప్రతిభ ప్రతి బిడ్డలో దాగివుందని నమ్మకం. దేవుని యందలి జ్ఞానము కావాలంటే  భయభక్తులు





కావాలి. అభాగ్యులకు అండగా నిలిచే లూసీ పరిచర్యలో ఓర్పు, నేర్పు దేవుని ప్రేమ వల్ల కల్గినది. ప్రతిఫలమాసించక సన్మానాలు కోరుకోక, రహస్యమందు ప్రతిఫలమిచ్చే దేవునిపై ఆధారపడి కర్తవ్య నిర్వాహణలో నిపుణతగల లూసీ ధన్యజీవి.

ఒకరోజు శారా పెంచుకొంటున్న తల్లి స్కూలుకు వచ్చింది. లూసీని కలిసింది.

"పంతులమ్మగారూ, మా అమ్మాయి యింటిలోకూడా చాల మొండిగానే ప్రవర్తిస్తుంది. ఎంతో రుచిగా చేసిన వంటకాలన్నీ గోడమీద విసిరి పారేస్తుంది.. మాట వినదు మీతో కూడా అలాగే ఉంటుందాండీ?"

"ఔనమ్మా, మనిద్దరం కలిసి ఓర్పుతో ఆమెను సరిచేయడానికి ప్రయత్నిద్దాం. దేవునికి అసాధ్యమేమైన ఉందా ? సేన దెయ్యం వదిలించిన క్రీస్తు, కుష్టురోగులను ముట్టి బాగుచేసిన క్రీస్తు, చనిపోయిన లాజరును బ్రతికించిన క్రీస్తు, నిర్జీవమైన నిద్రాణమైన మంచిని పెంచి, చెడును క్రీస్తు రక్తంతో ప్రక్షాళన చేసి పవిత్రపరచి మంచి వ్యక్తిగా మార్చగల శక్తిమంతుని ఆశ్రయిద్దాం. మేరి తన పెంపుడు కూతురైన శారాగూర్చి వివరించింది. శారా తల్లి త్రాగుబోతు. బిడ్డ భారం బరువై విసిగుదలతో నిద్రపోతున్న ఆ బిడ్డ వీపుపై తను త్రాగుతున్న సిగరెట్టుతో కాల్చిపెట్టింది. బొబ్బలు బాధతో పెట్టిన చిన్నారి జీవితంచూచిన పాస్టరుగారు ఆ బిడ్డను తల్లినుండి సంరక్షించాడు. అప్పటికే మేరీ భర్త మరణం తర్వాత ఒంటరిగా జీవించేస్థితి చూచి, అసహాయస్థితిలో నున్న పసి బిడ్డ సంరక్షణ బాధ్యత తీసికోగలవా అని మేరీని ప్రాధేయపడగా ఆమె ఒప్పుకున్నారు. తీరా ఆనందాన్నిస్తుందన్న ఆశతో గంపెడు భారాన్ని మోస్తున్న మేరీకి నిరాశ మిగిలింది.

కనీసం ఒక్క చిన్న పనైనా సరిగ్గ చేయలేని మొండిపిల్ల.

ప్రార్థన విలువ తెలిసిన ఉపాధ్యాయిని మేరీకి ధైర్యం చెప్పి, ఏదోరీతిగా యిద్దరూ కలిసి శారా జీవితాన్ని సరిచేయగలమని, దేవుని ప్రార్థించాలని, వారి ప్రయత్నలోపం లేకుండా శ్రద్ధవహించాలని నిర్ణయించుకున్నారు.

లూసీ ఆ తర్వాత రోజు తన విద్యార్థులందరికీ  నోటీసు బోర్డుపై ప్రత్యేక ప్రకటన నిచ్చింది. ప్రతి ఏడాది కొకసారి నిర్వహించే వ్యాసపోటీలలో పాల్గొనేవారిపేర్లు యివ్వాలని, బహుమతులు చాలా గొప్పగా ఉంటాయని తెల్పింది. కొన్ని వేల మంది పేర్లు నమోదు చేస్తారు. లూసీమాత్రం తన విద్యార్థులందరికి ప్రేరణనిచ్చి సృజనాత్మకంగా నవీనభావాలతో వారి రచనలో సమర్థులుకావాలనే తపనతో తర్ఫీదు చేయడం పరిపాటి. కథలు, వ్యాసాలు ఎలా వ్రాయాలో ఆశైలిలో మెళకువలు, భావాల పరంపరను క్రమపద్ధతిలో సృష్టీకరించు విదానాలన్నీ సోపానాలుగా నేర్పించాలని, శారాను ప్రోత్సహించి ఆమె శిలవంటి కరడుగట్టిన

గుండెల్ల ఊహల్ని బహిరంగంగా వివరించే తరుణమివ్వాలని, లూసీ ఆశించింది. తనుకూడ శారాను వ్యాసరచనకై ప్రోత్సాహ మివ్వవలసినదని మేరితో సంప్రదించింది. ఒక రోజు తలవంచి మౌనంగా ప్రార్థించి శారాని తన గదికి పిలిచింది లూసీ. ఏయ్, ఎందుకు పిలిచావు? నేను పోటీలో గెలవడానికి నాకు వ్యాసరచనా విధానాల్ని నేర్పాలని చూస్తున్నావా? క్రోధస్వరంతో అరిచింది శారా.

లూసీ కాస్త తడబడింది. అనవసరంగా శారాను అడిగి ఆమెకు చిరాకు కల్గించిన అనుభవం, ఆమెను మరింత ఆగ్రహానికి గురిచేస్తుందని భయపడింది. "రామ్మా శారా దగ్గరగా కూర్చో" అన్న లూసీ దయగలమాటకు చాలా మొరటుగా కూలబడింది.

"చూడు శారా, నీవు నీ జీవితగాథ వ్రాయాలని ఆలోచిస్తూ ప్రయత్నిస్తావు అనుకుంటున్నాను. నీవెవరివి? ఎందుకిలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నావు? ఇలా వ్రాయదలస్తే, నీవు వ్రాయదలచిన మంచి కథకు భావావేశం ఉండడంకన్నా కథకు మంచి విలువైన ముఖ్యాంశాల నింపుదల కావాలి. ఈ సలహా నాకు వద్దులె అన్నట్లు తలుపు గట్టిగా మూసి వెళ్ళిపోయింది శారా. అసలు శారా మాటలు వినగల్గిందా లేదా ప్రశ్నగా ఉండిపోయింది లూసీకి. మరుసటిరోజు శారాతన కథను తనకు తోచినట్లుగా వ్రాసి లూసీ బల్లపై పెట్టింది.

కాళ్ళు టప టపా గట్టిగ కొట్టింది. విసుగ్గా నిలిచింది. కథంతా లూసీ చదివింది.

శారా గుండెల్లో బాధంతా వెల్లడించింది. లూసీ గుండె బాధతో బరువెక్కింది. ప్రఖ్యాతిగడించిన ఒక మంచి నవల పేరు చెప్పి, ఆ కథలో సంభాషణల తీరు శ్రద్ధగా వివరించి, ఆ పద్ధతిలో వ్రాస్తే బాగుంటుంది అని సలహా యిచ్చింది లూసీ.

శారా ఆ కథ ఆధారంగా ఆ తర్వాత రోజు గ్రామర్ పాఠం సిద్ధం చేసింది.

రోజుకొక పద్ధతిలో శారా తన కథను బల్లమీద ఉంచసాగింది. కథలూసీ చదివినంత సేపూ కాళ్ళు గట్టిగా కొట్టుతూనే ఉండేది.

శారాకు ఎలానేర్పాలో ఆ నేర్పుకై ఎన్నో పుస్తకాలు చదివి, దేవుని ప్రార్థించింది.

"ప్రభువా శారాలో మార్పుకై, నేను ఎలా సిద్ధపడగలనో నేర్పండి", శారాను ఎవరైన గమనించి చూస్తే చాల ఆవేశపడేది.

అందరినీ "ఏయ్, నిన్నేపిలిచేది" అని అసభ్యంగా పలకరించడం మానలేదు. మేరీ, లూసీల ప్రార్థనాఫలితంగా క్రమేణా శారాలో స్వల్పంగా మార్పు రాసాగింది. పాఠాలలో యింటిపని శ్రద్ధగా చేయడం, పరీక్షలలో మంచి మార్కులు పొందడం మేరీ లూసీలకు ఆనందాన్నికల్గించాయి. ఎట్టకేలకు ఒక మంచి కథ





తయారవడానికి ఆరువారాలు పట్టింది. వాస్తవమైన సంభాషణలు భావోద్రేకాల సంఘటనలను స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు నేర్పరిగా వ్రాసినట్లు స్పష్టమయింది.

శారా మొరటు ప్రవర్తనలో మార్పులేదు కానీ, చాలవరకు సౌమ్యంగా మాట్లాడడం నేర్చుకోగల్గింది. ఒకరోజు శారాను దగ్గరగా పిలిచి శారా, నీ గొంతులో గంభీరత, నీ వాస్తవమైన మాటతీరు నాకు నచ్చాయి. "మేడమ్, థ్యాంక్సు." అంది. ఏయ్, నిన్నే అన్న పిలుపునుండి మేడమ్‌గా మారిందని లూసీలో లోపల ఆనందించింది. "సరే శారా, నీ కథ ఎక్కడ నుండి వచ్చిందంటావు?" అందుకు శారా "నా కథకు మూలం కేవలం ప్రేమించబడలేని కారణమే. నన్ను ఎవరూ నమ్మలేని కారణం కూడా" అంది.

"ఆహా, ఒక్కసారి ఆలోచించు, నిన్ను పెంచుతున్న మేరీ, నేను నిన్ను నమ్ముతున్నాము ప్రేమిస్తున్నాము.

"ఏది ఏమైనా మనుష్యులను నమ్మడం చాల కష్టం. ఎప్పటికైనా వాళ్ళు కించపరిచి హీనంగా చూస్తారు" అంది శారా.

ఒకరోజు తరగతిలో ఒక్కొక్కరిని తమ కథలను చదవవలసిందిగ లూసీ కోరింది. కొందరు చదువసాగారు. అంతలో శారాలేచింది. నా కథ నేను చదువతాను అని లేచింది. అందరూ వింతగా చూచారు. అకస్మాత్తుగా నిశబ్దంగా ఉండి వినసాగారు. చాల అర్ధవంతంగా భావయుక్తంగా శక్తినిండినట్లుంది. ప్రతి వ్యక్తిని కదిలించింది. అందరి కథలు సేకరించి ఒకరోజు ఎంపికకై లూసీ పోస్టుచేసింది.

ఎందుకో శారా కథలు యింకా అపరిపక్వ జ్ఞానంతో వ్రాసిన తీరుగా లూసీకి తోచింది. ఎంపికలో అపజయాన్ని శారా ఎదుర్కోగలదా? శారా పరిస్థితి ఎట్లుంటుంది? తిరస్కారాన్ని తట్టుకోగలదా? ఇలా ఆలోచిస్తూ ఆ రాత్రి లూసీ, పోటీ నిర్వాహకుడైన డైరక్టరు గార్కి ఫోను చేసింది. "అయ్యా, మీ అనుగ్రహంకావాలి. శారా కథ చాల హృదయ విదారకమైన చరిత్రగలది. ఏ పసిపిల్ల ఎదుర్కోలేని నిరాదరణ అనుభవించింది.

మీ ఎంపికలో శారా విజేతకాక పోవచ్చు. ఆమె కథ గుర్తింపు పొందేరీతిగా, ఒక చల్లని చక్కని ప్రశంస లేదా అభిమానిస్తూ ఒక మంచి మాట, ఏదైనా ఆమెకు ఆనందాన్ని కల్గించేలా చూడాలి." అని ప్రాధేయపడి అడిగింది.

"సరేనండి. మా నిర్వాహకుల ఆమోదంతో మంచి ఉత్తరం వ్రాసి పంపగలను" అన్నాడా అధికారి.

సరిగ్గా మూడు వారాలు గడిచాయి. పోస్టులో వచ్చిన ఉత్తరాలలో లూసీకి డైరక్టరు గారు వ్రాసిన మాట ఒక్కటే. "లూసీ గారూ చాల అత్యవసరమైన విషయాలు సంప్రతించడానికి తక్షణం ఫోనుచేయవలసినది." అలాగే లూసీ

ఫోన్ చేసారు. “అమ్మా మీ స్కూలు విద్యార్థినికి ద్వితీయ స్థానం లభించింది. మరి శారామాటేమిటండి? అని ఆత్రంగా అడిగింది లూసీ కాస్త నిరుత్సాహపడి. కానీ వెంటనే ప్రశ్నించింది. కనీసం శారా కొరకు ఒక ఉత్తరమైన వ్రాసారా? నేను అడిగింది మీకు గుర్తుందా?

‘‘నేను గుర్తుంచుకోనవసరము లేదమ్మా శారాకు తృతీయ బహుమానాన్నిచ్చారు. ఆమె కథ అందరి హృదయాలను కదలించేసింది. చాల శక్తివంతంగా భావోద్రేకాలతో స్పష్టంగా వ్రాసిన నేర్పుచూచి సంబరపడిపోయాము.

కథలో భావాలు వాస్తవంగాఉన్నాయి. ఆమె పరిస్థితులన్నీ గమనించాము. రెండువందల ఏభై డాలర్లు పారితోషికంగా, అవార్డు యివ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించాము.

ఇది ఒక అద్భుతము. మీరు నాతో చెప్పిన విషయము ఎన్నిక చేస్తున్న కమిటీ సభ్యులతో నేను సంప్రదించలేదు. ఆ అవసరత రాలేదు. వెంటనే లూసీ ప్రయిజ్‌దలార్డ్ అని ఆనందంగా అరిచింది. ఈ అద్భుత ఘడియ ఆమెను ఆశ్చర్యంతో పరవశింప జేసింది. ప్రభుని స్వరంతో గుసగుసగా మాట్లాడిన భావాలు కలుగగా కళ్ళుమూసి స్తుతించింది.

“ నీవు నా ప్రియకుమార్తెవు నీ పనియందు నేను ఆనందిస్తున్నాను. భళానమ్మకమైన దాసురాలివి ఉపాధ్యాయవృత్తిలో రాణించడానికే నిన్నాస్థలంలో శారాలాంటివారిని తర్ఫీదు చేయడానికి అగాధంలో ఉన్న శారాని ఆణిముత్యంగా మరలచడానికే నిన్ను ఏర్పరచాను. ఎందరినో సానబెట్టిన వజ్రంగా తయారు చేయడానికి మంచి తలాంతులనిచ్చాను. పేదబిడ్డలపై, అయోగ్యులపై నీవు చూపు ప్రేమ, నా ప్రేమకాదా? నన్ను నీవెంతో ప్రేమిస్తున్నావు నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే మాట సార్ధకం చేసావు. బీదవానికి చేసే సహాయం నాకు అప్పిచ్చినట్లే సుమా నీ ప్రయాస నాయందు ఏనాడూ వ్యర్ధంకాదు. ప్రతిఫలమిచ్చే గొప్ప దేవుడను నేనున్నాను. మరిన్నో తలాంతులనిస్తున్నాను నీ జీవితం సార్ధకం చేసికో సదాకాలం నీతో యుగయుగములు తోడుగా ఉంటాను. నాప్రియ లూసీ నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీవే ఉత్తమ ఉపాధ్యాయినివి.”

కృంగినవారు లేవనెత్తబడి, పడిపోయిన వారు ఉద్ధరించబడి, అధములు అధికులై, పిరికివారు ధైర్యవంతులై, శత్రువులు స్నేహితులై, పాపులు పరిశుద్ధులై, రోగులు ఆరోగ్యవంతులై, పామరులు పండితులను తలపించువారై, విద్యాహీనులు జ్ఞానులై, సత్య సువార్త ఉద్యమకారులై శ్రమించే విశ్వాసులు కావాలి అట్టివిశ్వాసివిగా నిలుస్తావా?





## కాదేమీ దేవుని కనర్హం

**ఫిలిప్పీ 4:13 నన్ను బలపరచువానియందే సమస్త చేయగలను**

ఒక ఆనామక స్త్రీ 91 సెంట్లు ప్రభువుకిచ్చి ప్రార్ధించగా విరిచి ఆశీర్వదించిన రీతి ఐదురొట్టెలు రెండు చేపలదీవెన దాగి ఉంది.

అది ఆదివారం ఉదయం సుజానా చాల బద్ధకంగా పడకపై ముసుగు తన్ని పండుకొని ఆలోచించ సాగింది.

“చర్చికి వెళ్ళాలి. త్వరగాలే” మెల్లని స్వరం చెప్తున్న ఆలాపన. వెంటనే లేచి, మంచుకురిసే వేళ చర్చికి సిద్ధమయింది. వెనుకగ వున్న బెంచీపై కూలబడింది. కనుచూపు మేర నోటీసు బోర్డుపై చూచింది.

‘‘బైబిలు పఠనం తరగతులు ఆరంభం కానున్నవి’’ ఒక్క వారం సమయముంది. అల్పాహారం యిస్తారు. వాలంటీర్లు కావాలి అన్నారు. “ఆహా, అది నాకుకాదులె అని తలంచింది. ఎందుకనగా ఆమెకు యింటిపనులు చక్కపెట్టుకొనే తీరికే లేదు. పాస్టరుగారి ప్రసంగాన్ని శ్రద్దగా వినసాగింది. మనమంతా దేవుని రాజ్యవారసులం ఆయన రాజ్య వ్యాప్తికై నీ కృషి ఏది?

ఆ ప్రశ్న సుజానాను సూటిగా తాకింది. “దేవుని కొరకు ఏమిచేయగలను? అని ఆలోచించసాగింది.

పాస్టరుగారు జేబులో చేయిపెట్టి ఒక నాణెం తీసారు. యింకా కొన్ని నాణాలు తడిమి తీయగా. 50,25,10,5,1 మొత్తము 91 పెన్నిలు యీ మొత్తముతో ఏదైన చేయగల వారున్నారా? అని సవాలు చేసారు అకస్మాత్తుగా ఒక చేయి పైకి లేచింది. అది సుజానాదే. “ప్రభూ, నా చేయి పైకి లేచింది. నేను చేయగలనని నీవు సహకరిస్తే నే చెప్పగలను. నీవు నాతో ఉండు” అని ప్రార్ధించింది. పాస్టరు గారు సుజానాను వేదికపైకి ఆహ్వానించి ప్రార్ధించి 91 పెన్నీలు అందరి ముందు అందించారు.

నెమ్మదిగా యిల్లు చేరింది. తన స్నేహితులతో సంప్రదిందచడానికై ఫోన్లు, ఇ మెయిల్ ఆరంభించి ఉచిత సలహాలకై వేచి వుంది. కొన్ని గంటల వ్యవధిలో ఎన్నో సలహాలను పొందింది.

91 సెంట్లు సొమ్ము 91 రకాల ప్రణాళికలు రూపొందించవచ్చుననే నిర్ణయం జరిగింది. దేవుని పేర దయగల పనులు 91 నిర్వహించడం ఎట్లు? సమాజసేవ దేవుని సేవ గనుక తీవ్రమైన ప్రచారం జరిగించారు. ఎవరెవరో దేవుని సేవకొనసాగించుడని ప్రోత్సహిస్తూ డబ్బు పంపించసాగారు. ప్రప్రథముగా ఆకలిగొన్నవారికి, సరియైన నివాసం లేని వారికి సహాయ సహకారాలందించాలి. మరొక బృందము అత్యవసర వస్తువులు దానంగా అందించారు. మరి కొందరు తినుబండారాలు అన్నీ సమకూర్చారు. దేవుని వాగ్దానాలు చీటీలు వ్రాసారు. వీటన్నిటినీ ఒక్కొక్క వాగ్ధానం ఉంచి చిన్న చిన్న విడి విడి సంచులలోకి సర్దారు. అవన్ని అత్యవసరతలో ఉన్న వారిని వెదకి కనుగొనడం, అందించడంలో ప్రతి ఒక్కరూ సమర్ధవంతంగా వారి పనులు ప్రభువు పేర చేయడానికి ఉత్సాహాన్ని చూపించారు. సుజాన నాన్నగారు గతంలో మిలటరీ ఉద్యోగి. దేశ సంక్షేమానికై వారు చూపిన భక్తి విశ్వాసాలను త్యాగం జ్ఞప్తికై తెచ్చుకొని, వృద్ధాప్యంలో ఉంటూ అంగవైకల్యం కల్గినవారు, జీవనోపాది లేక బాధితులైన సైనికులెందరెందరో ఉన్నారని తలంచి వారి చిరునామాలు సేకరించి, వారికి వందనాలు అభినందన వివరించే కార్డులు పంపేకార్య క్రమముచేపట్టారు.

యుద్దంలో శ్రమిస్తున్న యిరాక్ వారికి పుస్తకాలు, వీడియోలు, కాండీలు వారికవసరమయ్యే సామగ్రి, యవ్వనస్తుల క్లబ్బు కార్యక్రమాలు నిర్వహించేవారి సహకారంలో చేయందించారు.

పసిపిల్లలకు చిరునవ్వు అందించే బహుమతులు బొమ్మలు, ఆటవస్తువులు వివిద వ్యక్తుల నుండి సేకరించి ఎవరికి పంపడం ఉచితమో చూచి వారి కందించి ఆనందపర్చేవారు. యిలా లెక్కిస్తే ప్రతి చిన్న కార్యక్రమానికి దానికి 91 పనులు పూరించి. అతి సమర్ధతతో అంకురిత దీక్షతో అవిరామంగా కృషి చేసి పూర్తిచేసారు.

గత ఆదివారం సుజానా, పాస్టరుగారి చేతినుండి అందుకున్న 5 నాణేల విలువ 91 సెంట్లు, ఆ సంఖ్యను 91 స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ప్రభువుపేర చేయడం. ప్రతికార్యక్రమము ఆరంభం ముగింపు సమిష్టిప్రార్ధనలు జరగడము, కలిసి సమిష్టిగా పని చేయడంలో ఉండే ఆనందం వారిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కల్గించింది.





1. నానామమున గిన్నెడు చల్లనీళ్ళు ఇస్తే ప్రతిఫలం ఉంది.
2. నలిగినవారిని దృఢపర్చడానికి నడుము కట్టాలి అని నిర్ణయించారు.

అవసరములో ఉన్న అనాథ స్త్రీలకు (ఒంటరిగా) బిడ్డల సంరక్షణ భారమైన (విడాకులుపొంది) తల్లులకు బిడ్డలు దూరమైన వారికి, అనారోగ్యంలో ఉన్న వృద్ధులకు, అంగవైకల్యంలో నడవలేని అసహాయులకు, జీతం కట్టలేక, నిత్యావసరాలు లోటైన బీద కుటుంబీకులకు, వీరికి సమృద్ధిగా సహాయమందిన సమయంలో, వారికళ్ళల్లో మెరపు, వారి కృతజ్ఞతాపూరిత స్పర్శతో చేసిన వందన సమర్పణ, కృతజ్ఞతల ఆనందంలో కొందరు నీరు నిండిన చెమ్మగిల్లిన కండ్లతో మెడపై వాలి రోదించినప్పుడు దైవవాక్యంలో మత్తయి 5:32. వారు ఆకలిగొనుట చూచి యేసు చలించారు అనేపదాన్ని జ్ఞప్తితెచ్చుకున్నారు. వీరంత దావీదుకుమారుడా మమ్ము కరుణించు అని అరుస్తున్న స్వరాలకు ప్రతి స్పందనగా దయపూరిత కార్యాలు చేస్తూ, అదృశ్యంగా క్రీస్తు చూస్తున్న అనుభూతి పొందారు. ఒక్కొక్కరి కన్నీటి గాధలు, మరువలేని ఘట్టాలుగా వాలింటర్లందరూ హృదయంలో భద్రపరచుకొని విజ్ఞాపన ప్రార్ధనలు చేయసాగారు. అంతటా ఆత్మీయంగ ఉజ్జీవ వాతావరణం నెలకొంది.

సుజానా, ఆ నెలాంతరం 91 కరుణాయుత కార్యక్రమాల పట్టిక రిపోర్టు వ్రాయడానికి చల్లని వేళ ఆరుబయట కూర్చుంది. పక్షులు అందంగా కిల కిలా రావాలు చేస్తున్నాయి. వర్షం వెలిసి మట్టివాసనలు ఘుమాయింపు అపురూపక్రీస్తు ప్రేమను తాకిన అనుభూతి నిచ్చాయి. ప్రార్ధించసాగింది. "ప్రభువా, నీవెంతో మంచి దేవుడవు. ఈ నెలంతా నన్ను నీ సేవలో తరించే ధన్యతనిచ్చావు, పుచ్చుకొనుట కంటే ఇచ్చుటలో శ్రేష్టత తెలిపావు. ఇతరుల శ్రమలు బాధలు పంచుకొనే కృపనిచ్చావు, కలిసి పనిచేయుటలో ప్రార్ధించుటలో, విజ్ఞాపన చేయుటలో మేళకువగల ఫలాన్నిచ్చావు. అవసరతలో నున్నవారికి సహాయమందించి, వారి వదనాల్లో ఆనందాన్ని చూచే భాగ్యాన్నిచ్చావు. నీ ప్రేమ బలవంతం చేస్తూ అనాధలకు ఆలంబనగా నిలిచే ధన్యత నిచ్చావు. నీ సేవలో తరించే భాగ్యాన్నిచ్చావు. 91 పద్దతులలో సేవ చేయ అవకాశాలనిచ్చి నన్ను నీ సాక్షిగా నిలిపావు. వందనాలు ప్రభూ, శతకోటి వందనాలు."

దేవుడు ఎందరినో ఆయన సేవకై వాడుకొన్నారు. నన్ను కూడా వాడుకున్నందకై వందనాలు. అని స్తుతించింది.

| | |
|---|---|
| నోవా | మద్యం త్రాగినవాడే |
| అబ్రహాము | బహువృద్ధుడే |
| యాకోబు | మోసగాడే |
| యోసేపు | నిందలపాలైనవాడే |
| మోషే | హంతకుడే |
| గిద్యోను | భయంగల పిరికివాడే |
| సంసోను | శరీరాశ గల ప్రేమికుడే |
| రాహాబు | వేశ్యయే |
| యిర్మియా | చిన్నవాడిని అన్నవాడే |
| దావీదు | పాపములో పడినవాడే |
| ఏలియా | నిరుత్సాహపడినవాడే |
| యోనా | పారిపోయినవాడే |
| రూతు | ఒక విధవరాలే |
| యోబు | అన్నీ పోగొట్టుకున్నవాడే |
| పేతురు | బొంకినవాడే |
| పౌలు | పొట్టివాడే |

సుజానా సామాన్య గృహిణీగా సమయం లేని అనామక మహిళను వాడుకున్న దేవుడు నిన్ను నన్ను ఆయన సేవకై వాడగలడు. అట్టిసేవకై నీవు సిద్ధమా? నీవు సంసిద్దమా? సుజానా సేవలకు ప్రతిఫలంగా స్నేహితులు శుభాకంక్షలు పంపారు. దేవుడు నిన్ను దీవించును గాక.

1. A WISH TO A FRIEND

   May you be blessed with all things good.

   May your joys like stars numerous to count

   మేలైన అనుభవాలతో దేవుడు నిన్ను దీవించాలి.

   నీ సంతోషాలన్నీ లెక్కలేనన్ని నక్షత్రాల సంఖ్య మించాలి.

2. Victories be more abundant than all the ground of sand on the beaches long on oceans in the world.

   నీకు మరెన్నో విజయాలు సమృద్ధిగా కలగాలి. ఎన్నెన్నో విజయాల సంఖ్య సముద్రపు ఒడ్డునున్న యిసుక రేణువులను మించాలి. ప్రపంచంలో మహా సంద్రం ఒడ్డునున్న యిసుక రేణువుల సంఖ్యను కూడా మించాలి.

3. May the lack of struggle be absent from your life.

   May the beauty or order each day; be gone constant companion

   నీ జీవితంలో పోరాటాలన్నీ దూరమవ్వాలి. అన్ని అందాలు, క్రమాలు నీకు తోడుగ ఎల్లప్పుడు ఉండాలి.

4. May each path way you choose lead be pure and good and lovely.

   May every doubt & fear be replaced by a deep abundant twist.

   నీవు ఎన్నుకున్న మార్గము సత్యానికి పవిత్రకు దారి తీయాలి. అది ప్రేమమయమై మంచిదేకావాలి. ప్రతి సంశయాలు, భయాలు బదులుగా నిండైన నమ్మకాలుకావాలి. పైనుండి గొప్ప శక్తి నిన్ను ఆవరించి నిలకడగా నిలిచేలోతైన నమ్మకం కావాలి.

5. When there is darkness & stroms of life are there,

   May the light at the core of your being illuminate the world.

   నిన్ను చీకటి ఆవరించిన వేళ,పెనుతుఫానులు జీవితంలో ఎదురైతే నీలో దేవుడు వెలిగించిన దీపపుకాంతిలో ప్రపంచాన్ని వెలుగుమయం చేయాలి.

6. May you always be loved measured beyond measure & love can conditionally in return,

   May you always be ful provided & cared in the arms of God like the cherished child in the arms.

   ఎల్లలులేక ప్రేమించబడే అనుగ్రహం నీవు ఎల్లవేళలా పొందాలి. తిరిగి అందించలేని నియమాలు లేని ప్రేమ నీకు అందాలి. నీకు ఎల్లప్పుడూ భద్రత కల్గి, దేవుని హస్తాలలో పసిపిల్ల తల్లి ఒడిలో సురక్షితంగా నిద్రించిన రీతిగా నీవు దేవుని హస్తాలలో నిశ్చింతంగా నిలవాలి.

7. When you are templed to judge may you be reminded that you are also one among many .

   May the love flows best when flowed freely

   నీకు శోధనలు కల్గి నిన్ను నిలదీసే పరిస్థితులు కల్గితే ఎందరో అట్టి పరిస్థితులు కల్గిన వారిలో నేనూ ఒకడినే అనే భావం ధైర్యం కల్గించాలి.

8. May you be always after sorrow, music & laughter launch
May rainbow follow your sorrow
May gladness wash away every disappointment
May every joy dissolve sorrow
May love ease every pain
May every wound giving wisdom
May every fight bring triumph with every panic
నీవు ప్రతిదినం, ఆనందగానాలతో తేలియాడాలి. నీ చింతలకు బదులు
ఇంద్ర ధనుస్సనే హరివిల్లు రావాలి.
సంతోషమనే సముద్ర కెరటాలు
నీ నిరుత్సాహాలను పారద్రోలాలి.
నీ బాదలన్నీ ఆనందంలో కరిగిపోవాలి
ప్రతి మానసిక గాయాన్ని ప్రేమ కప్పాలి.
బాధ తీవ్రత సమసిపోవాలి.
ప్రతిగాయము జ్ఞానానివ్వాలి
ప్రతి పోరాటం నీకు ఎనలేని ఘన విజయాలివ్వాలి.

## గొప్ప సేవ చేసిన సుజానాకు జవాబుగా అందిన శుభాకాంక్షలు

1. ఇదే నా నిండు హృదయంలో కాంక్షించే శుభాకాంక్షలు. నీవు ఈ అనుభవాలన్నీ అందుకొని యితరులకు అందించాలి.
2. ప్రతిదినమూ ఆనందగానాలతో తేలియాడాలి.
నీ చింతలకు బదులు ఇంద్రధనస్సునే హరివిల్లు రావాలి.
సంతోషమనే సముద్ర కెరటాలు నిరుత్సాహాన్ని పారద్రోలాలి.
నీ బాధలన్నీ ఆనందంతో కరిగిపోవాలి.
ప్రతి మానసిక గాయాన్ని ప్రేమ కప్పాలి.
బాధతీవ్రత సమసిపోవాలి.
ప్రతి గాయము జ్ఞానాన్నివ్వాలి
ప్రతి పోరాటమూ నీకు ఎనలేని ఘనవిజయాలనివ్వాలి.

ఎల్లలు లేక ప్రేమించబడే అనుగ్రహం నీవు ఎల్లవేళలా పొందాలి.
తిరిగి ఆనందించలేని నియమాలు లేని ప్రేమ నీకు అందాలి.

నీవు ఎల్లప్పుడూ భద్రతకల్గి దేవుని హస్తాలలో పసిపిల్ల తల్లి ఒడిలో సురక్షితంగా నిద్రించినరీతిగా దేవుని హస్తాలలో నిశ్చింతగా నిలవాలి.

నీకు శోధనలు కల్గి నిన్ను నిలదీసే పరిస్థితులు కల్గితే ఎందరో అట్టి పరిస్థితులు కల్గినవారిలో నేనూ ఒకడినే అనే భావం ధైర్యపరచాలి. ఉచిత ప్రేమ ప్రవాహంలో నీవెప్పుడూ తేలియాడాలి. మేలైన అనుభవాలతో దేవుడు నిన్ను దీవించాలి. నీ సంతోషాలన్నీ లెక్కలేనన్ని నక్షత్రాల సంఖ్య మించాలి.

నీకు మరెన్నో విజయాలు సమృద్ధిగా కలగాలి.

విజయాలసంఖ్య సముద్రపు ఒడ్డునున్న యిసుక రేణువులను మించాలి.

నీ జీవితంలో పోరాటాలు దూరమవ్వాలి.

అన్ని అందాలు క్రమాలు నీకు తోడుగా ఉండాలి.

ప్రియ చదువరీ, మంచి విశ్వాసిగా మంచి అనుభవాన్ని పొందుకో! మంచి సాక్షిగా సాగిపో. ప్రభువు మిమ్ము దీవించుగాక. ఆమెన్

# నీ జీవితంలో గమ్యంబు ఏది?

మత్తయి 6:21 నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును.

నీ జీవితంలో ప్రాముఖ్యమైన విషయాలు ప్రక్కననెట్టి, అత్యవసరాలు మనస్కరించడం సరికాదు.

ధనము అంటే నీ హృదయము యిష్టపడే వస్తువు. అది విలాసాలుకానీ, చెడుస్నేహాలు కానీ, మరేదన్నా కావచ్చు.

నేటి యువతకు సరియైన జీవిత గమ్యంవైపు నడిపే మార్గదర్శకులు కరువయ్యారు. నేటి మారణహోమాలు విచ్చిన్న కుటుంబాలు, కుటుంబాల్లో ప్రేమరాహిత్యం, వెల్తి, దిగులు, బాధలు, చింతలు వీటితో ప్రతి గృహం, సమాజం ఉక్కిరిబిక్కిరై నలిగి పోతుంది. దీనికి విరుగుడు ఉందా?

కొందరు యువకులకు ప్రబోధంచేయాలని ఆశించిన ఒక ప్రొఫెసరుగారు బల్లపై కొన్ని వస్తువులనుంచాడు.

మొదటిగా ఒక పెద్ద పంచదార జాడీని పెట్టి, పిడికిలిపట్టే బంతులనందులో వేసాడు. జాడీ నిండింది. విద్యార్థులను ప్రశ్నించాడు. "జాడీనిండిపోయిందా? సరిగ్గా చూడండి."

ఓ.... నిండా ఉన్నాయి, ఖాళీ ఏమీలేదన్నారు. బల్లక్రిందనుండి సన్నని రాళ్ళను తెచ్చి బంతుల సందుల్లో నింపాడు. మరలా ప్రశ్నించాడు. జాడీ నిండిపోయిందా? ఓ .... అన్నారు. కొందరు లేదన్నారు. మరొక పర్యాయం కొంత మెత్తని యిసుక తీసికొని పెద్దబంతులు, చిన్న రాళ్ళమధ్య పోయసాగాడు. జాడీ పట్టింది. మరలా ప్రొఫెసరుగారి ప్రశ్న అదే. జాడీ నిండిందా? కొందరు ఔనన్నారు. కొందరు లేదన్నారు. మరొకసారి బల్ల క్రింద ఉన్న గ్లాసులో కాఫీ ద్రావకాన్ని పోయసాగారు. జాడీ యింకా గ్రహిస్తూనే ఉంది.

ఓ అన్న వారంతా ఆశ్చర్యపడసాగారు. లేదన్నవారికి ఏమీ అర్థంకాలేదు. ప్రొఫెసరుగారు జీవిత సత్యాలను చెప్పసాగారు.



1. నీ జీవితములో ఎన్నివిధాల కార్యక్రమాలతో నింపుకున్నా సరే, యింకా మరికొన్ని కలుపుకొనే అవకాశాలు మెండుగా ఉంటాయి అన్న విద్యార్థుల జవాబుకు బదులుగా, నీవు ముందుగా పెద్ద బంతులతో ఆ జాడీకి ప్రప్రథమ స్థానమిచ్చి నింపాలి. ఆ తర్వాత నింపాలంటే నీకు ఏమాత్రం కుదరదు. నీ జీవితంలో పెద్ద బంతులనే అంశాలు ఏమున్నాయి? నీ జీవిత గమ్యం ఏమి? నీ కర్తవ్యాలేమి?

దేవునికి ప్రప్రథమ స్థానాన్నిచ్చి, ఆయన నీ హృదయ పీఠంపై ఆసీనుడయ్యేలా ప్రేమించి నీ జీవిత తాళం చెవి ఆయనకే యిచ్చి, నీ హృదయగదుల్ని ఆయనే నింపేలాగా చూచుకోవాలి. మంచి వినోదాలకు సమయమివ్వాలని అర్థము. నీకు సంతోషాన్ని పంచే అనుభవాలు నిర్ణయించుకొని ఆనందించాలి. నీ బిడ్డలతో సమయాన్ని పంచుకో ఆరోగ్యసూక్తులను పాటిస్తూ డాక్టర్ల సలహాలనూ ఎల్లప్పుడూ తీసికొవాలి, ఎందుకంటే ఆరోగ్యమే మహాభాగ్యం.

నీ భర్త లేదా భార్యతో సరదాగా మంచి హోటల్లో నెలకొక సారయినా డిన్నర్ తీసికొని సంతోషంగా మనస్సు విప్పి మాట్లాడుకో. నీ స్నేహితులతో బంధువులతో, హాయిగా గడిపేలా ఆహ్వానించు లేదా ఆహ్వానాన్ని స్వీకరించు. నీ యింటిని పరిశుభ్రంగా ఉంచుకో. నీ తోట పనిపై శ్రద్ధపెంచుకో. వీటన్నిటికి మించి పెద్దబంతులనే ప్రాముఖ్యమైన విషయాలతో అతిప్రధానమైన దేవుని సన్నిధిని వెదకు. ఆయన రాజ్యాన్ని మనస్కరించు. మిగిలినవన్నీ దేవుడే సమకూర్చగలడని విశ్వసించు. నీ గమ్యం పరలోక రాజ్యవారసత్వమని నమ్మి నిత్యజీవిత యాత్రలో క్రీస్తుకు సాటి ఎవరు? అని ఆలోచించు. ఆయన నడిచాడు కెరటాలపై నిన్ను నన్ను నడిపించు చుక్కాని క్రీస్తే. ఆయన కృపలన్నీ లెక్కించ తరమా? ఆయన కు మనమేమైనా అర్పించ తరమా ? ఆయన కొరకేమి చెల్లించగలము? అని గ్రహించు,

స్తుతి పాత్ర చేబూని కృతజ్ఞత చెల్లించ గలము. నేటి యువతకు నిరాశ, ఆవేశాలు ఎక్కువ. వీరిని సరిచేయడానికొక మార్గముంది. ఆ తర్వాత నీ కుటుంబము. నీ బిడ్డలు, నీ ఆరోగ్యము నీ స్నేహితులు. నీవిష్టపడేవిషయాలనే బంతులతో నీ జీవితాన్ని నింపుకోవాలి. వీటిలో జీవితం నిండినట్లే కన్పిస్తుంది.

2. చిన్న చిన్న రాళ్ళు నీ ఉద్యోగం, నీ యిల్లు, నీ కారు, నీ యింటితోట, నీ విలాసాలు, నీ ప్రయాణాలు యిలా రెండవస్థానమిచ్చే కార్యక్రమాలు తప్పవు.
3. మూడవది యిసుక వంటి చెత్త కార్యక్రమాలు వెన్నంటి ఉంటాయి. కాలయాపన చేసే చెత్త సాహిత్యాలు, సినిమాలు, టివి కార్యక్రమాలు,

వింతలు వినోదాలు. ఇవన్నీ కాలాన్ని సద్వినియోగం చేసే కీలకాలు ఇసుకకు, చిన్నరాళ్ళకు, ముఖ్యమైన బంతులకు ఖాళీదొరకదు. నీ సమయమంతా నీ శక్తులన్నీ చిన్న విషయాలకై మనస్కరిస్తూ ప్రాముఖ్యమైన జీవితగమ్యాన్ని చేరనీయకుండా చేస్తాయని గుర్తించాలి.

4. ముఖ్యమయిన బంతులనే మంచి విషయాలకు ప్రప్రథమస్థానాన్నిచ్చేలా జాగ్రత్తపడాలి. "కాఫీ అంటే ఏమిటండీ" ? విద్యార్థుల ప్రశ్న. జవాబుగా ఎన్నిబంతులున్నా, రాళ్ళున్నా, ఇసుక ఉన్నా, కాఫీకి స్థలమున్నట్లు నీ మంచి స్నేహితులతో మంచిని పంచుకొవడానికి నీ కాఫీ పంచుకోవడానికి సర్వదా తోడుండే విధంగా ఖాళీ ఉంచుకోవాలని అర్థము.

ఒక సంపన్న కుటుంబంలోని నలుగురు ఆడపిల్లలకు కావలసినంత ఆస్థిఉంది. తినడానికి ఎంతో ఉంది. కట్టుకొనే బట్టలకు లోటు లేదు. విలాసాలకు వినోదాలకు అంతులేదు. ప్రేమించేతల్లి దండ్రులు బంధువులు స్నేహితులున్నారు. అయితే నేమి? వారికి ఒకటే లేదు తృప్తి. యింకా ఏదోకోరుకోవాలనే తపనతో నిరాశతో ఉండేవారు. ఒకసారి ఒక వృద్ధురాలిని సలహా అడిగారు. అమ్మాయిలూ, ఒక్కసారి మీకేమేమి ఉన్నాయో అవన్నీ లెక్కించండి. దేవుడు మీకేమేమి యిచ్చాడో దానికై స్తుతి చెల్లించండి. లేని విషయాలనుగూర్చి కోరికలనుగూర్చి ఆలోచించడం ఆపండి." అని సలహాయిచ్చింది.

సరే ముసలమ్మ చెప్పినట్లు చేసి చూద్దామని ప్రయత్నించ సాగారు. ఒక నెల గడువుపెట్టారు.

వేర్వేరు స్థలాలలో వేర్వేరు పద్ధతులలో సర్వే ప్రారంభించారు. సరిగ్గా ఒక నెలలో మొదటి తేదీ మరలా సమావేశంలో ఫలితాల బేరీజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసికొన్నారు.

గిర్రున రోజులు గడిచాయి. నెల పూర్తయిన వెంటనే అందరూ కలిసారు. అందరిలో సంతృప్తి తాండవమాడింది. ప్రథమ పుత్రిక కనుగొన్న జీవిత సత్యాలలో ఒకటి ఎంత ధనికులైనా, ఎంత డబ్బుతో తులతూగినా అవమానాలు, విచారాలు ఆ యింటికి ఎన్నడూ దూరం కాలేవు. అవి తప్పవు.

రెండవ అమ్మాయి చెప్పిన సత్యము. యౌవనకాలంలోనే, ఆరోగ్యం, మంచి ఉత్సాహపూరిత జీవనం అనుభవించగలము కానీ, వృద్ధాప్యంలో అనారోగ్యంతో, అంగవైకల్యాలతో ఏ మాత్రం ఆనందంగా ఉండలేము.

మూడవ అమ్మాయి చెప్పిన భావములో కడుపు నిండా ఆహారం తినడానికి దొరకడమే గొప్ప భాగ్యం. తిండి కోసం అడుక్కునే స్థితిలో ఉండడం పరమ దౌర్భాగ్యం.



ఇక నాల్గవ అమ్మాయి తను గమనించిన సత్యాన్ని వివరించింది. వజ్రాలరింగులు, ఆభరణాలు ధరించిన విధము కంటే సద్భావాలు కలిగి, సద్గుణాలు ప్రదర్శించి మంచి నడవడి కలిగి యుండి జీవించడంలో కలిగే హాయి నిండుదనం తృప్తి మరి దేనిలో ఉండబోదని తెల్పింది.

ఇవన్నీ కలబోసి ఆలోచిస్తే ప్రస్తుతం వారున్న స్థితిలో వారు ఎంతో ధన్యులుగా జీవిస్తున్నారని పూర్తి అవగాహన కలిగినవారై గతాన్ని మరచి మంచి అవగాహనతో జీవితాన్ని సుఖమయం చేసికోవాలని తీర్మానించుకున్నారు.

సూక్తులు చెప్పగలము కాని పాటించడమంత సులువుకాదు. క్రైస్తవ జీవిత సత్యాలు దైవగ్రంథంలో ఎన్నో నావికునికివలె ప్రతివ్యక్తి గమ్యం చేరే మార్గాన్ని సూచిస్తాయి.

నిర్గమ 24:12 మోషేతో దేవుడు చెప్పినప్పుడు, పాటించినట్లు ప్రతి వ్యక్తి అనుకరించడం శ్రేయస్కరం.

అక్కడ నిలిచి ఉండు. పైకిరా. మెళుకువతో ఉండు. నా సన్నిధిని జాగరూకతో వెదకు. అన్ని ఆదేశాలను పాటించి, ప్రభూ ! నీ సన్నిధికి దూరం కాకుండా ఏకాగ్రతతో నీవు నాకు బోధ పర్చే మార్గం గ్రహించే కృపనీయి, అని ప్రార్థించి కనిపెట్టగల్గితే క్రొత్త ఆదేశాన్ని పొంది ప్రభువు కోసం జీవించి గమ్యం చేరగలము. యాకోబు 1:22-25 చెప్పింది క్రియాచరణలో పెట్టడం.

**సబ్బు వాడడం వట్టిదని తెల్పే ఒక చిన్న సంఘటన :** ఒక సబ్బుల వ్యాపారి నాస్తికుడు, పాస్టరుగారు కలిసి పార్కులో విహరిస్తున్నారట. నాస్తికుడు పాస్టరు గారినుద్దేశించి,

"ఏమిటండీ, ఈ మారణహోమాలు, యుద్ధాలు, రోగాలు, సమస్యలు, దుఃఖాలు, ఆందోళనలు యివన్నీ విడీవిడని చిక్కులు ఎందుకు వస్తున్నాయి ? దేవుడున్నాడు. దేవుడు కాపాడును అని క్రైస్తవులు వల్లిస్తారు. దేవుడు సహాయం చేయగలడనేది ఎంతవరకు సాధ్యము? నేను ఏ మాత్రం నమ్మలేను సుమా" అన్నాడు.

"అయ్యా, మీరు సబ్బుల వ్యాపారం చేస్తున్నారుకదా ! మీ ముందు ఎంతో మురికిగా, అసహ్యంగా నిల్చున్న ఆ పిల్లవాడు మీ విలువైన సబ్బును వాడలేదెందుకు ? అంత మురికిగా ఉండే అవసరం లేదుకదా! పాస్టరు గారు బదులు చెప్పారు. "ఆ పిల్లవాడు సబ్బును ఉపయోగించాలికదా!" అన్నాడు నాస్తికుడు.

"ఔనండి, ఆ సబ్బును ఉపయోగించాలి. అలాగే ప్రతివ్యక్తి క్రీస్తును, క్రీస్తు సందేశాల్ని అవలంభించాలి. అనుసరించాలి. అప్పుడే ఆ క్రైస్తవ విశ్వాసాన్ని క్రియారూపంగా ఆచరించినప్పుడే గమ్యం చేరగలము.

### ఒక్కసారి ప్రశ్నించుకో.

1. క్రీస్తును మహిమపర్చునట్లు నా తలాంతులను సమయాన్ని, డబ్బును సమస్తము ప్రభువు కొరకు వాడుచున్నానా?
2. క్రీస్తు శక్తిని, ప్రేమను నా జీవితం ద్వారా ఇతరులకు చూపించగల్గుతున్నానా? ఎట్లు?
3. ద్వేషించేవారిని ప్రేమించగల ప్రేమ ఉందా?
4. దిద్దుబాటును మంచి మనస్సుతో తీసికోగల్గితే పరిశుద్ధాత్మతో ఎదుగుతామని నమ్ముతున్నామా?
5. నా భక్తి నిజమైనదేనా? స్థిరమైనదేనా?
6. క్రీస్తు రక్తం ప్రతి పాపం నుండి విడుదల చేస్తుందన్న నమ్మికతో మారుమనస్సు అనుభవం ఉందా? చదువరీ, అట్టి కృపలో దేవుడే నడిపించాలనే నా ప్రార్ధన.



## పరదేశిపాట

దేవుని పేర గిన్నెడు చన్నీళ్ళిస్తే ప్రతిఫలముంటుంది.

దేవుని ప్రేమించుట అన్నది తోటి మానవులను ప్రేమించుటలో సాక్షాత్కరింపకపోతే, దేవాలయములో ఆరాధన వెక్కిరింతల పాలగును.

అది 1984 సం॥ వసంతకాల ఉదయం. పక్షుల కిలకిలారావాల, సన్నని చల్లని వర్షపు తుంపర్ల ధ్వని వింటూ ఒంటరిగా నిలిచింది మరియ. గతంలో భర్త మరణానికి చలించని విశ్వాసిగా, ధీరురాలిగా, సమర్థురాలిగా, కన్నీటి ధారలలో కృంగిపోని విధవగా గుర్తింపు పొందింది.

ఆమెను చూచి, ఇక బిడ్డలను స్వంతంగా పోషించుకొని సమర్ధించుకోగలదనే నమ్మారు.

కాని ఆ తర్వాత వచ్చిన వసంతకాల పుష్పాలన్నీ గమనిస్తూ, ఈ ఉదయం ఎందుకు? ఈస్టరు సిద్ధపాటుకు క్రొత్త బట్టలు, హడావుడి అవసరమా? ఒక రోజు పడకమీదనుండి నిరాషాభావాలతో లేవాలనిపించని బద్ధకంగా భావించింది.

అంతలో ఫోను మ్రోగింది. అలవాటుగా ఎవరో ఆదరణ వాక్యాలు, ప్రార్ధనా విషయాలను  పంచుకోవడం, ఎలా వున్నావు? ఏంచేస్తున్నావు? దిగులుగా వున్నావా? ధైర్యం తెచ్చుకో దేవుడు నీతో ఉన్నాడు అంటూ పలకరింపులతో విసిగిపోయిన మరియకు ఫోను అందుకోవాలనిపించలేదు. మరియకు మాత్రం యవ్వనంలో తన భర్త రాబిన్‌కు మెదడులో కణితి ఏర్పడుట అకాల మరణం తనకే సంభవించిందెందు వల్ల? అనే భాధ మిగిలిపోయింది.  మరలా ఫోను ఆగకుండా మ్రోగుతూనే ఉంది. ఎవరు? ఎందుకు అని అడిగింది క్లుప్తంగా వివరించాలన్న భావం స్పష్టంగా ఉంది. " నా పేరు స్టెల్లా. మీరు నాకు తెలుసు" నేను రాబిన్ భార్యను. పండ్ల అంగడిలో ఉంటాము. అకస్మాత్తుగా జ్ఞాపకానికి వచ్చింది. ఏదో ఒక్కసారి చూచిన పరిచయం. ఎర్రని జుట్టుతో, అతివాగుడు మనిషి అని చిరాకుపడిన జ్ఞాపకం "మీరు ఒక్కసారి మాత్రమే నన్ను చూచారు.

మీ కారు మీదగల స్టిక్కరు బాగా గుర్తుంది. ఆ రోజు నా కళ్ళద్దాలు పగిలి వున్నాయి. ఒక్క మాట మాత్రం చదవగల్గాను. 'యేసు Jesus' అదేమాట గుర్తుంది. నా భర్తతో నాకు గొడవ జరిగింది. నన్ను యింట్లో నుండి త్రోసిపడేసాడు. గతంలో యిలాగే జరిగింది. ఈ సారి మరీ ఒంటరిదాన్నయ్యాను. ఒక్క రాత్రికి మీ వద్ద ఆశ్రయమివ్వగలరా? నేలపై పండుకుంటాను. దయచూపమ్మా" అని చాల దీనంగా అర్థించింది. ఆ తర్వాత మరియకు స్టెల్లాను ఆహ్వానించడం తప్పలేదు.

చేసేది లేక మరియ, "సరే మా యింటికి రావచ్చునని" జవాబిచ్చింది. మనసులో మరియకి అంతగా యిష్టంగాలేదు. మౌనంగా ప్రార్థించింది "ప్రభువా, నా గురించి నేనే శ్రద్ధవహించలేకుండా ఉన్నాను. ఈ అతిథినెలా భరించాలి తండ్రీ సహాయం చెయ్యండి ఆమెన్".

"సరే స్టెల్లా పదిహేను నిమిషాల్లో నీ దగ్గరకు వస్తాను. నా కారు మీద స్టిక్కరు గుర్తు తెలుసుకదా, అంది మరియ అమితోత్సాహంలో ఒక్కసారిగా కేక వేసింది, అనుకుంది అంతలో మరియ Jesus యేసు అనే మాట ఉందికదా అంతా ఆ పండ్ల దుకాణం చేరేసరికి స్టెల్లా పెద్ద చేతి సంచితో సిద్ధంగా ఉంది. ఆ సంచి చీలికలై మురిగ్గా కాడలు ఊడిపోయి శిథిలావస్తలో వుంది. మరియను చేరి ఒక్కగంతులో కారులోకి దూకింది స్టెల్లా. యిద్దరూ యిల్లు చేరారు. అర్ధాంగీకారంతో నవ్వు పులుముకొని పలకరించి, అల్పాహారం సిద్ధం చేయనా అని అడిగింది. తన స్వంత పిల్లలకు ఆహారం సిద్ధం చేసే అలవాటు లేని మరియ ఎందుకో స్టెల్లాకి చేయాలనిపించింది. స్టెల్లా అల్ఫాహారాన్ని ఆబగా ఆకలిగా రెండు ముద్దల్లో పూర్తిచేసేసింది. ఎంతో వినయంగా "మరియా, యిల్లు శుభ్రంచేయడానికి సహాయపడనా" అంది స్టెల్లా.

ఇక స్నానాల గదిలో టబ్‌లో రాజకుమారిగా ఉన్నానని ప్రశంసిస్తూ ఏ బట్టలు ధరించాలని ఆలోచించేసరికి మరియ ఫ్రాక్ అందించింది.

స్టెల్లా, నీవు చాలా దయగల తల్లివి అని దీవించింది. మరియ కాస్త సిగ్గుపడింది. దయలేనిదానినని మరియకు తెలుసు అయినా ఆమె మాటలు ఆలోచింపజేసాయి. పూర్తిగ యిష్టం లేని అతిథి స్టెల్లా. కృతజ్ఞత తెల్పింది. స్టెల్లా మంచి బట్టలు ధరిస్తూ ఎంతో మాధుర్యంగా పాటపాడసాగింది.

పాట స్పష్టంగా భావయుక్తంగా, మనోహారంగా సాగింది. గంట కొట్టినట్టి గంభీర స్వరగానం దీని భావమేమంటే, ఏ పరిస్థితి ఎదుర్కున్నా, ఎ స్థితిలోనైనా నిరాశపడకు, కృంగిపోకు దేవుడు నీ యెడల శ్రద్ద కల్గి ఉన్నారు. ఆయన రెక్కల నీడ ప్రేమతో నిన్ను ఆదరిస్తారు. దేవుడు తప్పక శ్రద్ధతో చూస్తారు.





ఆ పాట వినగానే మరియ బాల్యం గుర్తుకు వచ్చింది. తన సండేస్కూల్లో పాడినపాట ఎంతో యిష్టమైనది. చాల సామాన్యమైన చిన్న పదాలు ఐతేనేం? చాల శక్తి నిండిన పాట. మరియ అసంకల్పిత చర్యగా పాటతో స్వరం కల్పి పాడసాగింది. ఎంతటి పరీక్షా సమయాలైనా, దేవుని రొమ్మున ఆనుకోనిస్తారు. దేవుని కౌగిలో ఉండి ఆయన చిత్తంలో ఉంటాము. ఆయనే శ్రద్దగా చూస్తూ ఉంటారు. కునుకడు నిద్రపోని దేవుడే మన దేవుడు జ్ఞప్తికి తెచ్చుకుంది. ఆ పాట వచనాలన్నీ కంఠత వచ్చునని తెలియలేదు. మరియ పాటంతా పాడగల్గింది.

స్టెల్లా మంచి బట్టలు ధరించిన ఆనందంతో మరియ ప్రక్కనే కూర్చుంది. "ఎంతో అందంగా ఉంది నీవిచ్చిన డ్రస్, నీకు కృతజ్ఞత ఎలా చెప్పాలో మాటలు రావడం లేదు సుమా" అని ప్రశంసించింది.

నీవు చాలా బాగపాడగలవు నీవు పాడిన నీ పాట చాల బాగుంది. నీవు చాలా అవసరంలో ఉన్నావు, నా దగ్గర డ్రస్‌లు కొన్ని అదనంగా ఉన్నాయి. "నీవు వాడుకో స్టెలా" అంటూ అందించింది. ప్రేమతో ఆదరించింది. అనుకోని ఆప్యాయతకు ఎడారిలో సెలయేరులా పారిన ప్రేమకై వుక్కిరి బిక్కిరై రోదించ సాగింది స్టెల్లా.

మరియకు ఒకసారిగా ఉప్పెనలో నీరు పరవళ్ళు త్రొక్కి వడిగా ప్రవహించే ఉదృతంలో కన్నీటి ధారలన్ని అధికంగా పారాయి. గొంతుకలో హీన స్వరంతో దుఃఖం కట్టలు తెంచుకుంది. ఏమిటీ వైపరీత్యం.?

భర్త చనిపోయిన సమయంలో కూడా కన్నీరురాని తనకు ఈ కన్నీరు? వెంటనే పాట యిద్దరూ అందుకున్నారు చేతులు ఊగినాయి. ఒకరి చేతులో ఒకరు లయ బద్దంగా నృత్యం చేయసాగారు. హృదయాలు విప్పారాయి. చెప్పుకోగల్గిన ఊసులెన్నో మెదిలాయి. బాల్యకాలపు జ్ఞాపకాలు అనుభవాలు, యిష్టాలు, అభిప్రాయాలు, ఊహలు, కలలు అన్నీ పంచుకున్నారు. కాలం క్షణంలో గడిచిపోయింది. మద్యరాత్రి వరకు గతంలో పాడిన పాటలు బైబీలు వాక్యాలు మననం చేసికోగల్గారు. 1కొరింథి 13వ అధ్యాయం, కీర్తనలు 1, 23, 91, 100 యివన్నీ సామెతలల్లో 31 అద్యాయం అంతా అప్పజెప్పుకోగల్గారు.

యిద్దరూ బాల్యంలో మంచి విశ్వాసులే కాలగమనంలో వివాహాలను అనుభవాల్లో చేదు అనుభవాలతో బీటలు బారిన దున్నని పొలంలో మోడు బారిన వారి జీవితాలు. సశ్యశ్యామలమయ్యాయి అనుకోని అతిథికి ఆతిద్యం యిచ్చిన ప్రతిఫలంగా దేవుని మాట నెరవేరింది.

ప్రతి ఫలాన్ని యిద్దరూ పొందారు. ఆత్మీయంగా మేల్కొన్నారు. దేవుని గూర్చి కలిసి పంచుకొన్న అద్భుత సహవాసాను భవాన్ని నూతనంగా అనుభవించారు.

యితరులను ప్రేమించడములో మనలో మసక బారిన భక్తి దీపానికి నూనెనోసి దేదిప్యమానంగా వెలుగుగా మారుటే అని గ్రహించింది మరియ.

మత్తయి 5:42 "నిన్ను అడుగువానికిమ్ము. నిన్ను అప్పు అడుగ గోరు వానినుండి నీ ముఖము త్రిప్పుకొనవదు".

బీదలను ప్రేమించేవాడు, దేవునికి అప్పిచ్చువాడు మత్తయి 25:40 "మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక, నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును"

మత్తయి 25:46 నీతిమంతులు నిత్యజీవమునకు పోవుమార్గము యితరులలో ప్రేమ పంచుటయేకదా! నీకు యేసు ఆశించే ప్రేమ మనస్సుందా?

పరదేశిగా మరియ యిల్లుచేరిన స్టెల్లా పాట మరియను ఆధ్యాత్మికలో ఉజ్జీవ జ్వాలలు రేపింది. తనలో నిద్రాణమైన దేవునిపట్ల ప్రేమను మేల్కొలిపింది. చదువరీ, ఆ పరదేశివలే నీ తలాంతులతోసహస్నేహితుల్ని ఆత్మీయంగా ఉద్ధరించడానికి లెమ్ము. తేజరిల్లుము ప్రభువు నీకు సహాయకుడుగా నడిపించాలని నా ప్రార్ధన. ఆమెన్!



# జోనీ ఎరెక్సన్

*(అవిటి తనముగల ఒక చిత్రకారిణి - జీవిత గాథ)*

**(1) జోనీ ఎరెక్సన్ ఎవరనుకుంటున్నారు?**

మీ వలె తుళ్ళుతూ, కేరింతలు కొడుతూ వినోదాలతో ఆటపాటలతో, సరదాగా, ఆనందంగా గడపాలనుకునే ఓ అమ్మాయి. ఆమెకు ఈత కొట్టడమంటే భలే సరదా! అమెరికా అమ్మాయి. ఈత కోసం స్నేహితులతో సముద్ర ప్రాంతానికి వెళ్లింది. అలవాటు ప్రకారము కొంత ఎత్తు నుండి నీటిలో దూకింది. అంతే, ప్రమాదానికి గురియైంది. ఆమె జీవితం తారుమారైంది. అంగవైకల్యమేర్పడింది. మన ప్రభువు అద్భుతాలు చేసే దేవుడు గదా! అవిటితనంలో కూడ ఆమెనొక గొప్ప చిత్రకారిణిగా తీర్చిదిద్దినాడు.

**(2) కుటుంబము - బాల్య జీవితము**

జోనీఎరెక్సన్ ఒక సాధారణ కుటుంబానికి చెందిన బాలిక. తండ్రి పేరు కూడా ఎరెక్సన్ మంచి కళాకారుడు. సాంకేతిక పరిణామాలతో పరిచయ మున్నవాడు. ఓడలో నావికుడు. తన స్వంత ఫాంలో పశువులను పెంచేవాడు. గుర్రపుస్వారి, శిల్పకళ, బొమ్మలు గీయడం, ఇళ్లు కట్టడం ఆయన హాబీలు. ఆయన చేతి పనులు అందంగా వాళ్ళ యింట్లో వ్రేలాడుతుండేవి. జోనీ అక్కలు లిండా, కేతి, జేలు. వారిది అనురాగ పూరితమైన కుటుంబము. వారి నాన్నగారు పలుచోట్లకు వారిని తీసికొని వెళ్లేవాడు. ఎడారులలో కొండలలో నడిచి వెళ్ళేటప్పుడు భూగోళ శాస్త్రాన్ని బోధించేవాడు. వివిధ రకాలైన జంతువులు నడిచిన అడుగు జాడలను, గుర్తించే విషయాలను వివరించే వాడు. పిల్లలకు చిన్ననాటి నుండే గుర్రపు స్వారిని అలవాటు చేశాడు.

### (3) జోని తల్లికి తండ్రివలె మంచి అభిరుచులున్నాయి

ఆట పాటలంటే యిష్టం. పిల్లలకు టెన్నీస్ ఆట నేర్పింది. అందరూ కలిసి ఈతకు వెళ్లేవారు. దేవుని యందలి భయభక్తులతో పెంచారు. "యంగ్‌లైఫ్ రిట్రీట్"లో పాల్గొనేవారు. ఆ రిట్రీట్‌లో జోనీ 15 సం॥ వయస్సున్నప్పుడు యేసు పాపుల కొరకు మరణించాడని తనను రక్షించటానికి, ఈ లోకానికి వచ్చాడని తెలుసుకొన్నది. యోహాను 10:10 యేసు మనకు సమృద్ధి జీవితాన్నివ్వడానికి వచ్చాడని తెలిసుకుంది. కొంతమంది యవ్వనస్థులు ఆ రిట్రీట్‌లో పరిచయమయ్యారు. కాలేజీలో సీటు వచ్చిన సమయంలో ఆమెకీ ప్రమాదము సంభవించింది.

జోనీ ఈతకోసం నీళ్లలోకి దూకగానే తల నీటి అడుగు భాగమునున్న నేలకు బలంగా కొట్టుకుంది. శరీరం అదుపు తప్పింది. కాళ్ళు, చేతులు కదలుట లేదు. లేవడానికి ప్రయత్నిస్తుంది. భుజముల క్రింద నుండి శరీరం యొక్క క్రింది భాగాలను కదల్చ లేకపోతున్నది. హాస్పిటల్ చేర్చారు. డాక్టర్లు ఆమె వెన్నెముకలలో నాలుగైదు వెన్ను పూసలు విరిగాయని తెలిపారు. అందువలన ఆమె జీవితకాలమంతా నడువలేదని డాక్టర్లు చెప్పారు. ఆపరేషన్ చేసినా ప్రయోజనము లేకపోయింది. ఆహారము నోటిగుండా కాకుండ, నరాల ద్వారా ఎక్కిస్తున్నారు. చాల బలహీనురాలై పచ్చని పలుచటి తోలు కప్పిన అస్థి పంజరమువలె ఉన్నది. ఆమెను స్ట్రెక్చర్ ఫ్రేములో ఉంచారు.

డిక్ అను స్నేహితుడు "అంతా మనమేలు కొరకే సమకూడి జరుగుతాయనే" బైబిలు వాక్యముతో ఓదార్చాడు. దేవుని వాగ్దానాన్ని కీర్తన 23 గుర్తు తెచ్చుకోమంటారు. ఆ విధంగా ఆమె డిక్ సహాయంతో దేవుని వాక్యముతో, ప్రార్ధనతోను ప్రోత్సహించబడుతుంది. "నా యాక్సిడెంట్ నా విశ్వాసానికి పరీక్ష, నన్ను బాగు చేయడం నీకు నిజంగా ఇష్టమనుకుంటాను, కృతజ్ఞతలు" అని జోనీ ప్రభువును ప్రార్ధించింది.

### రిహబిలిటేషన్‌కు తరలింపు

అవయవాలను తిరిగి అదుపులోనికి తీసికొని వచ్చే ఫిజియోథెరపీ చేయిస్తున్నారు. అక్కడి నుండి ఆమెను "గ్రీన్ ఓక్స్ రిహబిలిటేషన్ సెంటర్" తరలించారు. అక్కడున్న వారంతా, చక్రాల బండిమీదనో, స్ట్రైకర్ ఫ్రేమ్‌లోనో, లేక మంచము మీదనో జీవం లేనట్టు పడియున్నారు. ఎంతో ఆశ, నిరీక్షణతో వచ్చినామె వారిని చూడగానే నిరుత్సాహపడి పోయింది. జోసెఫ్ అనే ఫిజియోథెరపిస్టు





మిక్కిలి ఓపికతో ఆమెకాళ్లను. చేతులను త్రిప్పుతూ వ్యాయామం చేయించేవాడు. ఉదయ, మధ్యాహ్నము లందు టీవీ ప్రోగ్రామ్సు – ఆటల పోటీలు, నాటకాలు, చూస్తూ కాలం గడిపేది.

### స్నేహితులు – దైవవాక్యముతో ప్రోత్సాహము

చర్చిలో అందరూ జోనీ కొరకు ప్రార్ధిస్తున్నారు. వచ్చిన స్నేహితులతో దేవుడు నన్ను తప్పక స్వస్థపరుస్తాడని ధైర్యంగా నమ్మకంగా చెప్పేది. ఫిజియో థెరపిలో చేసిన వ్యాయామం వల్ల కూర్చోవడం అలవాటైంది. డయానా అను స్నేహితురాలు దేవుని గ్రంథములో నుండి దైవజనుల శ్రమలను (యిర్మీయా, యోబు) గూర్చి చదివి వినిపించేది. స్వతహాగా పనులు చేసికోవడం నేర్పే వైద్యాన్ని, థెరపీలో పాల్గొని సహకరించాలని వారామెకు తెలిపారు. నోట్లో పెన్సిల్ పెట్టుకొని రాయడం నేర్చుకోమన్నారు. నీ పట్ల దేవుని ఉద్దేశ్యం, పారమార్ధం, నీలోని తలాంతుల ప్రయోజనం, అవిటి జీవితానికి కూడ అర్ధం ఉంటుందని డయనా ప్రోత్సహించింది.

### జోనీ – బొమ్మలు వేయుట

జోనీ డయానా మాటలను మొదట తిరస్కరించినా నోటితో పనులు చేయడానికి ఒప్పుకుంది. పెన్సిలును నోట్లో పెట్టుకొని, పళ్ల మధ్య బిగించి పట్టుకొని వ్రాయడం కష్టమే. మొదట్లో గీతలు గీయడం, సున్నాలు చుట్టడం నేర్చుకుంది. క్రమంగా అక్షరాలు వ్రాయడం నేర్చుకుంది. క్రిస్‌బ్రోన్ జోనీలోని కళను వెలికి తీయడానికి ప్రయత్నించాడు. ఆమె చిన్నతనములో గీసిన బొమ్మలను చూపాడు. సృజనాత్మకమైన నీలో ఉంది. పింగాణీ బిళ్లలపై అందమైన రంగులు వేయించి మంచి ప్రజెంటేషన్ వస్తువులను తయారు చేయించాడు. తన స్నేహితులకు బంధువులకు జోనీ క్రిస్మస్ బహుమానాలు తయారు చేసి ఇచ్చింది.

విహార యాత్రకు వెళ్లక ముందు వాళ్ల నాన్నగారు, జోనీకి బొమ్మలను గీయడం నేర్పారు. అది గుర్తు తెచ్చుకొని క్రిస్ తెచ్చిన మట్టిముద్ద మీద గీతలు గీసి బొమ్మను తయారు చేసింది. అది "గుర్రం మీద కూర్చున్న వేటగాడి బొమ్మ" క్రిస్ దానిని చూచి, ఆమెలోని అద్భుతమైన, నిపుణతను, మెచ్చుకున్నాడు. ఆ విధంగా చిత్రకళను మెరుగు పరచుకుంటూ గీసిన బొమ్మల మీద "పి.టి.యల్" (Praise the Lord) అని సంతకం చేయసాగింది. ఆమె స్వరూపంలో కూడ జే, డయానాల శ్రద్ధవలన మార్పు వచ్చింది. జుట్టు దువ్వి, మంచి బట్టలు తొడిగి, అందంగా కళ కళ లాడేలా చేసారు.

## ఆధ్యాత్మిక జీవితం

స్టీవ్ఎస్టేన్ అనే యవ్వనస్థుడు దేవుని వాక్యములోని ఆధ్యాత్మిక విషయాలను, క్రీస్తుపై ఆమెకు విశ్వాసం, జీవితంలో ప్రభువు యిచ్చే శక్తిని గూర్చి ఆమెకు వివరించాడు. యంగ్ లైఫ్ – సంస్థ చేయు పనులకు సహజంగా నమ్మకం కుదిరేలా, బైబిలు స్టడీ ప్రారంభించాడు. (1) దేవుని మహాత్మ్యం (2) క్రీస్తు దైవత్వం (3) పాపం (4) పశ్చత్తాపం (5) రక్షణ – ఈ బైబిలు స్టడీలోని అంశాలు. మన యెడల దేవుని దృష్టి, ఆలోచనలు, మన ఆలోచనలకు భిన్నంగా ఉంటాయని, అవి ఉన్నతమైనవని, బైబిలులోని వాక్యాలతో ఋజువులు చూపాడు.

1) హెబ్రీ 12:1 జీవితాన్ని ఓర్పుతో సహించాలనే హెచ్చరిక

2) 1 కొరింధి 5:15 మన శరీరాలు, మన ఆత్మలకు తాత్కాలిక నివాస స్థానాలు.

3) ఫిలిప్పీ 1:29 – ప్రభువు కోసం శ్రమలననుభవించడానికి కొందరినే పిలుస్తారని

4) 1 పేతురు 4:12–13 – క్రీస్తు మహిమ – బాధలలో పాలివారైనట్లు ఆనందించుటం

5) రెండవ రాకడను గూర్చిన విషయాలు వారి చర్యలోని భాగాలు. కొలస్సీ 3వ పైనున్న వాటి మీద మనస్సు లగ్నం చేయండి. జోనీ బైబిలు వాక్యాలను ధ్యానిస్తూ కంఠస్థం చేసేది. స్టీవ్ ప్రోత్సాహంతో జోనీ తన సాక్ష్యాన్ని చర్చిలోని యువజనుల మధ్య పంచుకుంది. స్టీవ్ ప్రోత్సాహముతో "గోథార్డ్ సెమినార్"కు దయానా, జేలతో ఫిలడెల్ఫియా వెళ్లింది.

2 సం॥ల తరువాత చక్రాల కుర్చీపైతిరుగుతూనే "Mary Land University"లో కాలేజ్ చదువుకై చేరింది. జీ, దయానా ఆమెతో వెళ్లి నోట్సు రాసి పెట్టేవారు. జోనీ – "పబ్లిక్ స్పీకింగ్, ఓరల్ ఇంటర్ ప్రెటేషన్. వాయిస్ డిక్షన్" అనే సబ్జక్టులు చదివింది.

జోనీకి సంగీతంలో అభిరుచి ఉంది. తన స్నేహితులతో పాటలు పాడే బృందంలో చేరింది; స్టీవ్ ఆమెకు ఆధ్యాత్మిక మార్గదర్శి. ఆత్మీయంగా బలపరుస్తూ, శ్రమలను స్నేహితులుగా భావించి ఆహ్వానించాలని (యాకోబు) ప్రతి విషయంలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించండి – నీ కృప నాకు చాలును – అను పౌలు మాటలను గుర్తుకు తెచ్చి ప్రభువు ప్రేమను జ్ఞప్తికి తెచ్చేవాడు.

చిత్రకళలో జోనీ అనుభవం కనపడసాగింది. తను గీసిన బొమ్మలు కళలోను, నిపుణతలోను మిగతావాళ్ళు గీసిన బొమ్మలతో పోటి పడాలని ఆశించింది. ఆ విధంగానే ఆమె బొమ్మల్ని ఒక ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించినపుడు గర్వపడింది. "మిల్లర్" తండ్రికి పరిచయమైన వ్యక్తి – బాల్టిమోర్ నగరంలో చిన్న రెస్టారెంటులో జోన్ బొమ్మను ప్రదర్శించడానికి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.





'జోనీ ఎరెక్సిన్ డే" అనే పెద్ద బానర్‌తో ఏర్పాటు చేయబడింది. అంతే టెలివిజన్ వాళ్ళు, పత్రికా విలేఖరులు చుట్టు ముట్టి, చిత్రకళ, బొమ్మలను గూర్చిన ప్రశ్నలడుగసాగారు. యేసుతో తనకున్న సంబంధం, దేవుని శక్తి మానవుని ఎలా మార్చుతుందో దేవుడు తన బ్రతుకులో చేసిన కార్యాలను, యంగ్‌లైఫ్ కాంప్‌లో నేర్చుకున్న సువార్తను వినిపించింది.

మిల్లర్ గారు ఏర్పాటు చేసిన యీ ఎగ్జిబిషన్ వల్ల ఆమె జీవనోపాది నాంది పలికింది. సాయంత్రానికి కల్లా డ్రాయింగ్‌లన్నీ అమ్ముడైనాయి. వేయి డాలర్ల వరకు డబ్బు సమకూరింది. పి.టి.యల్. అని ఎందుకు సంతకము చేస్తారని వారడిగిన ప్రశ్నకు (Praise the Lord) అని దేవుడు మనల్ని ప్రేమిస్తున్నాడు. ఆయన ప్రేమించే వారికి అన్ని మేళ్ళే జరుగుతాయని ఆనందంగా చెప్పింది. ఈ విధంగా జోనీకి స్త్రీల సమాజాల్లోను స్కూళ్ళలోను చర్చి గ్రూపుల్లో డ్రాయింగ్స్ ప్రదర్శించడమే కాక, వారితో తన సాక్షాన్ని పంచుకొనే అవకాశం కలిగింది.

టెలివిజన్, రేడియోలలో ప్రోగ్రాము లెక్కువైనాయి. గ్రీటింగ్ కార్డులు తయారుచేసి అమ్మేది. కొందరి స్నేహితులతో లోగోస్ బుక్‌స్టోరును ప్రారంభించారు. జోనీ డ్రాయింగ్స్ అమ్మడానికిది కేంద్రంగా ఉపయోగపడింది. క్రీస్తు నందలి విశ్వాసము, దేవుని శక్తిని తెలుపుచూ, తన సాక్ష్యాన్ని క్లుప్తంగా వ్రాసి పత్రికలు ప్రింటుచేసి ఎగ్జిబిషన్‌కు వచ్చే వారికి పంచింది.

న్యూయార్క్ టెలివిజన్ వారు ఒక ప్రోగ్రామునకు జోనీని ఆహ్వానించారు. ఆమె తన జీవిత కథను వినిపించి, డ్రాయింగ్స్ చూపాలని కోరారు. లక్షల మంది ఆ టి.వి. ప్రోగ్రాము ద్వారా ఆమె ఇంటర్వ్యూను, అమెరికా దేశమంతా ఒకే సమయంలో విన్నారు. దేవుడు ఆమె సేవాపరిధిని సాక్షమిచ్చే అవకాశాన్ని విశాల పరచారు. అమెరికాలోని అనేక నగరాలనుండి కూడా ఆమెకు ఆహ్వానాలు వచ్చాయి.

దేవుడు ప్రతి వారిని ప్రేమిస్తాడు. ఆయనకు ఏ భేదమును లేదు. అవిటితనము ఒక కారణము కాదు. అందరిలో ఉన్న తలాంతులను వెలికి తీసి, ఆయన మహిమార్ధము వాడుకునేలా చేస్తాడు. శ్రమల్లో సంతోషించడం పౌలుకి ఎలా సాధ్యమయ్యేదో, జోనీకి అవిటితనమువలన వచ్చిన వత్తుడులు, కష్టాలు, బాధలు క్రీస్తుకు మహిమ ఘనత స్తుతి కలుగడానికే దారి తీసాయి. ఆమె యేసు ప్రభువును నమ్మింది. కాబట్టి, ఆ ప్రభువు తన మహిమ రాజ్యములో కిరీటం ధరింపజేసి, మంచి బహుమానాలను అనుగ్రహిస్తాడు.

దేవునిపై ఆధారపడిన వారిని ఆయన ఎన్నడును విడువడు ఎడబాయడు. దేవుడు మనలను ఆశీర్వదించి దీవించును గాక.

(జోనీ ఎరెక్సన్ స్వీయ గాధ నుండి)